భక్తి యోగం

దేవీ పూజ - దుర్గా సప్తశతి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ దేవీ పూజా

దుర్గా సప్తశతీ

నవరాత్రి పూజాకల్ప, సప్తశతీమూల, ఆంధ్రతాత్పర్య,
దకారాది దుర్గాసహస్రనామ, దుర్గా త్రిశతీనామ,
హోమవిధి సహితము.

★

సంగ్రథనకర్త

విద్వాన్ జోస్యము జనార్దనశాస్త్రి.
తాడిపత్రి.

★

ప్రకాశకులు

శ్రీరామా బుక్ డిపో,
సికింద్రాబాదు ★ హైదరాబాదు

1976

పదములు తత్ప్రతీకములు. ఎట్లు చెప్పినను చెప్పవచ్చును. భావింపవచ్చును. 'స్త్రీ రూపాం చింతయేద్దేవీం పుం రూపం వా విచింతయేత్ - అథవా నిష్కళం ధ్యాయేత్ సచ్చిదానంద లక్షణం' అని ప్రమాణము. దీనిననుసరించియే కొందఱాతత్త్వమును పురుషుఁడుగా, మఱికొందరు స్త్రీగా ఉపాసించుచున్నారు. పురుషునిని శివుడను వారు శైవులు. విష్ణువను వారు వైష్ణవులు. పరదేవీ, శ్రీమాత, ఆదిశక్తి యని ఆరాధించువారు శాక్తేయులు. ఎవరెట్లు పిలిచినను, తలచినను, కొలిచినను సత్యమునకు విరుద్ధముకాదు.

మొత్తమునకు సృష్టికి ప్రకృతి పురుషులు జననీజనకులు. ఇరువురకు సమానమైన సంబంధబాధ్యతలు కలిగియున్నవి. అయినను సంతానము నెడ పురుషునకన్న స్త్రీకే ఎక్కువభాగము సంబంధము బాధ్యతయు కలిగియుండుట ప్రత్యక్షానుభవసిద్ధము. అటులనే ప్రకృతిభాగమే దేహిలోవిశేషము. (స్థూలము) తల్లికే సంతతిపై మమకారవాత్సల్యములు-పోషణాది విధినిర్వహణములు విస్తృతములు. 'మాతృహీన శిశుజీవనం వృథా' అను వాక్యము ఇందుకు తార్కాణము. ఈ కారణములతో ప్రకృత్యుపాసనము, పరతత్త్వమును మాతృమూర్తిగా భావించుట సంప్రదాయసిద్ధములైనవి. ఇహపరముల రెంటినికోరు మనవంటివారికి ప్రకృత్యుపాసనము తప్పనిసరికూడ.

ఆదితత్త్వమును స్త్రీమూర్తిగా భావించి చేయు ప్రకృత్యుపాసనమే శ్రీవిద్య. అది లలితాపర్యాయము, చండీపర్యాయము నని యిరుతెరగులు. బ్రహ్మాండపురాణము, దేవీభాగవతము, లలితామహిమ విస్తృతములు. మార్కండేయపురాణము, చండీమాహాత్మ్య ప్రకాశకము. రెంటికిని శబ్దతః భేదమేకాని వస్తుతః భేదములేదు. మొదటిది పంచదశాక్షర మూలమంత్ర ఘటితము. రెండవది నవాక్షర మంత్రఘటితము. చండీమహిమ వర్ణన భాగము సప్తశతి. చండీసప్తశతి, దుర్గాసప్తశతి, దేవీమాహాత్మ్యము అను నవి నామాంతరములు. అందు ప్రాధానిక రహస్యమున ఇట్లు చెప్పఁబడినది.

"సర్వప్రపంచసృష్టికి మొదటిది మహాలక్ష్మి. ఆమె త్రిగుణ. లక్ష్యా లక్ష్యస్వరూప. అందలి లక్ష్యస్వరూపము స్త్రీ-పుం చిహ్నములు రెండునుకలది.

తప్తకాంచవర్ణ. శూన్యముగా నున్న లోకమును తనతేజస్సుతో నింపెను. ఆమెయే మొదట కేవల తామసరూపము వహించెను. ఆ తామసాకారమునకే మహామాయ, మహాకాళి, మహామారి అను నామములు. మరల మహాలక్ష్మి సాత్త్వికరూపముఁ దాల్చెను. ఆ రూపమునకు మహావిద్య, మహావాణి, భారతి. వాక్కు, సరస్వతి అని పేర్లు. మహాలక్ష్మి, మహాకాళీ మహాసరస్వతులకు 'మీరు ఒక్కొక్కరు స్త్రీ-పుం యుగమును సృష్టింపు' డని ఆదేశించెను. తాను స్వయముగ హిరణ్యగర్భులు, కమలాసనులు నయిన స్త్రీ-పుం యుగళము సృష్టించెను. వారే లక్ష్మియును, బ్రహ్మయును. వారు రజోగుణ ప్రధానులు. తామసరూప మహాకాళి సృష్టించిన జతయే రుద్రుఁడు సరస్వతి, శ్వేతవర్ణులు. మహాసరస్వతిచే సృష్టింపఁబడినవారు విష్ణువు, గౌరి, నీలవర్ణులు. ఈ రీతిగా స్త్రీత్వమునుండి పుం-రూప మావిర్భవించినది. సరస్వతీ బ్రహ్మలు, లక్ష్మి విష్ణువులు, గౌరీ రుద్రులు దంపతులై ప్రపంచ సృష్టి స్థితి లయముల నిర్వహించిరి.”

ఏడునూర్ల సంఖ్యగల మంత్రములతో నొప్పుచున్నందున సప్తశతి నామము సార్థకమగుచున్నది. శ్లోకములుమాత్రము 578 ఇందున్నవి. ఉవాచ మంత్రములు, అర్ధశ్లోక-త్రిపాదశ్లోక మంత్రములతో నేడునూర్లుగా మంత్ర విభాగ మేర్పడినది. కొందఱు బ్రాహ్మీ మొదలైన-లేక నందజా, రక్త దంతికా, శాకంభరీ, దుర్గా, భీమా, భ్రామరీ అను సప్తసతులనుబట్టి ఈపేరు కలిగినదందురు.

సప్తశతి ప్రథమ, మధ్యమ, ఉత్తమము లని మూడుచరిత్రలుగా 13 అధ్యాయములుగా విభజింపఁబడినది. ప్రథమచరిత్ర ఒకేఒక అధ్యాయము. మధ్యమము మూడధ్యాయములు. ఉత్తమము తొమ్మిది. ఇట్లు ఘనవృద్ధి జరిగినది. వరుసగా మధుకైటభవధ, మహిషాసుర సంహారము, శుంభనిశుంభ హననము, వానియందలి వస్తువులు. 1-4-5-11 అధ్యాయము లందు బ్రహ్మాదిదేవతలు చేసిన దేవీస్తోత్రము లున్నవి. అవి చాలముఖ్యము లైనవి.

'కలౌ చండివినాయకౌ' అనునట్లు కలియుగమున చండి (సప్తశతి) శీఘ్రఫలకారి. కనుక విధిప్రకారము చండీపారాయణ పూజాహోమాదులు నిర్వర్తించి యిహపరముల రెంటిని ఊచముట్టుగ ననుభవించుట సర్వులకు కర్తవ్యము.

సప్తశతీవిధానము అనేక తంత్రగ్రంథములందు ఈషద్భేదములతో వివరింపఁబడినది. గుప్తవతీప్రభృతి ప్రసిద్ధ వ్యాఖ్యానకర్తలచేతను, పండిత వరేణ్యులచేతను, నిత్యదీక్షాపరులగు ననుష్ఠాతలచేతను కాత్యాయనీ తంత్రోక్తమే ప్రామాణ్యముగ అంగీకరింపఁబడినది. ఆ మార్గమే యిందనుసరింపఁ బడినది.

ఈ సప్తశతికి అంగములు ఆఱు. కవచార్గళ-కీలకములు ఆది యందును, రహస్యత్రయము అంతమందును. డామరయామళాది కొన్నితంత్రములయందు మొదట అర్గళ కీలక కవచ చండీహృదయ ధ్వజస్తోత్రములను నైదును అంతమున సూక్తత్రయ రహస్యత్రయములను నాఱు నని చెప్పబడినవి. షడంగములు సర్వసమ్మతములు. విశేషముగా చేయుటలో తప్పు లేదు. 'జానతాఽజానతావాపి బలిపూజాం తథాకృతాం, వహ్నిహోమం తథా కృతం, ప్రతీక్షిష్యా మ్యహంప్రీత్యా' అని దేవీవాక్యము. ముఖ్యమైనవి మాన సిక శ్రద్ధాభక్తులు. అవికలిగి చేసినయెడల కొంచెపుపాటి హెచ్చుతగ్గులను వాత్సల్యముతో ఆ మాత క్షమించి ఇహపరసౌఖ్యముల ననుగ్రహించుననుట కావంతయు-సందియములేదు.

ఏవం యః పూజయేత్ భక్త్యా ప్రత్యహం పరమేశ్వరీం। భుంక్త్వా భోగా న్యథాకామం దేవీసాయుజ్య మాప్నుయాత్. అనుటవలన ఉపాసకునకు ఇహపరములు రెండును ధ్రువములని విదితమగుచున్నది. అంతేకాక 'యోన పూజయతే నిత్యం ప్రత్యహం పరమేశ్వరీం। భస్మీకృత్వాస్య పుణ్యాని నిర్దహేత్ పరమేశ్వరీ' అనియు చెప్పఁబడుటవలన పరదేవి ఉపాసన ఉపేక్ష సేయఁదగినదికాదని స్పష్టమగుచున్నది.

నవార్ణ మంత్రార్థము. అథర్వశీర్షోపనిషత్తునుండి. వాక్-మాయా, కామ బీజములు మహాసరస్వతీ, మహాలక్ష్మి, మహాకాళీ వాచకములు. చతుర్థ్యంత చాముండాశబ్దమునకు బ్రహ్మవిద్యకొఱకని యర్థము. (చముం=ఆకాశాది సమూహరూప సేనను, దాతి=(దలలక భేదము) లాతి=తనరూపముతో నశింపఁజేయునది. అనగా (బ్రహ్మవిద్య), విచ్చే=విత్+చ+ఇ. మూడును మూడుదేవతలకు విశేషణ రూపములైన సంబోధనములు. అను సందద్మహే అను క్రియాపదము ఊహ్యము. మొత్తముభావము 'ఓ చిద్రూప యైన మహాసరస్వతీ! సద్రూపయైన మహాలక్ష్మి! ఆనందరూపయైన మహా కాళీ! మిమ్ము బ్రహ్మవిద్య ప్రాప్తికొఱకు ధ్యానింతును' అని.

నవార్ణమంత్రమునందు గాయత్రి పంచదశీ మంత్రార్థములుకూడ ఇమిడియున్నవి.

సప్తశతిపద్ధతి మూడువిధములుగా ఉన్నది. 1. పూజ, 2. పారాయ ణము, 3. హోమము. పై మూడును వరుసగాచేయుట ఉత్తమపద్ధతి. పూజ అనగా యంత్రమునకు నవావరణాది పూజలు.

పూజయు హోమవిధానము లేకుండ పారాయణము మాత్రమే చేసి కొనవచ్చును. హోమము శరన్నవరాత్రములందుఁగానీ, చండీ యాగాదు లందుగానీ, విశేష కార్యసిద్ధికొరకుగానీ చేయవలయును.

పారాయణము, పుస్తకపూజ మాత్రముచేసి మూలమంత్ర జపపూర్వ ముగా అంగములతోకూడ మూడు చరిత్రములు చేయవలెను. తీరిక-ఓపిక లేనివారు మధ్యమచరిత్రము మాత్రము అంగములతో చేయవచ్చును. ప్రథమ, ఉత్తమ చరిత్రముల ఒక్కొక్కటిగా చేయరాదు. 'ఏకేన వా మధ్య మేన నైకే నేతరయో రిహ' అని ప్రమాణము. పారాయణాంగములు మొదట రాత్రిసూక్తము చివర దేవీసూక్తములు. ఆద్యంతముల అష్టోత్తరశత నవార్ణ మంత్రజపమును శాపోద్ధార శాపోత్కీలనములును.

'తతః కృతాంజలిర్భూత్వా స్తువీత చరితై రిమైః'

అనుటతో సప్తశతినంతటిని కంఠస్థము చేసి చేతులు జోడించి పఠింప వలెనని తెలియును. లేదా పుస్తకమును పీఠముపైనుంచి పఠింపవలెను. చేత పట్టుకొనుటమాత్రము తగదు. ముఖ్యముగా మనస్సు నేకాగ్రముగా నుంచవలెను. అనగా పారాయణము చేయునపుడు మరేవిషయములును జ్ఞప్తికి రాకుండవలెను. మంత్రముల అర్థమును అవగాహన చేసికొనవలెను. కేవలము తాత్పర్యమును చదువుట పనికిరాదు. 'చరితార్థంతు నజపేత్' అని చెప్పఁబడినది. పూర్తిగట్టిగ, పూర్తిచిన్నగ కాకుండ మధ్యమస్వరముతో తలయూచుట, అభినయము, విశేషరాగము లేకుండ పఠింపవలెను. అధ్యాయము నడుమ నిలుపరాదు. విధిలేక నిలుపవలసి వచ్చినచో మరల అధ్యాయము మొదటినుండి పఠింపవలెను.

సాంప్రదాయికమైన గురూపదేశమును, శిష్టులైన యనుష్ఠాతల దర్శన సాహచర్యానుభవమును, గ్రంథావలోకనమును, ఆధారముగా నాచే యీ గ్రంథము సమకూర్పఁబడినది. అనుష్ఠాతలకు మార్గదర్శినిగా నుండవలయునను నా ధ్యేయ మెంతవరకు నెరవేర్పగలిగితినో యనుటకు విజ్ఞులైన పఠితలే ప్రమాణము. నా పొరపాటులను సహృదయతతోఁ దెలిపిన సవరించుకొనఁ గలనని విద్వజ్జనములకు వినయాంజలి ఘటింతును.

ఈ గ్రంథము నుపయోగించుకొని తదనుష్ఠానముతో దేవీప్రసాదమునకు పాత్రులై ఐహికాముష్మిక ఫలముల నందుదురుగాక యని ఆశించుచున్నాను. సప్తశతీ మూలమునకు ఆంధ్రపద్యానువాదము నాచే గావింపఁబడినది. ప్రత్యేక పుస్తకరూపమున శ్రీరామా బుక్ డిపోవారిచే ప్రకటింపఁబడినది. అభిలాష కలవారు పఠింపఁగలరు. ఏతత్ప్రకటన కర్తలగు శ్రీ పబ్బా శంకరయ్యగారి కితోధిక సేవావకాశముల ననుగ్రహించుత మని శ్రీ పరదేవిని ప్రార్థించు

పరీధావి ఉగాది	విద్వజ్జన విధేయుఁడు, జోస్యము జనార్దనశాస్త్రి.

మనవి.

భారతావని పుణ్యభూమి. పురాతనకాలమునుండియు భగవదుపాసనము, ఆధ్యాత్మిక చింతనము, తత్వానుసంధానము మొదలగునవి ఈ దేశమునందే జన్మించి, వృద్ధినందిన వనుటలో నెంతమాత్రము సందియములేదు. మన పూర్వీకులైన మహాఋషులు మానవాళి కల్యాణమునకు ఎప్పటికప్పుడు పలు విధములైన యన్వేషణలను సాగించి, అనేకములైన ప్రయోగములను నొన రించి. స్వయముగ వాని ననుష్ఠించి ఎన్నెన్నియో తరణోపాయములను జూపిరి. అంతేకాక మానవుని అధర్మమార్గమునుండి రక్షించుటకు ధర్మశాస్త్రములను రచించి; వాని నెప్పటికప్పుడు సరిదిద్దుచు లోక కల్యాణకారకులైరి. వారికాలమున హైందవమతము మహోచ్ఛస్థితియం దుండెననుటకు కావలసి నన్ని యాధారములు కనుపించును.

నేడు హైందవమతము బహు దైన్యావస్థయందు పడిపోయినది. నాడు మహాఋషులు అంత శ్రమకోర్చి నిష్కాములై నిర్ణయించిన తరణోపాయ ములయందు నేడు మానవునికి నమ్మిక కుదురుటలేదు. ఆ యపనమ్మకమునకు కారణములేవైనను అది మానవుని నైతిక పతనమునకు హేతువైనది. ఈ సమయమున తన్నుతానుద్ధరించుకొన వలెనన్నను, తనయందలి అసంతృప్తిని తొలగించుకొనవలెనన్నను, ఆర్షేయములు, సత్యములు, నిత్యములు నగు తర ణోపాయముల నుపాసించుటయే శరణ్యము. ఆ తరణోపాయములందు ముఖ్య మైనది భగవదారాధన. ఈ యారాధనము తాను నమ్మిన యేదేవుకైనను జేయవచ్చును. "సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి" యనునట్లు యేదేవు నెట్లారాధించినను నవియన్నియును సర్వాంతర్యామియైన యా సర్వే శ్వరునే జేరును.

భగవదారాధన కర్తవ్యము. ఆ యారాధనపద్ధతి ఆర్షేయము, సప్ర మాణము నైనచో ఉత్తమము. అట్టి ఉత్తమమార్గమున భగవదారాధన మొనరించుటకు మనకు ఆయా పద్ధతులను దెలుపు సద్గ్రంథము లెంతైన

నవసరము. ఐతే లాభదాయకముగానట్టి ఈ సద్గ్రంథ ప్రచురణము నానాటికి సన్నగిల్లిపోయి నేడు అది దాదాపు లోపించిపోయినదనియే చెప్పవచ్చును. కాని భగవదుపాసకులు నేడును మనలో లేకపోలేదు. భగవదుపాసనకు సన్మార్గ దర్శకములైన సద్గ్రంథములను వెలువరించువారు కరువైనట్లే ఆ మార్గములను తాము ప్రయోగించి, పరిపూర్ణతను సాధించి, అనుభవించి, ఆనందించి లోకోపకారార్థము ఆ మార్గమును గ్రంథరూపమునకు దెచ్చి ఇచ్చు మహామహులుకూడ అరుదై పోవుచుండిరి. ఇట్టిగ్రంథములలో నేడు కరువైన వానిలో దేవీ నవరాత్రముల నొనరించువారికి సప్రమాణమైన నవరాత్ర పూజా కల్పము ఒకటి. ఐతే ఆ గ్రంథము నెవరు సిద్ధము చేయవలయును? దీనిని సిద్ధపరుచువారు దేవీ ఉపాసకులై యుండుట ముఖ్యము. వారు స్వయముగ నీ కల్పము నాచరించి, యానందించినవారై యుండవలెను. అంతేకాక అది ప్రామాణికమైనదై యుండవలెను. ఇట్టివారిని కనుగొనుట చాల కష్టతరమైన కార్యము. కనుగొన్నను చాలమంది తా మాచరించుదాని నితరులకు చెప్పుట కంగీకరింపరు. అందువలన శ్రీ దేవీనవరాత్రకల్పము నొకదానిని సప్రామాణికముగ ప్రచురించి ఆర్షధర్మమునకు, ఆస్తికమతమునకు యత్కించిత్సేవ జేయవలెననెడి మాకోర్కె ఇంతవరకు ఫలింపజాలక పోయినది. ఈ సమయమున మా కత్యంతాప్తులైన ఆచార్య శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు బ్ర॥శ్రీ జోస్యము జనార్దనశాస్త్రిగారిని మాకు పరిచయముచేయుట జరిగినది. మేము బ్ర॥శ్రీ జోస్యము జనార్దనశాస్త్రిగారివిషయమున నెరిగినది చాలతక్కువ. ఐతే వారు మహా విద్వాంసులనియు, శ్రీ దేవీపూజా ధురంధరులని మాత్రమే వినియుంటిమి. కాని వారు సమకూర్చియిచ్చిన "శ్రీ దేవీపూజా" కల్పమును ఆ గ్రంథ పరిచయమునకు వారు వ్రాసిన వ్యాసమును జూచినపిదప వారికిగల బహుముఖ పాండిత్యము, వారు దేవీ ఆరాధన విషయమున నొనరించిన కృషియు తెలిసికొనగలిగితిమి. నిజముగా శ్రీ శాస్త్రిగారు సమకూర్చియిచ్చిన ఈ "శ్రీ దేవీపూజ" తద్విషయికమైన సమగ్రమైన గ్రంథమనియే చెప్ప వచ్చును. ఇంతవర కిట్టిగ్రంథము వెలువడలేదని చెప్పినను అతిశయోక్తి కాజాలదనియే మా యభిప్రాయము.

మే మింతకుక్రితము "శ్రీ శివపూజ", "శ్రీ గణపతిపూజ", మరియు "శ్రీ వీరభద్రవ్రతము" మొదలగు గ్రంథములను ప్రచురించితిమి. ఈ గ్రంథములన్నియు వ్యాపార దృష్టితోకాక కేవలము ఆస్తికజనులకు ఉపయోగపడగలవను ఆశచేతనే ప్రచురించుట జరిగినది. ఆ గ్రంథములన్నియు ఆయా దేవతల నారాధించు ఆస్తికమహాశయుల మన్ననలకు పాత్రములైనవి. అంతేకాక అత్యంతోపయుక్తములుగ పేరొందినవి. ఆ గ్రంథముల దృష్టియందిడికొని, శ్రీ దేవీపూజయందును ఆరాధకుల కుపయుక్తములగు విషయములనన్నింటిని పొందుపరుచుటయేగాక, ఇందు 'ద' కారాది సహస్రనామావళి, త్రిశతినామావళి, హోమవిధి, దుర్గా సుప్రభాతము, మంగళము ప్రత్యేకముగ చేర్చనైనది. సప్తశతీశ్లోకము లొకప్రక్కన, వాని తాత్పర్యము మరియొకప్రక్కన, కావలసిన యంత్రములు, కుండలులు, శ్రీ దుర్గా, లక్ష్మీ, కాళీ, సరస్వతుల చిత్రపటములుగూడ జతపరిచితిమి. పుస్తకము సర్వాంగసుందరముగ నుండుటకును, గ్రంథ గౌరవాభివృద్ధికిని తోడ్పడు అమ్మవారి చిత్రమును పుస్తకముపై అలంకరించితిమి.

మా యీ ప్రయత్నము దేవీ ఉపాసకుల హృదయముల నాకర్షింపగలిగినచో ధన్యుల మగుదుము.

ఈ గ్రంథ విషయికములైన సందేహములేకాని లేక అనుష్ఠానవిషయికములైన ఇతర విషయములనుగాని దెలిసికొనగోరువారు బ్ర॥శ్రీ జోస్యము జనార్దనశాస్త్రిగారు, రిటైర్డు తెలుగుపండితులు, తాడిపత్రి, అనంతపురంజిల్లా, (A. P.) చిరునామాకు వ్రాసి తెలిసికొనవచ్చును.

ఈ గ్రంథ ప్రచురణకు ప్రోత్సాహమిచ్చి, మాకు బ్ర॥శ్రీ జోస్యము జనార్దనశాస్త్రిగారి పరిచయభాగ్యమును కలిగించిన ఆచార్య శ్రీ దివాకర్ల వేంకటావధానిగారికిని, కోరినంతనే శ్రమయనక ఈ గ్రంథమును సమకూర్చియిచ్చిన బ్ర॥ శ్రీ జోస్యము జనార్దనశాస్త్రిగారికిని మా కృతజ్ఞతాపూర్వక వందన శతంబులు.

పరీధావి చైత్ర శు॥ ప్రతిపద,
16–3–1972.

ప్రకాశకులు.

శ్రీ దుర్గా సుప్రభాతమ్

అపూర్వే ! సర్వతః పూర్వే ! పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ సర్వలోకేశి ! కర్తవ్యో లోకసంగ్రహః. 1.

ఉత్తిష్ఠోత్తిష్ఠ దేవేశి ! ఉత్తిష్ఠ పరమేశ్వరి !
ఉత్తిష్ఠ జగతాంధాత్రి ! త్రైలోక్యం మంగళం కురు. 2.

కళ్యాణ కందళ కళా కమనీయమూర్తే !
కారుణ్య కోమల రసోల్లసదంతరంగే !
శ్రేయో నిరామయ జయప్రియ దానశీలే !
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 3.

శ్రీశారదా గిరిసుతా పరిసేవ్యమానే !
గంధర్వ కిన్నరసతీగణ గీయమానే !
కోటీర కీలిత కళానిధి శోభమానే !
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 4.

మందాకినీ ప్రవిమలాంబుకృతావగాహః
ఈషత్ప్రఫుల్ల సుమన స్సుగృహీతగంధః
త్వాం సేవతేఽ నిలశిశు స్సుసుఖోపచారః
దుర్గే ! నిసర్గశుభదే ! తవసుప్రభాతం. 5.

మాస్వాప్త కర్మకురుతేతి సభుగ్నకంఠం
లోకాన్ ప్రబోధయతి సంప్రతి తామ్రచూడః
కా ? కా ? గతి స్త్వదపరేతి లపంతి కాకా
దుర్గే ! నిసర్గశుభదే తవ సుప్రభాతం. 6.

నైర్మల్యం హృదంతరగతం సహసా విధూయ
హృత్పీఠమధ్య మధివాసయితుం స్మితాస్యా
త్వా మాదృతాఽహ్వయతి పద్మిని ! పద్మినీయం
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 7.

సంమృజ్య గాఢతిమిరాయిత పాంసుజాలం
మ్లానప్రభా ణ్యుడు విశీర్ణ సుమాని ప్రాచీ
ముక్తాభి రాలిఖతి మంగళరంగవల్లీం
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 8.

విప్రార్ఘ్యతోయకణ వజ్ర నికృత్తమత్త
మందేహ దేహరుధిరేణయథా ప్రలిప్తా
వీచీవ కాచి దచిరాగమరాగ రేఖా
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 9.

మాతః ! ప్రసన్నవదనం తవ ద్రష్టుకామా
శంభుర్హరి స్సరసిజాసన వాసవాద్యాః
భక్త్యా కృతాంజలిపుటా స్సముపాశ్రియంతే
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 10.

శచ్యాది దేవవనితా స్సుమాంగరాగా
గంగాది దివ్యసరితో భరితార్ఘ్య పాద్యాః
త్వత్సేవనాయ జనని ! స్వయ ముత్సహంతే
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 11.

శ్రాంతాసి కిం ? భువనరక్షణ ధూర్వహా త్వం
అంత ర్వినోదయసివా నయనే నిమీల్య
నః కాగతిర్భువి ? వినాంబ ! భవత్కటాక్షం
దుర్గే ! నిసర్గశుభదే ! తవ సుప్రభాతం. 12.

శక్తో భవే న్నఖిలు నైవయుతో భవత్యా
సాక్షీవ తిష్ఠతి జగత్ప్రభు రంతరాత్మా
కర్త్రీ త్వమేవ సకలస్య ధురం ధరిత్రీ
దుర్గే! నిసర్గశుభదే! తవ సుప్రభాతం. 13.

మాతః! స్ఫురంతి మధుకైటభ సైరిభాద్యాః
త్వత్తో హతా రహసి దుర్గుణరూపమేత్య
సర్వత్ర జాగృహి జగత్పరి రక్షణాయ
దుర్గే! నిసర్గశుభదే! తవ సుప్రభాతం. 14.

ప్రీత్యా దదాసి విహితాని యథాధికారం
రత్యా నివారయసి నిత్య మసత్కృతేభ్యః
ధృత్యా నిహంసి బహిరంత రరిప్రవీరాన్
దుర్గే! నిసర్గశుభదే! తవ సుప్రభాతం. 15.

రక్తాసి సద్గుణలవానుగతేపి భక్తే
సక్తా స్యకించన మనః పరితోషదానే
శక్తాసి శాసితు మతీతవిధిం యథేచ్ఛం
దుర్గే! నిసర్గశుభదే! తవ సుప్రభాతం. 16.

మాతాసి వోత జగతో జఠరేవహంతీ
తాతోఽసివా భువనశాసన కర్మదీక్షః
ఏకైక ఏవ జననీజనకశ్చ సత్యం
దుర్గే! నిసరశుభదే! తప సుప్రభాతం. 17.


ఉషసి ప్రత్యహం యోయా
సుప్రభాతం పఠే దిదం
తస్మై తస్యై సర్వకామాన్
దద్యాద్దే వ్యనుకంపయా. 18.

తప్పొప్పులు.

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
4	1	గణపతి	గణపతి
20	6	జయత్రయ	జగత్రయ
27	21	యజమాసః	యజమానః
30	20	నప్త	సప్త
31	1	అనుస్టుప్	అనుష్టుప్
33	16	రోమకూపేషు	కూపేషు
36	1	నిర్ణాశ	నిర్ణాశి
39	6	ఊంహూం	హ్రూం
39	23	చిత్యే	నిత్యే
47	1	విశుద్దే	విశుద్ధేః
47	12	సింహే	సింహో
64	21	ఉపవిష్ఠి	ఉపవిష్టో
68	3	నిపాతితా	నిపాతితాః
80	15	కాలదండాత్	దండాత్
84	17	యయుధుః	యుయుధుః
88	5	చలా !	చలాః
130	10	గచ్ఛతః	గచ్ఛత
133	8	మహాః స్తైన్య	మహాసైన్య
154	3	శూలేనాఖ	శూలేనాభి
170	8	భక్తనమ్రాః	భక్తినమ్రాః
170	11	ప్రధమం	పరిశ్రమం
182	2	శుధాం	శుభాం
183	13	త్వయా	తయా
190	4	మ్యూ్యద్యాం	మూంద్యాం
192	17	గోస్త్రే	గోస్త్రీ

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
193	3	కాయూః	కాయాః
193	12	పావపాత్రం	పానపాత్రం
204	18	విద్వాశ	విద్యా
206	2	స్తుత్యాస	స్తుత్యాన
206	21	విశ్వకృత్	విశ్వకృత్
214	1	శృఖిత	శృభిత
215	19	స్థాత్యై	స్థాత్రైశ
215	16	ప్రేప్యవే	ప్రేప్సనే
216	2	నికృన్తినై	నికృన్తనైశ
216	26	దురమ	దుర్గమ
217	6	కోదస్తా	క్రోడస్థా
217	18	కృతాస్వ	కృతాస్ప
220	23	విఘ్ణ	విఘ్న
221	3	ఘావా	ధావా
221	5	దేతకా	దేవతా
222	9	దయాఘా	దయాధా
223	11	దశశ్రీ	దశగ్రీ
223	23	కలైశ	కరైశ
225	23	కౌశిల	కౌశల
230	10	మత్రైశ	మంత్రైశ
230	12	నత్త	దత్త
230	12	దంతతీ	దంపతీ
232	2	దోషకరని	దోషాకరవి
233	9	ఓండ	ఓం చండ
233	14	దాదుకాదిరి	దారుకారి
237	21	యాద్యు	యాప్యు

సర్వతోభద్రమండలమ్



శ్రీ

పరదేవ్యై నమః

నమశ్చండికాయై.

శ్రీ దుర్గా సప్తశతీ పూజా విధానము

ఆదౌ సాధకలక్షణం :

శ్లో॥ సదాచారరతో ధీమాన్, సత్యవాదీ జితేంద్రియః
సుశాంతమనసో విప్రో, మంత్రయోగేతు సాధకః
నిత్యనైమిత్తికం కర్మ, ప్రత్యహం నియతాత్మక:
సమాచరన్ సుధీః పశ్చాత్, స్వేష్టమంత్రం ప్రసాధయేత్

తాత్పర్యము :— మంత్ర సిద్ధిని సాధింపఁగోరువాఁడు సదాచార రతుఁడు, బుద్ధిమంతుఁడు, సత్యభాషి, ఇంద్రియములను జయించినవాఁడు, శాంతమైన మనస్సుకలవాఁడు కావలయును. సంధ్యాది నిత్యకర్మలను, దర్శాది నైమిత్తికకర్మలను నియమపూర్వకముగ నిర్వర్తించి, ఆపై మంత్రసాధనకు ప్రయత్నింపవలెను. ఇవి లేనివానికి సిద్ధి యసంభవమని యిందువలన తెలియును.

ఇంకను మనోవాక్కాయములందు శుద్ధి, నియతాహారము, దుస్సాంగత్య పరాఙ్ముఖత ఆవశ్యకములు.

ద్రవ్యశుద్ధి. శ్లో॥ నిర్వంచనం నిరాయాసం । స్వశక్త్యా సముపార్జితాః ।
క్రీతాః కష్టార్జితైః విత్తైః సద్భ్యర్ణిభి రుపాగతాః ।
పదార్థాః పరిశుద్ధాహి దైవారాధనకర్మణి॥

అనఁగా వంచనము ఆయాసము లేకుండ తనశక్తితో సంపాదించినవియు, కష్టార్జితధనముతో కొన్నవియు, ఉత్తములనుండి పొందఁబడినవియు నగు పదార్థములు దైవారాధన కార్యములకు శుద్ధమైనవి.

సాధకుఁడు మంగళస్నానము (సంకల్పపూర్వక అఘమర్షణాదికము) కావించి, తిలకము (తిర్యక్ పుండ్రములుకాని, ఊర్ధ్వ పుండ్రములుకాని) ధరించి, సంధ్యాది నిత్యకర్మల నిర్వర్తించినమీదట ప్రాక్ (తూర్పు) ముఖముగ ఆచమనము చేయవలెను.

ఓం ఐం ఆత్మతత్త్వం శోధయామి నమః స్వాహా
ఓం హ్రీం విద్యాతత్త్వం శోధయామి నమః స్వాహా
ఓం క్లీం శివతత్త్వం శోధయామి నమః స్వాహా
ఓం ఐం హ్రీం క్లీం సర్వతత్త్వం శోధయామి నమః స్వాహా
తతః పవిత్రపాణిః ప్రాణాయామం కుర్యాత్.

ఆచమనము చేసినమీదట హస్తములు శుభ్రము చేసికొని, (దర్భమయముకాని సువర్ణమయముకాని) పవిత్రము ధరించి ప్రాణాయామము చేయవలెను.

ఇడ (ఎడమముక్కు) తో నిదానముగా వాయువును లోనికి పీల్చుకొని కుడిచేతి అన్నివ్రేళ్ళతో నాసికను బంధించి వాయువును లోపలనే నిల్పి— (దీనికే కుంభకమనిపేరు.) మనసులో మూలమంత్రమును నాలుగుసార్లు స్మరించి పింగళ (కుడిముక్కు) తో నిదానముగా మూలము రెండుసార్లు మనసులో అనుకొనుచు వాయువును బయటికి వదలవలయును. దీనికి ప్రాణాయామమని పేరు.

శ్రీ గణపతయే నమః — శ్రీ గురుభ్యో నమః

సంకల్పము:— (చేతిలో పుష్పాక్షతలు ధరించి) శుభే శోభనేముహూర్తే అద్యబ్రహ్మణః ద్వితీయపరార్ధే — శ్వేతవరాహకల్పే — వైవస్వతమన్వంతరే — కలియుగే — ప్రథమపాదే — జంబూద్వీపే — భరతవర్షే — భరతఖండే — మేరోః దక్షిణదిగ్భాగే — శ్రీశైలస్య......(నైఋతి-ఆగ్నేయ మొ॥) ప్రదేశే కృష్ణా-కావేర్యోః (ఏస్థలమునకు తగినట్టుగా) మధ్యదేశే — శోభనగృహే — సమస్త

దేవతా బ్రాహ్మణ హరిహరసన్నిధౌ – అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్ర మానేన......సంవత్సరే......అయనే...... ఋతౌ......మాసే...... పక్షే...... (తిథిపేరు) ......వాసరయుక్తాయాం శుభనక్షత్ర శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, మమ......గోత్రస్య ......నామధేయస్య ఉపాత్త దురితక్షయద్వారా అస్మాకం సకుటుంబానాం క్షేమ స్థైర్య విజయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం – ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్థ ఫలసిద్ధ్యర్థం – సర్వాపన్నివృత్తి సర్వాభీష్టప్రాప్తిద్వారా శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ స్వరూపిణీ శ్రీ జగదంబాప్రసాద సిద్ధ్యర్థం (విశేషఫలములు కోరువారు అందులకు తగినట్లు ఊహించుకొన వలెను) కవచార్గళ కీలక పఠన (ఏకాదశ) న్యాసపూర్వక నవార్ణమంత్రా ష్టోత్తర శతజప రాత్రిసూక్త పఠనపూర్వకం దేవీసూక్తపఠన – నవార్ణ మంత్రాష్టోత్తర శతజప (సూక్తత్రయ) రహస్యత్రయ పఠనాంతం చండీ సప్తశత్యాః పారాయణం కరిష్యే. (సంకల్పమునందు) మమ......వ్యాధి నాశపూర్వకం క్షిప్రమేవారోగ్యప్రాప్తిద్వారా; గ్రహపీడానివారణ పిశాచో పద్రవాది సర్వానిష్ట నివారణపూర్వకం క్షేమాయుస్సకలైశ్వర్య సిద్ధిద్వారా;

ఇట్లు సందర్భము ననుసరించి చెప్పుకొనవలెను.

తదంగత్వేన ఆదౌ సంక్షేపతః. ఆసనవిధి – భూశుద్ధ్యాదికర్మ – దీప స్థాపనపూజనం – శ్రీసప్తశతీపూజనం – రహస్యోక్తయంత్రస్థ ప్రధానదేవతా పూజనం – తంత్రోక్తనవార్ణయంత్రస్థ ప్రధానదేవతాపూజనంవా – పాయసేన ఇక్షుఖండ కూష్మాండాద్యన్యతమ ఫలేనవా పూజాంగబలిదానంచ – సకలశాప ప్రతిబంధనివృత్తయే తంత్రోక్త శాపోద్ధారమంత్రస్య సప్తవారజపం – ఇష్ట ఫలసిద్ధి ప్రతిబంధనివృత్తయే తంత్రోక్త ఉత్కీలనమంత్రస్య పాఠాదౌ పాఠాంతేచ ఏకవింశ త్యేకవింశతి సంఖ్యాజపం చ కరిష్యే॥

ఆదౌ నిర్విఘ్నతాసిద్ధ్యర్థ్యం మహాగణపతిస్మరణం, సద్గురుపాదుకా స్మరణం చ కరిష్యే। గణానాంత్వా శౌనకో గృత్సమదో గణపతిర్జగతీ। నిర్విఘ్నతాసిద్ధ్యర్థే మహాగణపతిస్మరణే వినియోగః.

ఓం. గణానాంత్వా గణపతి(గుం) హవామహే కవిం కవీనా ముపమ శ్రవస్తమం । జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనః శృణ్వ న్నూతిభిః సీదసాదనం॥ శ్రీ సిద్ధిబుద్ధి శక్తిసహిత శ్రీ మహాగణపతయే నమో నమః.

శ్లో॥ నమోగురుభ్యో గురుపాదుకాభ్యో నమః పరేభ్యః పరపాదుకాభ్యః ।
ఆచార్య సిద్ధేశ్వరపాదుకాభ్యో నమోస్తు లక్ష్మీపతి పాదుకాభ్యః ।
శ్రీగురుభ్యో నమో నమః.

అధ ఆసనవిధిః :- ఆసనాధో కూర్మయంత్రం విలిఖ్య.
ఓం హ్రీం ఆధారశక్తి కమలాసనాయ నమః ఇతిసంపూజ్య,
తదుపరి అనుద్విగ్నతాకరం కుశకం బళాద్యన్యతమ మాసన మాస్తీర్య యధాసంభవముగ దర్భచాప - దానిపై కృష్ణాజినము - దానిపై ఉన్ని లేక వస్త్రము వేసికొనవలెను.

పృథ్వీతి మంత్రస్య మేరోపృష్ఠఋషిః - కూర్మో దేవతా - సుతలం ఛందః - ఆసనే వినియోగః.

శ్లో॥ ఓం పృథ్వి త్వయా ధృతా లోకా దేవిత్వం విష్ణునాధృతా ।
త్వంచ ధారయ మాం దేవి పవిత్రం కురుచాసనం॥

ఇత్యాధారశక్తిం సంప్రార్థ్య । ఓం భూర్భువస్సువః - ఇత్యాసనం సంప్రోక్ష్య । తదుపరి ప్రాఙ్ముఖ ఉదఙ్ముఖోవా ఉపవిశ్య । ఓం అనంతాసనాయ నమః - ఓం కూర్మాసనాయ నమః - ఓం విమలాసనాయ నమః - ఓం పద్మాసనాయ నమః - ఓం యోగాసనాయ నమః - ఓం ఆధారశక్త్యై నమః-ఓం దుష్ట విద్రావణ నృసింహాసనాయనమః - ఓం మధ్యే పరమ సుఖాసనాయ నమః - ఇతి ప్రణమ్య—

శిఖాబంధనం :- ఓం ఊర్ధ్వకేశి ! విరూపాక్షే ! మాంసశోణితభక్షణే ! తిష్ఠదేవి ! శిఖాబంధే చాముండే ! హ్యపరాజితే ! ఇతిశిఖా మాబధ్య—

అధ బాహ్యభూతశుద్ధిః :—

శ్లో॥ ఓం అపసర్పంతు తేభూతా యేభూతా భూమిసంస్థితాః।
యేభూతా విఘ్నకర్తార స్తేనశ్యంతు శివాజ్ఞయా.
ఓం అపక్రామంతుభూతాద్యాః పిశాచాస్సర్వతోదిశం।
సర్వేషామవిరోధేన జపకర్మసమారభే॥

ఇతి భూతానుత్సార్య.

శ్లో॥ తీక్ష్ణదంష్ట్ర మహాకాయ ! కల్పాంత దహనోపమ !
భైరవాయ నమస్తుభ్యం, అనుజ్ఞాం దాతుమర్హసి.
ఇతి భైరవాజ్ఞాం గృహీత్వా.

అధ స్థలశుద్ధిః :- దేవతామంటపం చతుర్ద్వారం విచింత్య.

ఓం అంతరిక్షగుం రక్షాంతరితా అరాతయః హుంఫట్-ఇతి మంటపాంతః అక్షతాన్ క్షిప్త్వా। వామతో గుం గురుభ్యో నమః - దక్షిణతోభం భద్రకాళ్యై నమః - ఉపరిష్టాత్ గం-గణపతయే నమః - ఇతి ద్వారదేవతాః సంపూజ్య.

అధ విఘ్నోత్సారణం-ఆత్మరక్షణంచ.

మూలం :- (ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే) పరన్ దివ్యదృష్ట్యవలోకనేన దివ్యాన్ విఘ్నానుత్సారయామి. ఓం ఫట్-ఇతి ప్రోక్షణేన అంతరిక్షాన్ విఘ్నానుత్సారయామి, ఓం ఫట్-ఇతి వామపార్ష్ణిఘాతేన (ఎడమ మడమ) భౌమాన్ విఘ్నానుత్సారయామి - ఓం అస్త్రాయఫట్. ఇతి తాళత్రయేణ దిగ్బంధనంకృత్వా - ఓం నమః సుదర్శనాయ అస్త్రాయఫట్ - ఇతి మంత్రేణ ఛోటికయా (చిటుకు) వహ్నిప్రాకారం విభావ్య భూశుద్ధ్యాదీని కుర్యాత్.

భూశుద్ధిః :- గాయత్ర్యా - మూలేనవా ప్రాణానాయమ్య - హుం బీజేన కుండలినీ ముత్థాప్య, హృదిస్థం. దీపకళికాకారం జీవం 'ఓం హంసః' ఇతి మంత్రేణ బ్రహ్మణిసంయోజ్య.

స్వదక్షిణకుక్షిస్థం పాపపురుషం ధ్యాత్వా—

శ్లో॥ బ్రహ్మహత్యాశిరస్కంచ స్వర్ణస్తేయభుజద్వయం।
సురాపానహృదాయుక్తం గురుతల్పకటిద్వయం।
తత్సంసర్గ పదద్వంద్వ మంగప్రత్యంగపాతకం।
ఉపపాతకరోమాణం రక్తశ్మశ్రువిలోచనం।
అధోముఖం కృష్ణవర్ణ మంగుష్ఠపరిమాణకం।
ఖడ్గచర్మధరంపాపం వామకుక్షౌ విచింతయేత్॥

యం - ఇతి షోడశ (16) వారోచ్చారిత వాయుబీజేన పింగళయా (కుడిముక్కుతో) పూరకేన (పీల్చుటతో) తం పాపపురుషం శోషయిత్వా.- కుంభకే (వాయువును లోపలబంధించి) రం - ఇతి చతుష్షష్టివారో (64) చ్చారిత వహ్నిబీజేన తం దగ్ధ్వా. పునః యం - ఇతి ద్వాత్రింశత్వారో (32) చ్చారిత వాయుబీజేన తద్భస్మ ఇడయా (ఎడముక్కుతో బయటికి వదలవలెను) రేచయేత్.

శ్లో॥ బ్రహ్మరంధ్రగతే చంద్రమండలేఽ మృతవర్షిణీం।
భవానీం భూతశుద్ధ్యర్థం భావయే దమృతేశ్వరీం।
తతస్తన్మౌళినిష్యంద సుధాకల్లోలవృష్టిభిః।
చింతయేన్మనసాత్మానం భూమిశుద్ధిరియంభవేత్.

ఇతి సంక్షేపతో భూశుద్ధిః.

అత భూతశుద్ధిః :- ఇడయా వాయు మాపూర్య, కుంభకే లం-వం-రం-యం-హం, ఇతి పంచభూతబీజాని సకృదావర్త్య పింగళయా రేచయేత్.

తతో వం. ఇతి అమృతబీజేన ప్రాణాయామంకృత్వా సద్వాస నాత్మకం దేవీశరీర ముత్పాద్య 'సోహం'-ఇతి మంత్రేణ కుండలినీం బ్రహ్మ ణోవహృత్య. తత్రస్థం జీవం హృది నిధాయ, కుండలినీం మూలాధారగతాం విభావయేత్. ఇతి సంక్షేపతో భూతశుద్ధిః

అథ ప్రాణప్రతిష్ఠా :– హృది హస్తం దత్వా ఓం ఆం హ్రీం క్రోం. మమప్రాణా ఇహప్రాణాః। ఓం ఆం హ్రీం క్రోం మమజీవ ఇహస్థితః। ఓం ఆం హ్రీం క్రోం మమ సర్వేంద్రియాణి। ఓం ఆం హ్రీం క్రోం మమ వాఙ్మనః చక్షుఃశ్రోత్ర జిహ్వాఘ్రాణప్రాణా ఇహైవాగత్య సుఖంచిరం తిష్ఠతు స్వాహా। ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునఃప్రాణ మిహనోధేహిభోగం। జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంత మనుమతే మృళయానః స్వస్తి॥ మమ గర్భాధానాది పంచదశసంస్కారసిద్ధ్యర్థం పంచదశప్రణవావృత్తిః కరిష్యే- ఓం......15. (ఓం-అని పదునైదుసార్లు పఠింపవలెను.)

శ్లో॥ రక్తాంభోధిస్థపోతోల్లస దరుణసరోజాధిరూఢా కరాబ్జైః।
పాశం, కోదండ మిక్షూద్భవ మళిగుణమ, ప్యంకుశం, పంచబాణాన్।
బిభ్రాణాఽసృక్కపాలం త్రిణయనవిలసత్ పీనవక్షోరుహాఢ్యా।
దేవీబాలార్కవర్ణా భవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః।
సుప్రతిష్ఠితమస్తు. ఇతి సంక్షేపతో ప్రాణప్రతిష్ఠా.

అథ మాతృకాన్యాసః - అంజలింబధ్వా.

అంఆం, ఇంఈం, ఉంఊం, ఋంౠం, ఌంౡం, ఏంఐం, ఓంఔం, అంఅః, కంఖంగంఘంఙం, చంఛంజంఝంఞం, టంఠండంఢంణం, తంథం దంధంనం, పంఫంబంభంమం, యంరంలంవం, శంషంసంహం, ళంక్షం. ఇతి మాతృకాబీజాని అంజలిగతాని విభావ్యమూర్ధాది పాదపర్యంతం త్రిః న్యాసేత్. ఇతి సంక్షేపః. తతో మూలేన ఆచమ్య - ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చేస్వాహా - (మూలముతోనే ప్రాణాయామము.) ప్రాణా యామ్య.

దీపస్థాపనం :- దేవీపీఠ దక్షిణతో భూమౌ గంధేన త్రికోణంవిలిఖ్య। దీపారాధనయంత్రాయనమః ఇతి గంధాక్షతైః సంపూజ్య। ఘృతపూర్ణం

శుక్లవర్తియుతం దీపపాత్రం సంస్థాప్య ప్రజ్వాల్య నామ్నాపంచోపచారై స్సంపూజ్య । జ్యోతిషేనమః లం-గంధం, హం-పుష్పం, యం-ధూపం, రం-దీపం, వం-అమృతనైవేద్యం, సం-సర్వోపచారాన్ సమర్పయామి । ప్రార్థన.

భోదీప ! దేవీరూపస్త్వం కర్మసాక్షీహ్యవిఘ్నకృత్
యావత్కర్మసమాప్తిః స్యాత్ తావత్త్వం సుస్థిరోభవ.

తేనైవప్రకారేణ దేవీపీఠవామభాగే తైలపూర్ణ రక్తవర్తియుత దీపపాత్రం సంస్థాప్య-ప్రజ్వాల్య భో దీపేతి ప్రార్థయేత్.

ఇత్యేవం స్థాపిత దీపౌ, ఆసమాప్తిరక్షేత్.

కుడిప్రక్క తెల్లవత్తితో నేయిదీపము, ఎడమప్రక్క ఎఱ్ఱవత్తితో నూనెదీపము - రెండును పారాయణాది కర్మ ముగియువరకు అవిచ్ఛిన్నముగా నుండవలెను.

అథ యంత్రే దేవతాస్థాపనం :- దీపద్వయమధ్యపీఠే తామ్రాద్యన్యతమపాత్రే భూర్జపత్రేవా కుంకుమాదినా దేవ్యష్టగంధేన వా యంత్రంలిఖేత్. దేవ్యష్టగంధమనఁగా.

"చందనాగురుకర్పూరం కుంకుమం రోచనంతథా ।
శిలారసో జటామాంసీ కర్పూరం చైకవృద్ధితః"

వైకృతికరహస్యమున 'మహాలక్ష్మీర్యదాపూజ్యా' అను మూడు శ్లోకములయందు చెప్పఁబడినది రహస్యోక్త సప్తశతీయంత్రము.

తాంత్రిక నవార్ణోక్తయంత్రము.

"లిఖేదష్టదళంపద్మం చందనాగురుకుంకుమైః
పద్మమధ్యే లిఖేచ్చక్రం షట్కోణం చండికామయం
షట్కోణ చక్రమధ్యస్థ మాద్యబీజత్రయం లిఖేత్,
పూర్వాది కోణషట్కేతు బీజాన్యన్యాని విన్యసేత్.

వేద్యాం విరచితే రమ్యే సర్వతో భద్రమండలే
ఘటం సంస్థాప్యవిధివత్ తత్రావాహ్యార్చయేచ్ఛివాం
తదగ్రే కన్యకాశ్చాపి పూజయేత్ బ్రాహ్మణానపి
ఉపచారైస్తు వివిధైః నవార్ణావరణై రపి "

అథ ప్రయోగః :- వేద్యాం విరచితే సర్వతోభద్రమండలే బ్రహ్మాది మండలదేవతా ఆవాహ్య.

సర్వతోభద్రమండలపటము ఇవ్వఁబడినది. ఆయారంగుల చూర్ణములతోకాని అక్షతలతోకాని మండలమును చిత్రించుకొనవలెను.

మండల దేవతావాహనము :—

మధ్యే - బ్రహ్మాణం ఆవాహయామి.
ఉత్తరే - సోమం (కుబేరం) ఆవాహయామి,
ఈశాన్యే - ఈశానం ఆవాహయామి,
పూర్వే - ఇంద్రం ఆవాహయామి,
ఆగ్నేయ్యాం - అగ్నిం ఆవాహయామి,
దక్షిణే - యమం ఆవాహయామి,
నైరృత్యాం - నిరృతిం ఆవాహయామి,
పశ్చిమే - వరుణం ఆవాహయామి,
వాయవ్యాం - వాయుం ఆవాహయామి,
వాయుసోమయోర్మధ్యే, అష్టవసూన్ ఆవాహయామి,
సోమ ఈశానయోర్మధ్యే, ఏకాదశరుద్రాన్ ఆవాహయామి,
ఈశాన ఇంద్రయోర్మధ్యే, ద్వాదశాదిత్యాన్ ఆవాహయామి,
ఇంద్ర అగ్న్యోర్మధ్యే, అశ్వినౌ ఆవాహయామి,
అగ్ని యమయోర్మధ్యే, విశ్వాన్ దేవాన్ ఆవాహయామి,
యమ నిరృతి మధ్యే, సప్తయక్షాన్ ఆవాహయామి,
నిరృతి వరుణమధ్యే, భూతనాగాన్ ఆవాహయామి,

వరుణ వాయు మధ్యే, గంధర్వాప్సరసః ఆవాహయామి,
బ్రహ్మ సోమయోర్మధ్యే, స్కందం-వృషభం ఆవాహయామి,
బ్రహ్మ ఈశానయోర్మధ్యే, దక్షాది సప్తగణాన్ ఆవాహయామి,
బ్రహ్మ ఇంద్రయోర్మధ్యే, దుర్గాం-విష్ణుం ఆవాహయామి,
బ్రహ్మ అగ్ని మధ్యే, స్వధాపితౄన్ ఆవాహయామి,
బ్రహ్మ యమ మధ్యే, మృత్యురోగాన్ ఆవాహయామి,
బ్రహ్మ నిరృతి మధ్యే, గణపతిం ఆవాహయామి,
బ్రహ్మ వరుణ మధ్యే, అపః ఆవాహయామి,
బ్రహ్మ వాయు మధ్యే, మరుతః ఆవాహయామి,
బ్రహ్మణః పాదమూలే, పృథివీం ఆవాహయామి,
తత్రైవ గంగాది సర్వనదీః ఆవాహయామి,
తత్రైవ సప్తసాగరాన్ ఆవాహయామి,
తదుపరి మేరుగిరిం ఆవాహయామి.

తద్బాహ్యే ఉత్తరాది క్రమేణ గౌతమం - భరద్వాజం-విశ్వామిత్రం-కశ్యపం - జమదగ్నిం-వసిష్ఠం - అత్రిం - అరుంధతీం. పూర్వాద్యష్టదిక్షు-సోమం-భౌమం-బుధం-బృహస్పతిం-శుక్రం-శనైశ్చరం-రాహుం- కేతుం. ఆవాహ్య తతః పీఠపూజాంకుర్యాత్.

దేవీదక్షిణే :- గుం-గురుభ్యో నమః, పం-పరమగురుభ్యో నమః. పం-పరాత్పర గురుభ్యో నమః, పం-పరమేష్ఠి గురుభ్యో నమః.

వామే :- గం-గణపతయే నమః, దుం-దుర్గాయై నమః, క్షం-క్షేత్రపాలకాయ నమః.

మధ్యే :- ఆధారశక్త్యై నమః, మూలప్రకృత్యై నమః, కాలాగ్ని రుద్రాయ నమః, మహామండూకాయ నమః, కూర్మాయనమః, వరాహాయ నమః, అనంతాయ నమః, భూమ్యైనమః, అమృతార్ణవాయనమః, రత్న ద్వీపాయనమః, హేమగిరయేనమః, నందనోద్యానాయనమః, మణిభూమ్యై నమః, రత్నమంటపాయనమః, కల్పతరవేనమః, రత్నసింహాసనాయ నమః.

ఆగ్నేయ్యాదికోణేషు :- ధర్మాయనమః, జ్ఞానాయనమః, వైరాగ్యాయ నమః, ఐశ్వర్యాయనమః.

పూర్వాదిదిక్షు :- అధర్మాయనమః, అజ్ఞానాయనమః, అవైరాగ్యాయ నమః, అనైశ్వర్యాయనమః.

ఊర్ధ్వం- బ్రహ్మణేనమః, అధః- అనంతాయనమః.

మధ్యే:- వాస్తుపురుషాయనమః, సం - సత్వాయనమః, రం-రజసే నమః, తం-తమసేనమః, మాం-మాయాయైనమః, విం-విద్యాయైనమః.

పూర్వాద్యష్టదిక్షు :—

(1) ఓడ్యాణపీఠేశ్వరసహితాం—ఓడ్యాణపీఠేశ్వర్యంబా పాదుకాంపూజయామి,
(2) మాతృకాపీఠేశ్వరసహితాం—మాతృకాపీఠేశ్వర్యంబాపాదుకాంపూజయామి
(3) జాలంధరపీఠేశ్వరసహితాం-జాలంధరపీఠేశ్వర్యంబాపాదుకాంపూజయామి
(4) కోల్హాగిరిపీఠేశ్వరసహితాం—కోల్హాగిరిపీఠేశ్వర్యంబా పాదుకాంపూజయామి
(5) పూర్ణగిరిపీఠేశ్వరసహితాం-పూర్ణగిరిపీఠేశ్వర్యంబాపాదుకాం పూజయామి
(6) సంహారగిరిపీఠేశ్వరసహితాం-సంహారగిరిపీఠేశ్వర్యంబాపాదుకాంపూజ...
(7) కొల్హాపురపీఠేశ్వరసహితాం-కొల్హాపురపీఠేశ్వర్యంబాపాదుకాంపూజయామి
(8) కామరూపపీఠేశ్వరసహితాం-కామరూపపీఠేశ్వర్యంబాపాదుకాం పూజయామి.

అగ్నేయ్యాది చతుష్కోణేషు :—

(1) అగ్నిముఖ భేతాళాయనమః
(2) ప్రేతవాహన భేతాళాయనమః
(3) జ్వాలాముఖ భేతాళాయనమః
(4) ధూమ్రాక్ష భేతాళాయనమః

పీఠమధ్యే :- కందాయనమః, నాళాయనమః, దళేభ్యోనమః, కేసరేభ్యోనమః, కర్ణికాయైనమః — అం-సూర్యమండలాయనమః, ఉం-సోమమండలాయనమః, మం-వహ్నిమండలాయనమః, ఆత్మనేనమః, అంతరాత్మనేనమః, పరమాత్మనేనమః, జ్ఞానాత్మనేనమః.

ఓం హ్రీం సర్వశక్తికమలాసనాయ సర్వాత్మసంయోగ యోగపీఠాత్మ నేనమః. ఇతి పీఠపూజా.

తత్రయంత్రం ప్రతిష్ఠాప్య

తస్మిన్ మహీద్యౌరిత్యాదిమంత్రైః కలశంసంస్థాప్య.

మహీద్యౌః పృథివీచన ఇమం యజ్ఞం మిమిక్షతాం। పిపృతాం నో భరీమభిః। ఇతి భూమింస్పృష్ట్వా.

ఓషధయ స్సంవదంతే సోమేనసహ రాజ్ఞా। యస్మైకరోతి బ్రాహ్మ ణస్త(గ్)ం రాజనపారయామసి॥ ఇతి ధాన్యరాశింకృత్వా। ఆకలశేషుధావతిస్యే నోవర్మవిగాహతె। అభిద్రోణాకనిక్రదతు। ఇతి కలశం సంస్థాప్య। ఇమం మే గంగే యమునేసరస్వతి శుతుద్రిస్తోమ(గ్)ం సచతాపరుష్ణియా। అసి క్నియా మరుద్వృధే వితస్తయార్జీకీయే శృణుహ్యాశిషోమయా। ఇత్యుదకేనా పూర్య। తస్మిన్ గంధపుష్పఫల సర్వౌషధి దూర్వా పంచపల్లవ పంచరత్నాని సప్తమృత్తికాః తత్తన్మంత్రేణ విక్షిప్య। వస్త్రద్వయేనావేష్ట్య। తత్రవరుణం సంపూజ్య। ఇమంమేవరుణ శ్రుధీహవ మద్యాచ మృడయా। త్వామవస్యు రాచకే॥ వరుణమావాహయామి.

సంక్షేపతః పూజావిధిః :— అస్యశ్రీ నవార్ణమంత్రస్య - బ్రహ్మవిష్ణు మహేశ్వరాఋషయః - గాయత్రీ ఉష్ణిక్–అనుష్టుభః ఛందాంసి–శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వత్యోదేవతాః। నందాశాకంభరీభీమాః శక్తయః। రక్త దంతికాదుర్గాభ్రామర్యో బీజాని - అగ్నివాయుసూర్యాస్తత్వాని - శ్రీ జగదంబా ప్రీత్యర్థే న్యాసేపూజాయాంచ వినియోగః। ఋష్యాది మూలషడంగన్యాసంచ

విధాయ। బ్రహ్మవిష్ణుమహేశ్వరఋషిభ్యోనమః శిరసి,గాయత్రీ ఉష్ణిగనుష్టుప్ ఛందేభ్యోనమః ముఖే । మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యో నమః హృది; నందా - శాకంభరీ భీమా శక్తిభ్యోనమః దక్షిణస్తనే; రక్తదంతికా దుర్గాభ్రామరీ బీజేభ్యోనమః వామస్తనే; అగ్ని వాయు సూర్య తత్త్వేభ్యోనమః నాభౌ । ఐం-అంగుష్ఠాభ్యాంనమః । హ్రీం-తర్జనీభ్యాంనమః క్లీం-మధ్యమాభ్యాంనమః—చాముండాయై అనామికాభ్యాంనమః—విచ్చే కనిష్ఠి కాభ్యాంనమః — ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే కలతలకరపృష్ఠాభ్యాం నమః, ఐం-హృదయాయనమః, హ్రీం-శిరసేస్వాహా, క్లీం-శిఖాయైవషట్, చాముండాయై కవచాయహుం—విచ్చే—నేత్రత్రియాయవౌషట్, ఐం-హ్రీం-క్లీం-చాముండాయై విచ్చే అస్త్రాయఫట్.

తతః కలశ ఘంటశంఖాః సంపూజ్య.

కలశం గంధపుష్పాక్షతై రభ్యర్చ్య, కలశోపరిహస్తంవిధాయ

కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః
మూలే తత్రస్థితో బ్రహ్మమధ్యేమాతృగణాస్స్మృతాః
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చ సహితాస్సర్వే కలశంతుసమాశ్రితాః
అయాంతు దేవీపూజార్థం దురితక్షయకారకాః
గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధింకురు

కలశముద్రాం ప్రదర్శయేత్, అంకుశముద్రయా పుణ్యతీర్థా. న్యావాహ్య

ఘంటాంగంధపుష్పాక్షతైరభ్యర్చ్య

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థంతురక్షసాం।
కురుఘంటారవం తత్ర దేవతాహ్వానలాంఛనం॥ ఇతిఘంటానాదంకుర్యాత్.

శంఖం ప్రక్షాళ్య—

ప్రణవేన జలంపూరయిత్వా గంధపుష్పాక్షతై స్సంపూజ్య ।

శ్లో॥ త్వం పురాసాగరోత్పన్నః విష్ణునావిధృతః కరే ।
పూజితః సర్వదేవై శ్చ పాంచజన్య నమోస్తుతే ।

ఇతి ప్రార్థ్య । శంఖముద్రాం ప్రదర్శయేత్.

శంఖోదకేన— శ్లో॥ అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా ।
యస్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః'

ఇతి మంత్రేణమూలేన చ ఆత్మానం పూజాద్రవ్యాణి ప్రోక్షేత్.

యంత్రం సంస్పృశ్య ఓం ఆం సోహం ఇతి త్రివారోచ్చారిత మంత్రేణ యంత్రస్యప్రాణప్రతిష్ఠాం కుర్యాత్ - తతః త్రిఖండముద్రయా పుష్పమాదాయ. స్వహృదిస్థాం త్రిగుణాం దేవీం సుషుమ్నామార్గేణ బ్రహ్మరంధ్రద్వారా కుసుమే సమాగతాం విభావ్య తత్రరూపత్రయం బిభ్రాణాం ధ్యాయేత్.

ఖడ్గం చక్రగదేషుచాపపరిఘాన్ శూలం భుశుండిం శిరః
శంఖం సందధతీంకరైః త్రిణయనాం సర్వాంగభూషావృతాం
నీలాశ్మద్యుతి మాస్యపాదదశకాం సేవేమహాకాళికాం
యామస్తౌత్ స్వపితేహరౌ కమలజోహంతుం మధుం కైటభం॥

అక్షస్రక్పరశూ గదేషుకులిశాన్ పద్మం ధనుః కుండికాం
దండం శక్తి మసించ చర్మ జలజం ఘంటాం సురాభాజనం
శూలం పాశసుదర్శనేచ దధతీం హస్తైఃప్రవాళప్రభాం
సేవే సైరిభమర్దినీ మిహ మహాలక్ష్మీం సరోజస్థితాం॥

ఘంటాశూలహలాని శంఖముసలే చక్రం ధను స్సాయకాన్
హస్తాబ్జైఃదధతీం ఘనాంతవిలసత్ శీతాంశుతుల్యప్రభాం
గౌరీదేహసముద్భవాం త్రిజగతా మాధారభూతాం మహా
పూర్వామత్ర సరస్వతీ మనుభజే శుంభాదిదైత్యార్దినీం॥

ఇతి తత్పుష్పం యంత్రే సంస్థాప్య తత్ర మధ్యబీజత్రయే మహాలక్ష్మ్యాది దేవతాత్రియం సంస్థితం విభావయేత్. తతః **ఆవాహనీ-స్థాపనీ-సంనిధాపినీ** సంనిరోధినీ-ధేను-యోనిముద్రాన్ మూలేన ప్రదర్శ్య.

షోడశోపచారపూజా :—

ఆగచ్ఛవరదే దేవి దైత్యదర్పవినాశిని ।
పూజాం గృహాణ **సుముఖి** నమస్తే శంకరప్రియే॥

మూలముచ్చార్య (ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే) శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యోనమః ఆవాహయామి.

దుర్గాదేవి సమాగచ్ఛ సాన్నిధ్య మిహకల్పయ ।
బలిం **పూజాం** గృహాణత్వ మష్టాభిః శక్తిభిః సహ॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యోనమః రత్నసింహాసనం సమర్పయామి.

సర్వమంగళమాంగల్యే శివే సర్వార్థసాధకే ।
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోస్తుతే॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యోనమః పాదయోః పాద్యంసమర్పయామి.

జయంతీ మంగళా కాళీ భద్రకాళీ కపాలినీ ।
దుర్గా క్షమా శివా ధాత్రీ స్వాహా స్వధా నమోస్తుతే॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యోనమః హస్తయోః అర్ఘ్యంసమర్పయామి.

శరణాగతదీనార్త పరిత్రాణ పరాయణే ।
సర్వస్యార్తి హరేదేవి నారాయణి నమోస్తుతే॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీ మహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః ముఖే ఆచమనీయంసమర్పయామి.

సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే
భయేభ్యః త్రాహినోదేవి దుర్గేదేవి నమోస్తుతే.

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీ మహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః ఔపచారికస్నానం సమర్పయామి.

పంచామృతస్నానం — దేవీసూక్త శ్రీసూక్తాదులతో అభిషేకము చేయవచ్చును.

ఓం అభివస్త్రాసువసనాన్యఋషాభిధేనో స్సుదుఘాః పూజమానాః ।
అభిచంద్రాభర్తవేనో హిరణ్యాభ్యశ్వాన్ రథినోదేవసోమ॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీ మహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీదేవతాభ్యోనమః వస్త్రాణి (వస్త్రార్థమక్షతాన్)సమర్పయామి.

ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్
ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తుతేజః॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీ మహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః యజ్ఞోపవీతం సమర్పయామి.

ఓం గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాంకరీషిణీం ।
ఈశ్వరీ(గ్ం)ం సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియం॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీ మహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః దివ్యపరిమళగంధం సమర్పయామి.

ఓం అహి రివ భోగైః పర్యేతి బాహుం జాయా హేతిం పరిబాధమానా ।
హస్తఘ్నో విశ్వా వయునాని విద్వాన్ పుమాన్ పుమాంసం పరిపాతు విశ్వతః

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యో నమః హరిద్రా కుంకుమ కజ్జల కస్తూరీ గోరోజనాది సుగంధద్రవ్యాణి సమర్పయామి.

ఓం ఆయనే తే పరాయణే దూర్వా రోహంతు పుష్పిణీః ।
హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యో నమః అలంకరణార్థ మక్షతాన్ సమర్పయామి.

శామంతికా వకుళ చంపక పాటలాబ్జైః ।
పున్నాగ జాజి కరవీర రసాల పుష్పైః ।
బిల్వ ప్రవాళ తులసీదళ మల్లికాభిః ।
త్వాం పూజయామి జగదీశ్వరి ! దేవి ! మాతః॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యో నమః పుష్పాణి పూజయామి,

అథాంగపూజా :—

ఓం దుర్గాయై నమః	పాదౌ పూజయామి
ఓం గిరిజాయై నమః	గుల్ఫౌ పూజయామి
ఓం అపర్ణాయై నమః	జానునీ పూజయామి
ఓం హరిప్రియాయై నమః	ఊరూ పూజయామి
ఓం పార్వత్యై నమః	కటిం పూజయామి

ఓం ఆర్యాయై నమః	నాభిం పూజయామి
ఓం జగన్మాత్రే నమః	ఉదరం పూజయామి
ఓం మంగళాయై నమః	కుక్షిం పూజయామి
ఓం శివాయై నమః	హృదయం పూజయామి
ఓం మహేశ్వర్యై నమః	కంఠం పూజయామి
ఓం విశ్వవంద్యాయై నమః	స్కంధౌ పూజయామి
ఓం కాళ్యై నమః	బాహూ పూజయామి
ఓం ఆద్యాయై నమః	హస్తౌ పూజయామి
ఓం వరదాయై నమః	ముఖం పూజయామి
ఓం సువాణ్యై నమః	నాసికాం పూజయామి
ఓం కమలాక్ష్యై నమః	నేత్రే పూజయామి
ఓం అంబికాయై నమః	శిరః పూజయామి
ఓం దేవ్యై నమః	సర్వాంగం పూజయామి.

అథాష్టోత్తర శతనామ పూజా.

ఓం మాహేశ్వర్యై నమః
ఓం మహాదేవ్యై నమః
ఓం జయంత్యై నమః
ఓం సర్వమంగళాయై నమః
ఓం లజ్జాయై నమః
ఓం భగవత్యై నమః
ఓం వంద్యాయై నమః
ఓం భవాన్యై నమః
ఓం పాపనాశిన్యై నమః
ఓం చండికాయై నమః 10
ఓం కాళరాత్ర్యై నమః
ఓం భద్రకాళ్యై నమః
ఓం అపరాజితాయై నమః
ఓం మహావిద్యాయై నమః
ఓం మహామేధాయై నమః
ఓం మహామాయాయై నమః
ఓం మహాబలాయై నమః
ఓం కాత్యాయన్యై నమః
ఓం జయాయై నమః
ఓం దుర్గాయై నమః 20
ఓం మందారవనవాసిన్యై నమః
ఓం ఆర్యాయై నమః
ఓం గిరిసుతాయై నమః
ఓం ధాత్ర్యై నమః

ఓం మహిషాసురఘాతిన్యై నమః
ఓం సిద్ధిదాయై నమః
ఓం బుద్ధిదాయై నమః
ఓం నిత్యాయై నమః
ఓం వరదాయై నమః
ఓం వరవర్ణిన్యై నమః 30
ఓం అంబికాయై నమః
ఓం సుఖదాయై నమః
ఓం సౌమ్యాయై నమః
ఓం జగన్మాత్రే నమః
ఓం శివప్రియాయై నమః
ఓం భక్తసంతాపసంహర్త్ర్యై నమః
ఓం సర్వకామప్రపూరిణ్యై నమః
ఓం జగత్కర్త్ర్యై నమః
ఓం జగద్ధాత్ర్యై నమః
ఓం జగత్పాలనతత్పరాయై నమః 40
ఓం అవ్యక్తాయై నమః
ఓం వ్యక్తరూపాయై నమః
ఓం భీమాయై నమః
ఓం త్రిపురసుందర్యై నమః
ఓం అపర్ణాయై నమః
ఓం లలితాయై నమః
ఓం విద్యాయై నమః
ఓం పూర్ణచంద్రనిభాననాయై నమ,
ఓం చాముండాయై నమః
ఓం చతురాయై నమః 50
ఓం చంద్రాయై నమః
ఓం గుణత్రయవిభాగిన్యై నమః
ఓం హేరంబజనన్యై నమః
ఓం కాళ్యై నమః
ఓం త్రిగుణాయై నమః
ఓం యశోధారిణ్యై నమః
ఓం ఉమాయై నమః
ఓం కలశహస్తాయై నమః
ఓం దైత్యదర్పనిషూదిన్యై నమః
ఓం బుద్ధ్యై నమః 60
ఓం కాంత్యై నమః
ఓం క్షమాయై నమః
ఓం శాంత్యై నమః
ఓం పుష్ట్యై నమః
ఓం తుష్ట్యై నమః
ఓం ధృత్యై నమః
ఓం మత్యై నమః
ఓం వరాయుధధరాయై నమః
ఓం ధీరాయై నమః
ఓం గౌర్యై నమః 70
ఓం శాకంభర్యై నమః
ఓం శివాయై నమః
ఓం అష్టసిద్ధి ప్రదాయై నమః
ఓం వామాయై నమః
ఓం శివవామాంగవాసిన్యై నమః
ఓం ధర్మదాయై నమః
ఓం ధనదాయై నమః
ఓం శ్రీదాయై నమః
ఓం కామదాయై నమః
ఓం మోక్షదాయై నమః 80
ఓం అపరాయై నమః

ఓం చిత్స్వరూపాయై నమః
ఓం చిదానందాయై నమః
ఓం జయశ్రియై నమః
ఓం జయదాయిన్యై నమః
ఓం సర్వమంగళమాంగల్యాయై నమః
ఓం జయత్త్రియహితైషిణ్యై నమః
ఓం శర్వాణ్యై నమః
ఓం పార్వత్యై నమః
ఓం ధన్యాయై నమః 90
ఓం స్కందమాత్రే నమః
ఓం అఖిలేశ్వర్యై నమః
ఓం ప్రపన్నార్తిహరాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం సుభగాయై నమః
ఓం కామరూపిణ్యై నమః
ఓం నిరాకారాయై నమః
ఓం సాకారాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం సురేశ్వర్యై నమః 100
ఓం శర్వాయై నమః
ఓం శ్రద్ధాయై నమః
ఓం ధృవాయై నమః
ఓం కృత్యాయై నమః
ఓం మృడాన్యై నమః
ఓం భక్తవత్సలాయై నమః
ఓం సర్వశక్తిసమాయుక్తాయై నమః
ఓం శరణ్యాయై, సత్యకామదాయై నమః 108

త్రిశతి సహస్రనామములుకూడ యిందులో నీయఁబడినవి.
చేయదలచినవారు చేయవచ్చును.

అథ ఆవరణదేవతాః :—

అత్రసర్వత్ర– 'పూజ్యపూజకయోర్మధ్యే ప్రాచీదిక్ సంప్రకీర్తితా' ఇతి వచన మనుస్మృత్య ప్రాగాదిదిశోగ్రాహ్యాః । ఇంద్రాదిలోకపాల తదాయుధ విషయేతు సూర్యోదయికైవ దిగితిజ్ఞేయం.

తత్ర యంత్ర షట్కోణస్థ పశ్చిమకోణే మహాలక్ష్మీపృష్ఠభాగే సరస్వతీ బ్రహ్మభ్యాంనమః । (1) సరస్వతీబ్రహ్మణావావాహయామి. ఏవం సర్వత్రా వాహనేవాచ్యం. (2) ఏవం నైరుత్యకోణే గౌరీరుద్రాభ్యాంనమః. (3) వాయుకోణే లక్ష్మీహృషీకేశాభ్యాంనమః (4) పూర్వకోణే అష్టాదశభుజాయైనమః. (5) అగ్నికోణేదశాననాయైనమః. (6) ఈశాన్యకోణే అష్టభుజాయైనమః... ....ఆవాహయామి.

శ్లో॥ దయాబ్ధే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం
భక్త్యా సమర్పయేతుభ్యం ప్రధమావరణార్చనం.

అనేన ప్రధమావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ ప్రీయతాం ఏవంసర్వత్ర.

ద్వితీయావరణం :— పునః షట్కోణేషు ప్రాణాదిషు.

(1) ఓంనం-నందజాయైనమః, (2) ఓంరం-రక్తదంతికాయైనమః,
(3) ఓంశాం-శాకంభర్యైనమః, (4) ఓందుం-దుర్గాయైనమః,
(5) ఓంభీం-భీమాయైనమః, (6) ఓంభ్రాం-భ్రామర్యైనమః.

దయాబ్ధే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం ।
భక్త్యాసమర్పయేతుభ్యం ద్వితీయావరణార్చనం॥

అనేన ద్వితీయావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ ప్రీయతాం.

తృతీయావరణం :— షట్కోణాద్బహిః ఆగ్నేయాది చతుష్కోణేషు.

(1) ఓంజం-జయాయైనమః,
(2) ఓంవిం-విజయాయైనమః,
(3) ఓంజం-జయంత్యైనమః,
(4) ఓంఅం-అపరాజితాయైనమః - షట్కోణపార్శ్వయోః దక్షిణభాగే,
(5) ఓం-సింహాయనమః,
(6) ఉత్తరభాగే మహిషాయనమః.

దయాబ్ధే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం
భక్త్యాసమర్పయేతుభ్యం తృతీయావరణార్చనం.

అనేన తృతీయావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ ప్రీయతాం.

చతుర్థావరణం :— అష్టపత్రేషు ప్రాగాదిషు.

(1) ఓం బ్రాం-బ్రాహ్మ్యైనమః, (2) ఓం మాం-మాహేశ్వర్యైనమః,
(3) ఓం కౌం-కౌమార్యైనమః, (4) ఓం వైం-వైష్ణవ్యైనమః,

(5) ఓం వాం-వారాహ్యైనమః, (6) ఓం నాం-నారసింహ్యైనమః,
(7) ఓం ఐం-ఐంద్రైనమః, (8) ఓం చాం-చాముండాయైనమః.

దయాబ్ధే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం।
భక్త్యాసమర్పయేతుభ్యం చతుర్ధావరణార్చనం॥

అనేన చతుర్ధావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వతీ ప్రీయతాం.

పంచమావరణం :— పునరష్టదళేషు ప్రాగాదిషు.

(1) ఓంఅం-అసితాంగ భైరవాయనమః, (2) ఓంరుం-రురుభైరవాయనమః,
(3) ఓంచం-చండభైరవాయనమః, (4) ఓంక్రోం-క్రోధనభైరవాయనమః.
(5) ఓంఉం-ఉన్మత్తభైరవాయనమః, (6) ఓంకం-కపాలభైరవాయనమః,
(7) ఓంభీం-భీషణభైరవాయనమః, (8) ఓంసం-సంహారభైరవాయనమః.

దయాబ్ధే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం।
భక్త్యాసమర్పయేతుభ్యం పంచమావరణార్చనం.

అనేన పంచమావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వతీ ప్రీయతాం.

షష్ఠావరణం :— చతుర్వింశతి దళేషు ప్రాగాదిక్రమేణ.

(1) ఓంవిష్ణుమాయాయైనమః, (2) ఓంచేతనాయైనమః,
(3) ఓంబుద్ధ్యైనమః, (4) ఓంనిద్రాయైనమః,
(5) ఓంక్షుధాయైనమః, (6) ఓంఛాయాయైనమః,
(7) ఓంశక్త్యైనమః, (8) ఓంతృష్ణాయైనమః,
(9) ఓంక్షాంత్యైనమః, (10) ఓంజాత్యైనమః,
(11)ఓంలజ్జాయైనమః (12) ఓంశాంత్యైనమః,
(13)ఓంశ్రద్ధాయైనమః, (14) ఓంకాంత్యైనమః,
(15)ఓంలక్ష్మైనమః, (16) ఓంధృత్యైనమః,

(17) ఓంవృత్త్యైనమః, (18) ఓంస్మృత్యై నమః,
(19) ఓందయాయైనమః, (20) ఓంతుష్ట్యైనమః,
(21) ఓంపుష్ట్యైనమః, (22) ఓంమాత్రేనమః,
(23) ఓంభ్రాంత్యైనమః, (24) ఓంచిత్యైనమః.

దయాబ్ధే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం।
భక్త్యాసమర్పయేతుభ్యం షష్ఠాఖ్యావరణార్చనం॥

అనేన షష్ఠావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వతీ ప్రీయతాం.

సప్తమావరణం :— భూగృహరవ్యదయ ప్రాగాదిషు.

(1) ఓం లం-ఇంద్రాయనమ. (2) ఓం రం-అగ్నయేనమః.
(3) ఓం మం-యమాయనమః. (4) ఓం క్షం-నిర్రృతయేనమః.
(5) ఓం వం-వరుణాయనమః. (6) ఓం యం-వాయవేనమః.
(7) ఓం సం-సోమాయనమః (8) ఓం హం-రుద్రాయనమః.
ఈశానీప్రాగంతరాళే. (9) ఓం ఆం-బ్రహ్మణేనమః.
(10) ఓం హ్రీం శేషాయనమః. వరుణనిర్రృత్యంతరాళే.

దయాబ్ధే త్రాహి సంసార సర్పాన్మాం శరణాగతం।
భక్త్యాసమర్పయేతుభ్యం సప్తమావరణార్చనం॥

అనేన సప్తమావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహా సరస్వతీ ప్రీయతాం.

అష్టమావరణం :—పునస్తేనైవక్రమేణ.

(1) ఓం వం-వజ్రాయనమః. (2) ఓం శం-శక్తయేనమః.
(3) ఓం దం-దండాయనమః. (4) ఓం ఖం-ఖడ్గాయనమః.
(5) ఓం పాం-పాశాయనమః. (6) ఓం అం-అంకుశాయనమః.

(7) ఓం గం-గదాయైనమః. (8) ఓం త్రిం-త్రిశూలాయనమః.
(9) ఓం పం-పద్మాయనమః. (10) ఓం చం-చక్రాయనమః.

దయాబ్దే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం ।
భక్త్యాసమర్పయేతుభ్యం అష్టమావరణార్చనం॥

అనేన అష్టమావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ ప్రీయతాం.

నవమావరణం :— భూగృహాద్బహిః ప్రాగాదిదిక్షు.

(1) ఓం గం-గణపతయేనమః. (2) ఓం క్షేం-క్షేత్రపాలకాయనమః.
(3) ఓం బం-బటుకాయనమః. (4) ఓం యోం-యోగినీభ్యోనమః.

దయాబ్దే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం ।
భక్త్యాసమర్పయేతుభ్యం నవమావరణార్చనం॥

అనేన నవమావరణార్చనేన భగవతీ శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ ప్రీయతాం.

ఆవరణదేవతాభ్యోనమః. లం-గంధం, హం-పుష్పం, యం-ధూపం, రం-దీపం, వం-అమృతనైవేద్యం, సం-సర్వోపచారపూజాస్సమర్పయామి.

ఓం ధూరసి ధూర్వధూర్వంతం ధూర్వతం యోస్మాన్
ధూర్వతి తం ధూర్వయం వయం ధూర్వామః॥

ఓం ఐం హ్రీం క్లీం - చాముండాయైవిచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ దేవతాభ్యోనమః ధూపమాఘ్రాపయామి.

ఓం ఉద్దీప్యస్వ జాతవేదో పఘ్నం నిరృతిం మమ ।
పశూగుశ్చ మహ్యమావహ జీవనంచ దిశోదశ॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః — దీపందర్శయామి । ధూపదీపానంతరం ఆచమనీయంసమర్పయామి.

ఓం భూర్భువస్సువః । ఓంతత్సవితు ర్వరేణ్యం ।
భర్గోదేవస్యధీమహి । ధియోయోనః ప్రచోదయాత్॥
సత్యం త్వ_ర్తేన పరిషించామి । అమృతమస్తు ।

అమృతోపస్తరణ మసి । స్వాహా । ఓం ప్రాణాయస్వాహా । ఓం అపానాయస్వాహా । ఓం వ్యానాయస్వాహా । ఓం ఉదానాయస్వాహా । ఓం సమానాయస్వాహా । ఓం బ్రహ్మణేస్వాహా॥ ఓం ఐం హ్రీం క్లీం శ్రీమహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః తాత్కాలిక నారికేళ - కదళీ - ఖర్జూర-ద్రాక్షా-పనస- కపిత్థ జంబీరాది వివిధఫల శర్కరాఖండ నైవేద్యం సమర్పయామి.

మధ్యేమధ్యే పానీయం-ఉత్తరాపోశనం-హస్తప్రక్షాళనం - పాదప్రక్షాళనం-శుద్ధాచమనీయం సమర్పయామి.

పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం ।
కర్పూరచూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః. తాంబూలం సమర్పయామి - సువర్ణపుష్ప దక్షిణాం సమర్పయామి.

అథ నీరాజనం :—

ఓం మానోహిగుంసీః జాతవేదో గామశ్వం పురుషం జగత్ ।
అభిభ్రిదగ్న ఆగహి శ్రియామా పరిపాతయ॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః - కర్పూరనీరాజనం దర్శయామి - నీరాజనానంతరం ఆచమనీయంసమర్పయామి.

మంత్రపుష్పం :—

ఓం జాతవేదసే సునవామసోమ మరాతీయతో నిదహాతివేదః ।
సనః పరుష దతిదుర్గాణి విశ్వా నావేన సింధుం దురితా త్యగ్నిః॥
తామగ్ని వర్ణాం తపసా జ్వలంతీం వైరోచనీం కర్మఫలేషు జుష్టాం ।
దుర్గాం దేవీ(గు)ం శరణమహం ప్రపద్యే సుతర సితరసే నమః॥
కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి ।
తన్నో దుర్గిః ప్రచోదయాత్॥

ఓం ఐం హ్రీ క్లీం చాముండాయైవిచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః వేదోక్త దివ్యమంత్రపుష్పం సమర్పయామి.

యానికానిచపాపాని జన్మాంతర కృతానిచ ।
తానితానిప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే॥

ఓం ఐం హ్రీం క్లీం చాముండాయైవిచ్చే శ్రీమహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ దేవతాభ్యోనమః—ఆత్మప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి.

ప్రార్థనా—

అపరాధసహస్రాణి, క్రియంతేఽహర్నిశం మయా
దాసోయమితిమాం మత్వా, క్షమస్వ పరమేశ్వరి !
ఆవాహనం నజానామి, నజానామి విసర్జనం

పూజాంచైవ నజానామి, క్షమ్యతాం పరమేశ్వరి !
మంత్రహీనం క్రియాహీనం, భక్తిహీనం సురేశ్వరి !
యత్పూజితం మయాదేవి !, పరిపూర్ణం తదస్తుమే.
అపరాధశతంకృత్వా, జగదంబేతి చోచ్చరేత్.
యాంగతిం సమవాప్నోతి, నతాం బ్రహ్మదయస్సురాః
సాపరాధోఽస్మి శరణం, ప్రాప్తస్త్వాం జగదంబికే
ఇదానీ మనుకంప్యోహం, యథేచ్ఛసి తథాకురు
అజ్ఞానాత్ విస్మృతేః భ్రాంత్యా, యన్న్యూనమధికంకృతం
తత్సర్వం క్షమ్యతాందేవి ! ప్రసీద పరమేశ్వరి !

కామేశ్వరి ! జగన్మాతః ! సచ్చిదానందవిగ్రహే !
గృహాణార్చా మిమాంప్రీత్యా, ప్రసీద పరమేశ్వరి !
గుహ్యాతిగుహ్యాం గోప్త్రీత్వం, గృహాణాస్మత్కృతంజపం
సిద్ధిర్భవతు మేదేవి ! త్వత్ప్రసాదాత్ సురేశ్వరి !

ప్రార్ధనాం సమర్పయామి.

గీత వాద్య నృత్య ఛత్రచామరాందోళన దర్పణ సర్వరాజోపచారార్థే పుష్పాక్షతాన్ సమర్పయామి,

నమస్కరోమి : అనేన యథాశక్త్యర్చనేన భగవతీ శ్రీ జగదంబా మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వతీ ప్రియతాం॥

శాక్తేభ్యోనమః సర్వోపచారార్ధే గంధాక్షతాన్ సమర్పయామి.

అథ కుమారీపూజా :—

యజమానః పూజయేచ్ఛ కన్యానాం నవకం శుభం
ద్వివర్షాద్యా దశాబ్దాంతాః కుమారీః పరిపూజయేత్.

అర్థా దేకహాయనాల్పవయస్కా వర్జ్యా । తాః ఆసనే ఉపవేశ్య ఆవాహయేత్. మంత్రేణ.

మంత్రాక్షరమయీందేవీం, మాతౄణాం రూపధారిణీం ।
నవదుర్గాత్మికాం సాక్షాత్, కన్యా మావాహయామ్యహం.
అనేనైవ మంత్రేణ నవాపి - ఆవాహయేత్.
అశక్తా యథాశక్తి ఏకామపి । అథనవానాం పూజామంత్రాః

ద్విహాయనా కుమారీసంజ్ఞకా :—

సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి స్వరూపిణి
పూజాంగృహాణ కౌమారీ! జగన్మాతః నమోస్తుతే.

త్రిహాయనాత్రిమూర్తిః :—

త్రిపురాం త్రిపురాధారాం, త్రివర్గాం జ్ఞానరూపిణీం
త్రైలోక్యవందితాం దేవీం, త్రిమూర్తిం పూజయామ్యహం.

చతుర్వర్షా కల్యాణీ :—

కళాత్మికాం కలాతీతాం, కారుణ్యహృదయాం శివాం
కల్యాణజననీం దేవీం. కల్యాణీం పూజయామ్యహం.

పంచవర్షారోహిణీ :—

అణిమాది గుణాధారాం, అకారాద్యక్షరాత్మికాం
అనంతశక్తికాం లక్ష్మీం, రోహిణీం పూజయామ్యహం.

షడ్వర్షాకాళికా :—

కామచారాం శుభాంకాంతాం, కాలచక్రస్వరూపిణీం
కామదాం కరుణోదారాం, కాళికాం పూజయామ్యహం,

సప్తవర్షా చండికా :—

చండవీరాం చండమాయాం, చండముండ ప్రభంజనీం
పూజయామి సదా దేవీం, చండికాం చండవిక్రమాం.

అష్టవర్షా శాంభవీ :—

సదానందకరీం శాంతాం, సర్వదేవ నమస్కృతాం
సర్వభూతాత్మికాం లక్ష్మీం, శాంభవీం పూజయామ్యహం.

నవహాయనాదుర్గా :—

దుర్గమే దుస్తరే కార్యే, భవదుఃఖ వినాశినీం
పూజయామి సదాభక్త్యా, దుర్గాం దుర్గార్తినాశినీం.

దశవర్షాసుభద్రా :—

సుందరీం స్వర్ణవర్ణాభాం, సుఖసౌభాగ్యదాయినీం
సుభద్రజననీం దేవీం, సుభద్రాం పూజయామ్యహం.

ఏతైర్మంత్రైః షోడశోపచారైః పంచోపచారైర్వా పూజయేత్. నూతనవస్త్రాలంకారాది దద్యాత్.

తతో బ్రాహ్మణ సువాసినీపూజాం కుర్యాత్.
హరిద్రా కుంకుమ వస్త్ర ఫల పుష్ప తాంబూలాద్యైః

పాయసబలిః—పూజాంగం :—

మూలంపఠన్ ఆవరణదేవతాసహిత శ్రీమహాకాళీ మహాలక్ష్మి మహాసరస్వతీ స్వరూపిణీ శ్రీజగదంబాయైనమః పాయసబలిం సమర్పయామి.

ఇది బలిందత్వా—అక్షతోదకం విసృజేత్.

కొందరు ఆవరణదేవతలకు ప్రత్యేకముగా పాయసబలి యిత్తురు. ఇచ్చుపక్షమున మొదటి ఆవాహనలో చెప్పిన వరుసప్రకారము 'బలింసమర్పయామి' అని పాయసము సమర్పింపవలయును. బలిప్రదాన మైనతరువాత పాదప్రక్షాళనము చేసికొని ఆచమించి పుస్తకపూజ—పారాయణము ప్రారంభించుట శిష్టాచారము.

ఇతి పూజావిధిః.—కూష్మాండాది బలియస్తు హోమాంగా ఏవ.

దుర్గాసప్తశతి పారాయణ క్రమము.

ఓం అంగుళీయకరత్నాని, సమస్తా స్వంగుళీషుచ
విశ్వకర్మా దదౌ తస్యై, పరశుం చాతినిర్మలం 27.

ఓం అస్త్రాణ్యనేకరూపాణి, తథాఽభేద్యంచ దంశనం
అమ్లానపంకజాం మాలాం. శిరస్యురసి చాపరాం. 28.

ఓం అదదత్ జలధిః తస్యై, పంకజం చాతిశోభనం
హిమవాన్ వాహనంసింహం, రత్నాని వివిధానిచ. 29.

ఓం దదా వశూన్యం సురయా, పానపాత్రం ధనాధిపః
శేషశ్చ సర్వ నాగేశో, మహామణి విభూషితం. 30

ఓం నాగహారం దదౌతస్యై, ధత్తేయః పృధివీమిమాం
అన్యైరపి సురైర్దేవీ, భూషణై రాయుధైః తథా. 31.

ఓం సమ్మానితా ననాదోచ్చైః, సాట్టహాసం ముహుర్ముహుః
తస్యా నాదేన ఘోరేణ, కృత్స్నమాపూరితం నభః. 32.

ఓం అమాయతాతి మహతా, ప్రతిశబ్దో మహానభూత్
చుక్షుభుః సకలా లోకాః, సముద్రాశ్చ చకంపిరే. 33.

ఓం చచాల వసుధా చేలుః, సకలాశ్చ మహీధరాః
జయేతి చ ముదా దేవాః, తామూచుః సింహవాహినీం. 34,

ఓం తుష్టువుః మునయశ్చైనాం, భక్తినమ్రాత్మమూర్తయః
దృష్ట్వా సమస్తం సంక్షుబ్ధం, త్రైలోక్య మమరారయః. 35.

ఓం సన్నద్ధాఖిల సైన్యాస్తే, సముత్తస్థుః ఉదాయుధాః
ఆః కిమేత దితిక్రోధా. దాభాష్య మహిషాసురః. 36.

ఓం అభ్యధావత తంశబ్దం, అశేషై రసురైః వృతః
స దదర్శ తతో దేవీం, వ్యాప్త లోకత్రయాం త్విషా. 37.

27. విశ్వకర్మ (దేవశిల్పి) తళతళమెఱయు గండ్రగొడ్డలియు.

28. పలురకములైన అస్త్రములను, అభేద్యకవచము నిచ్చెను.

29. సముద్రుడు ఆమెతలలోముడుచుటకు, మెడలోవేసికొనుటకు తామర పూవుహారములు ఇచ్చెను. హిమవంతుడు వాహనసింహము వివిధరత్న ముల నొసగెను.

30. కుబేరుడు మధువు తరుగకుండు పానపాత్రమును, భూమినిభరించు శేషుఁడు గొప్ప మణులతోచెక్కిన నాగహారము నిచ్చెను.

31. ఇతర దేవతలతోకూడ నగలతో ఆయుధములతో.

32. సమ్మానింపబడిన ఆ దేవి గట్టిగా నట్టహాసము చేసెను. ఆ శబ్దముతో ఆకసమంతయు నింపఁబడెను.

33. ఆ గొప్పశబ్దమునకు ప్రతిధ్వని మరియు గొప్పగా కలిగెను. దానితో లోకములు క్షోభించెను. సముద్రములు కంపించెను.

34. భూమి గడగడలాడెను. కొండలు కదలెను. ఆ సింహవాహనకు దేవతలు జయము పలికిరి.

35. మునులు భక్తినమ్రులై స్తుతించిరి. రాక్షసులు ఆ సంక్షోభమును చూచి.

36. సైన్యమంతటిని సిద్ధపఱచి ఆయుధములెత్తి నిలిచిరి. మహిషుడు 'ఆఁ-ఇదియే' మని కోపముతో పలికి.

37. రాక్షసులతోకూడ ఆ ధ్వనివైపు పరుగెత్తెను. ముల్లోకములను తన కాంతితో వ్యాపింపఁజేసి.

ఓం పాదాక్రాంత్యా నతభువం, కిరీటోల్లిఖితాంబరాం
క్షోభితాశేష పాతాళాం, ధనుర్జ్యానిస్వనేన తాం. 38.

ఓం దిశోభుజసహస్రేణ, సమంతాత్ వ్యాప్యసంస్థితాం
తతః ప్రవవృతే యుద్ధం. తయా దేవ్యా సురద్విషాం, 39

ఓం శస్త్రాస్త్రైః బహుధా ముక్తైః. ఆదీపిత దిగంతరం
మహిషాసుర సేనానీః, చిక్షురాఖ్యో మహాసురః. 40.

ఓం యుయుధే చామరశ్చాన్యైః, చతురంగబలాన్వితః
రథానా మయుతైః షడ్భిః, ఉదగ్రాఖ్యో మహాసురః 41.

ఓం అయుధ్యతా యుతానాంచ, సహస్రేణ మహాహనుః
పంచాశద్భిశ్చ నియుతైః, అసిలోమా మహాసురః. 42.

ఓం అయుతానాం శతైః షడ్భిః, బాష్కలో యుయుధే రణే
గజవాజి సహస్రౌఘైః, అనేకైః పరివారితః. 43.

ఓం వృతో రథానాం కోట్యాచ, యుద్ధే తస్మిన్ అయుధ్యత
బిడాలాఖ్యోఽయుతానాంచ, పంచాశద్భిః రథాయుతైః 44.

ఓం యుయుధే సంయుగే తత్ర, రథానాం పరివారితః
అన్యేచ తత్రాయుతశో. రథనాగ హయైః వృతాః. 45.

ఓం యయుధుః సంయుగే దేవ్యా, సహ తత్ర మహాసురాః
కోటికోటిసహస్రైస్తు, రథానాం దంతినాం తథా. 46.

ఓం హయానాంచ వృతో యుద్ధే, తత్రాభూత్ మహిషాసురః
తోమరైః భిందిపాలైశ్చ, శక్తిభిః ముసలైః తథా, 47.

ఓం యుయుధుః సంయుగేదేవ్యా, ఖడ్గైః పరశుపట్టిసైః
కేచిచ్చ చిక్షిపుః శక్తీః, కేచిత్ పాశాన్ తథాపరే. 48.

38. కాలిత్రొక్కుడులతో భూమిక్రుంగఁగా, కిరీటము ఆకసమున కొరసి కొనగా ధనుష్టంకారముతో పాతాళలోకమునుకూడ కలతపెట్టి.

39. వేలకొలది భుజములతో అంతటిని వ్యాపించియున్న దేవిని మహిషుడు చూచెను. అంత నా దేవికి రాక్షసులకు యుద్ధము జరిగెను.

40. మహిషుని సేనానాయకుడు చిక్షురుడనువాడు మిక్కుటముగా ప్రయోగించిన శస్త్రాస్త్రములతో దిగంతములు వెలుగునట్లును.

41. చామరుడనువాడు చతురంగ బలములతోడను, ఉదగ్రుడు అరువది వేల రథములతోడను,

42. మహాహను వనువాడు కోటి రథములతోను, అసిలోముడు అయిదు కోట్ల రథములతోను,

43. బాష్కలుడు ఆరుకోట్ల రథములతోడను, అనేకములైన ఏనుగులు, గుఱ్ఱములు, సైనికుల తోడను,

44. (ఉగ్రదర్శనుఁడు) కోటి రథములతోను, బిడాలుఁడు అయిదునూర్ల కోట్ల రథములతోను,

45. ఇతర రాక్షసులుకూడ వేలకువేలు రథములు, ఏనుగులతో కూడికొని.

46. దేవితోకూడ యుద్ధము చేసిరి.

47. మహిషాసురుడు కోటికోటివేల రథములతో గుఱ్ఱములతో ఏనుగులతో కూడి దేవి నెదిరించెను.

48. రాక్షస సమూహమంతయు తోమరములు, భిందిపాలములు, శక్తులు, ముసలములు, ఖడ్గములు పట్టిసములు.

ఓం దేవీం ఖడ్గప్రహారైస్తు, తేతాం హంతుం ప్రచక్రముః
సాపి దేవీ తతస్తాని, శస్త్రాణ్యస్త్రాణి చండికా. 49.

ఓం లీలయైవ ప్రచిచ్ఛేద, నిజశస్త్రాస్త్ర వర్షిణీ
అనాయస్తాననా దేవీ, స్తూయమానా సురర్షిభిః. 50.

ఓం ముమోచాసుర దేహేషు, శస్త్రాణ్యస్త్రాణి చేశ్వరీ
సోపి క్రుద్ధో ధుతసటో, దేవ్యాః వాహన కేసరీ. 51.

ఓం చచారాసుర సైన్యేషు, వనేష్వివహుతాశనః
నిశ్వాసాన్ ముముచే యాంశ్చ, యుధ్యమానా రణేంఽబికా. 52.

ఓం త ఏవ సద్యః సంభూతాః, గణాః శతసహస్రశః
యుయుధుస్తే పరశుభిః, భిందిపాలాసి పట్టిసైః. 53.

ఓం నాశయంతోఽసురగణాన్, దేవీశక్త్యుపబృంహితాః
అవాదయంత పటహాన్, గణాః శంఖాన్ తథాపరే. 54.

ఓం మృదంగాంశ్చ తథైవాన్యే. తస్మిన్ యుద్ధమహోత్సవే
తతో దేవీ త్రిశూలేన, గదయా శక్తివృష్టిభిః. 55.

ఓం ఖడ్గాదిభిశ్చ శతశో, నిజఘాన మహాసురాన్
పాతయామాస చైవాన్యాన్, ఘంటాస్వన విమోహితాన్. 56.

ఓం అసురాన్ భువి పాశేన, బధ్వా చాన్యా నకర్షయత్
కేచిత్ ద్విధా కృతాః తీక్ష్ణైః, ఖడ్గపాతైః తథాపరే. 57.

ఓం విపోథితా నిపాతేన, గదయా భువి శేరతే
వేముశ్చ కేచిత్ రుధిరం, ముసలేన భృశంహతాః. 58.

ఓం కేచిత్ నిపతితా భూమౌ, భిన్నాః శూలేనవక్షసి
నిరంతర శరౌఘేణ, కృతాః కేచిద్రణాజిరే. 59.

49. అను వివిధాయుధములతో దేవిని చంపఁబూనిరి. దేవియు వారు ప్రయోగించిన శస్త్రాస్త్రములనెల్ల.

50. తన శస్త్రాస్త్రములతో ఖండించివైచెను. ఆయాసము నొందని దేవిని దేవతలు. మునులు సంస్తుతించిరి.

51. చండిక వారికి తగులునట్లు శస్త్రాస్త్రములు ప్రయోగించెను. దేవి యొక్క వాహనసింహము కోపముతో కేసరములునిక్కించి.

52. రాక్షససైన్యమునందు అడవిలో కారుచిచ్చువలె సంచరించెను. దేవి యుద్ధముచేయుచు విడిచిన ఊర్పులనుండి.

53. నూర్లు వేలసంఖ్యలతో గణములు (సైన్యము) పుట్టెను. ఆ గణములు పరుశుభిందిపాలపట్టసాది ఆయుధములతో.

54. రాక్షసుల సమూహములను నాశము చేయుచు దేవియొక్కశక్తితో బలపడి తప్పెట్లువాయించి శంఖములూదిరి.

55. ఆ యుద్ధమహోత్సవమునందు మృదంగములు మ్రోయించిరి. అంత దేవి శూలము శక్తి మొదలగు ఆయుధముల వర్షము కురియించెను.

56. ఖడ్గము మొదలగువానితో అసురులను నూర్లకొలది చంపెను. కొంద రను ఘంటానాదముతో వివశుల గావించెను.

57. కొందరిని పాశములతో కట్టి నేల పడవీడ్చెను. కొందరు కటారి వ్రేటులతో రెండుతుండెములుగా చేయబడిరి.

58. గదమోదులతో నేల కొరగిరి. కొందరు ఆమె రోకటిపోటులతో నెత్తురులు క్రక్కిరి.

59. కొందరు త్రిశూలముతో రొమ్మున గ్రుచ్చబడి పడిపోయిరి. బాణ వర్షములలో మునిగిపోయిరి.

ఓం సేనానుకారిణః ప్రాణా-, ముముచుః త్రిదశార్దనాః
కేషాంచిత్ బాహవః ఛిన్నాః, ఛిన్నగ్రీవా స్తథాఽపరే. 60.

ఓం శిరాంసి పేతు రన్యేషాం, అన్యే మధ్యే విదారితాః
విచ్ఛిన్నజంఘా స్త్వపరే, పేతు రుర్వ్యాం మహాసురాః. 61.

ఓం ఏకబాహ్వక్షి చరణాః, కేచిత్ దేవ్యాద్విధాకృతాః
ఛిన్నేఽపి చాన్యే శిరసి, పతితాః పునరుత్థితాః. 62.

ఓం కబంధా యుయుధుర్దేవ్యా, గృహీత పరమాయుధాః
ననృతు శ్చాపరే తత్ర, యుద్ధే తూర్య లయాశ్రితాః 63.

ఓం కబంధాః ఛిన్నశిరసః, ఖడ్గశక్తి ఋష్టిపాణయః
తిష్ఠ తిష్ఠేతి భాషంతో, దేవీమన్యే మహాసురాః. 64.

ఓం పాతితైః రథనాగాశ్వైః, అసురైశ్చ వసుంధరా
అగమ్యా సా భవ త్తత్ర, యత్రాభూత్ సమహారణః. 65.

ఓం శోణితౌఘా మహానద్యః, సద్యః తత్ర ప్రసుస్రువుః
మధ్యేచాసురసైన్యస్య, వారణాసుర వాజినాం. 66.

ఓం క్షణేన తన్మహాసైన్యం, అసురాణాం తథాంబికా
నిన్యేక్షయం యథావహ్నిః, తృణదారుమహాచయం. 67.

ఓం సచ సింహో మహానాదం, ఉత్సృజన్ ధుతకేసరః
శరీరేభ్యోఽ మరారీణాం, అసూనివ విచిన్వతి. 68.

ఓం దేవ్యాగణైశ్చ తై స్తత్ర, కృతంయుద్ధం తథాసురైః
యథైషాం తుష్టువుర్దేవాః, పుష్పవృష్టిముచోదివి. 69.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
మహిషాసురసైన్య వధోనామ ద్వితీయోఽధ్యాయః

ఉవాచ మంత్రః 1. ఏవం 69.
శ్లోకమంత్రాః 68. ఏవమాదితః = 173.

60. సేనలకు ముందు నడచువారు ప్రాణములు కోల్పోయిరి. కొందరి బాహువులు, కంఠములు తెగిపోయెను.

60. కొందరి తలలు, కొందరి నడుములు నరకబడెను. పిక్కలు విరిగి మహాసురులు కొందరు నేలకూలిరి.

62. కొందరు ఒక బాహువు, ఒక కన్ను, ఒక కాలు నిలువుకు నరకబడిరి. కొందరు తలలుతెగి పుడమిపై పడియు మరల లేచిరి.

63. కొన్ని మొండెములు ఆయుధములుధరించి లేచి దేవితో యుద్ధము చేసెను. కొందరు వాద్యముల లయననుసరించి నృత్యముచేసిరి.

64. కొన్ని మొండెములే కత్తులు చేతఁబట్టి దేవితో నిలు నిలుమని కేకలు వేసెను.

65. ఆ యుద్ధభూమి తెగి విరిగి చెడి పడిన చతురంగబలములతో నడుగు పెట్టుటకు వీలులేకుండెను.

66. అసురసేనలోని ఏనుగుల గుఱ్ఱముల రక్కసుల నెత్తురులు మహా నదులై ప్రవహించెను.

67. క్షణములో నాదేవి రాక్షససైన్యము నంతటిని అగ్ని కలపను చెత్తను కాల్చునట్లు నాశము చేసెను.

68. దేవియొక్క వాహనసింహము జూలువిదిలించి గర్జించుచు దానవుల శరీరములందు ప్రాణములను వెదకునట్లు సంచరించెను.

69. అచట దేవగణములు రాక్షసులతో యుద్ధముచేయుటచూచి దేవతలు సంతోషించి పుష్పవర్షము కురియించిరి.

ద్వితీయాధ్యాయము.

తృతీయోఽధ్యాయః

ఓం నమశ్చండికాయై.

ఓం ఋషి రువాచ :— 1.

ఓం నిహన్యమానం తత్సైన్యం, అవలోక్య మహాసురః
సేనానీః చిక్షురః కోపాత్, యయౌయోద్ధు మథాంబికాం. 2.

ఓం సదేవీం శరవర్షేణ, వవర్ష సమరేఽసురః
యథా మేరుగిరేః శృంగం, తోయవర్షేణ తోయదః. 3.

ఓం తస్య చ్ఛిత్వా తతోదేవీ, లీలయైవ శరోత్కరాన్
జఘాన తురగాన్ బాణైః, యంతారం చైవ వాజినాం. 4.

ఓం చిచ్ఛేద చ ధనుః సద్యో, ధ్వజం చాతిసముచ్ఛ్రితం
వివ్యాధ చైవ గాత్రేషు, ఛిన్నధన్వాన మాశుగైః. 5.

ఓం సచ్ఛిన్న ధన్వా విరథో, హతాశ్వో హతసారథిః
అభ్యధావత తాం దేవీం, ఖడ్గచర్మ ధరోఽసురః. 6.

ఓం సింహ మాహత్య ఖడ్గేన. తీక్ష్ణధారేణ మూర్ధని
ఆజఘాన భుజే సవ్యే, దేవీ మప్యతి వేగవాన్. 7.

ఓం తస్యాః ఖడ్గో భుజంప్రాప్య, పఫాల నృపనందన
తతో జగ్రాహ శూలం స, కోపా దరుణలోచనః 8.

ఓం చిక్షేపచ తతస్తత్తు, భద్రకాళ్యాం మహాసురః
జాజ్వల్యమానం తేజోభిః, రవిబింబ మివాంబరాత్. 9.

ఓం దృష్ట్వా తదాపతచ్ఛూలం, దేవీశూల మముంచత
తేన తత్ శతధా నీతం, శూలం సచ మహాసురః. 10.

తృతీయాధ్యాయము.

1. ఋషి యిట్లనెను.

2. మహిషుని సేనానాయకుడు చిక్షురుడు చంపబడుచున్న తన సైన్యమును చూచి కోపముతో దేవితో యుద్ధమునకై వెడలెను.

3. వాడు మేరుపర్వతముపై మేఘములు వర్షించునట్లు దేవిపై బాణ వర్షము కురియించెను.

4. దేవి వాని బాణములను విలాసముగా ఖండించి వాని గుఱ్ఱములను సారథిని బాణములతో కొట్టెను.

5. వాని విల్లువిరిచి, ఎత్తైన వాని టెక్కెమును తుక్కుచేసెను. వాని యొడలినిండ ములుకులు కూరెను.

6. వాడు ధనువును, రథసారథులను గోల్పోయి, కత్తికేడెము ధరించి దేవిపై కురికెను.

7. సింహముతలపై ఖడ్గముతో గొట్టి. మహావేగముతో దేవియొక్క ఎడమభుజముపై కొట్టెను.

8. దేవి భుజమునుదాకి వానిఖడ్గమే ముక్కలయ్యెను. అంత చిక్షురుడు కోపమున కనులెఱ్ఱచేసి

9. శూలమునెత్తి భద్రకాళిపై విసరెను. అది ఆకాశమునుండి మండుచు వచ్చు సూర్యబింబమువలె దేవిపైకి వచ్చుచుండెను.

10. దేవియు మీదబడవచ్చు వానిశూలముపై తనశూలమును విడిచెను. దానితో వానిశూలము నూరుముక్కలయ్యెను. వాడును చచ్చెను.

ఓం హతే తస్మిన్ మహావీర్యే, మహిషస్య చమూపతౌ
ఆజగామ గజారూఢః, చామరః త్రిదశార్దనః. 11.

ఓం సోపి శక్తిం ముమోచాథ, దేవ్యా స్తామంబికాద్రుతం
హుంకారాభిహతాంభూమౌ, పాతయామాస నిష్ప్రభాం. 12.

ఓం భగ్నాం శక్తిం నిపతితాం, దృష్ట్వా క్రోధసమన్వితః
చిక్షేప చామర శ్శూలం, బాణైః తదపి సాఽచ్ఛినత్. 13.

ఓం తత స్సింహస్సముత్పత్య, గజకుంభాంతరే స్థితః
బాహుయుద్ధేన యుయుధే, తేనోచ్చైః త్రిదశారిణా. 14.

ఓం యుధ్యమానౌ తతస్తౌతు, తస్మాన్నాగా న్మహీంగతౌ
యుయుధాతేఽతి సంరబ్ధౌ, ప్రహారై రతిదారుణైః. 15.

ఓం తతో వేగాత్ సముత్పత్య, నిపత్యచ మృగారిణా
కరప్రహారేణ శిరః, చామరస్య పృథక్కృతం. 16.

ఓం ఉదగ్రశ్చ రణే దేవ్యా, శిలావృక్షాదిభి ర్హతః
దంతముష్టితలై శ్చైవ, కరాళశ్చ నిపాతితః. 17.

ఓం దేవీ క్రుద్ధాగదాపాతైః, చూర్ణయామాస చోద్ధతం
బాష్కలం భిందిపాలేన. బాణై స్తామ్రం తథాంధకం. 18.

ఓం ఉగ్రాస్య ముగ్రవీర్యంచ, తథైవ చ మహాహనుం
త్రిణేత్రాచ త్రిశూలేన, జఘాన పరమేశ్వరీ. 19.

ఓం బిడాలస్యాసినా కాయాత్, పాతయామాస వై శిరః
దుర్ధరం దుర్ముఖం చోభౌ, శరై ర్నిన్యేయమక్షయం. 20.

ఓం ఏవం సంక్షీయమాణేతు. స్వసైన్యే మహిషాసురః
మాహిషేణ స్వరూపేణ, త్రాసయామాస తాన్ గణాన్. 21.

11. చిక్షురుడు చావగా చామరుడు ఏనుగునెక్కి దేవితో పోరవచ్చెను.

12. వాడు శక్త్యాయుధమును దేవిపై వైవగా దేవి తన హుంకారము తోనే దానికాంతిని హరించి భూమిపై పడగొట్టెను.

13. చామరుఁడు శక్తి చెడిపోవుటచూచి క్రోధముతో శూలము విసరెను. దేవి దానిని బాణముతో విరిచెను.

14. అపుడు సింహము చామరుని యేనుగు కుంభస్థలముపై కెగిరి, వానితో బాహుయుద్ధము చేసెను.

15. వారిరువురు యుద్ధముచేయుచునే ఏనుగుమీదినుండి నేలకురికి భీకర ముగా తన్నుకొని పోరిరి.

16. అపుడు సింహము మహావేగముతో పైకెగిరి వానిపైబడి పంజాతో కొట్టి వానితల త్రుంచివైచెను.

17. దేవి రాలతో చెట్లతో కొట్టి ఉదగ్రుని చంపెను. దంతపుపిడిగల చుర కత్తితోడి పిడికిటి యొదుపులతో కరాళుని హతమార్చెను.

18. గదతోడి దెబ్బలతో ఉద్ధతుని పిండిపిండి యొనర్చెను. బాష్కలుని భిందిపాలముతోను, అంధకుని, తామ్రుని బాణములతోను,

19. ఉగ్రాస్యుడు, ఉగ్రవీర్యుడు, మహాహనువు అనువారలను త్రిశూలము తోను చంపెను.

20. బిడాలుని శరీరమునుండి కత్తితో తలను పడనరికెను. దుర్ధరుని దుర్ముఖుని బాణములతో యమునింటికంపెను.

21. మహిషాసురుడు తన బలమిట్లు క్షీణించుచుండగా దున్నరూపముతో ఆ గణములను బెదరించెను.

ఓం కాంశ్చి త్తుండప్రహారేణ, ఖురక్షేపై స్తథాపరాన్
లాంగూలతాడితాన్ చాన్యాన్, శృంగాభ్యాంచ విదారితాన్. 22.

ఓం వేగేన కాంశ్చి దపరాన్, నాదేన భ్రమణేన చ
నిశ్వాసపవనే నాన్యాన్, పాతయామాస భూతలే. 23.

ఓం నిపాత్య ప్రమథానీకం, అభ్యధావత సోఽసురః
సింహం హంతుం మహాదేవ్యాః, కోపం చక్రే తతోంబికా. 24.

ఓం సోపికోపా న్మహావీర్యః, ఖురక్షుణ్ణ మహీతలః
శృంగాభ్యాం పర్వతానుచ్చాన్, చిక్షేపచ ననాదచ. 25.

ఓం వేగభ్రమణ విక్షుణ్ణా, మహీ తస్య వ్యశీర్యత
లాంగూలే నాహతశ్చాబ్ధిః, ప్లావయామాస సర్వతః. 26.

ఓం ధుతశృంగ విభిన్నాశ్చ, ఖండం ఖండం యయుర్ఘనాః
శ్వాసానిలా స్తాః శతశో, నిపేతుః నభసోఽచలాః. 27.

ఓం ఇతి క్రోధ సమాధ్మాత, మాపతంతం మహాసురం
దృష్ట్వా సా చండికా కోపం, తద్వధాయ తదాకరోత్. 28.

ఓం సాక్షిప్త్వా తస్యవై పాశం, తం బబంధ మహాసురం
తత్యాజ మాహిషం రూపం, సోపిబద్ధో మహామృధే. 29.

ఓం తత స్సింహోఽభవ త్సద్యో, యావత్తస్యాంబికా శిరః
ఛినత్తి తావత్పురుషః, ఖడ్గపాణి రదృశ్యత. 30.

తత ఏవాశు పురుషం, దేవీ చిచ్ఛేద సాయకైః
తం ఖడ్గచర్మణా సార్ధం, తతస్సోభూ న్మహాగజః. 31.

ఓం కరేణ చ మహాసింహం, తం చకర్ష జగర్జ చ
కర్షతస్తు కరందేవీ, ఖడ్గేన నిరకృంతత. 32.

22. కొందరిని ముష్టితోకొట్టి, మరికొందరిని గిట్టలతోమెట్టి, తోకతోచుట్టి కొమ్ము (కోర) లతో గ్రుమ్మి,

23. వేగముతో కొందరిని, ఘుర్ఘురధ్వనితో, సుడితిరుగుడులతో, నిశ్శ్వాస వాయువులతో మరికొందరిని నేలఁబడఁగొట్టెను.

24. ఇట్లు దేవీసేనాగణములఁగూల్చి, దేవియొక్క సింహమును చంపఁ బూని పరుగెత్తెను. దేవి మిక్కిలి రోషము వహించెను.

25. మహావీర్యుడగు వాడుకూడ కోపముతో గిట్టలతోఁధట్టించి భూమినిదుమ్ము లేపెను. కోఁరకొమ్ములతో నెత్తైనకొండశిఖరములను వ్రాల్చి అర్చెను.

26. దాని తిరుగుడు వేగముతో భూమి శిథిలమయ్యెను. తోక తాకుడులతో సముద్రమెల్లెడల తడిపెను.

27. దాని కోరపొడుపులకు మేఘములు చిందరవందరయ్యెను. దాని నిట్టూర్పులకు కొండలు దండిగా విరిగిపడెను.

28. ఇట్లు కోపావేశముతో తనపై పడవచ్చువానిని దేవిచూచి చంపుటకై కినుక వహించెను.

29. దేవి వానిపైకి పాశమునువైచి గట్టిగా కట్టివైవగా, వెంటనే వాడు దున్నరూపమును విడిచెను.

30. చిటుకులో వాడు సింహమయ్యెను. అంబిక కత్తినెత్తి దానికుత్తుక కత్తిరించునంతలో వాడు ఖడ్గముదాల్చిన పురుషుఁడుగా మారెను.

31. ఆ పురుషు నాదేవి తటుకున బాణములతో కొట్టెను. వాఁడంత కత్తి కేడెములతోకూడ ఏనుగుగా నయ్యెను.

32. ఆ యేనుగు తొండముతో సింహమునులాగి ఘీంకరించెను. దేవి దాని తుండము నపుడే ఖండించెను.

ఓం తతో మహాసురోభూయో, మాహిషం వపు రాస్థితః
తథైవ క్షోభయామాస, త్రైలోక్యం సచరాచరం. 33.
ఓం తతః క్రుద్ధా జగన్మాతా, చండికా పాన ముత్తమం
పపౌ పునః పునశ్చైవ, జహా సారుణలోచనా. 24.
ఓం ననర్ద చాసుర స్సోపి, బలవీర్య మదోద్ధతః
విషాణాభ్యాంచ చిక్షేప, చండికాం ప్రతిభూధరాన్. 35.
ఓం సాచ తాన్ ప్రహితాన్ తేన, చూర్ణయంతీ శరోత్కరైః
ఉవాచ తం మదోద్ధూత, ముఖరాగా కులాక్షరం. 36.

ఓం దేవ్యువాచ :— 37.

ఓం గర్జ గర్జ క్షణంమూఢ !, మధు యావత్పిబామ్యహం
మయా త్వయి హతేఽత్రైవ, గర్జిష్యం త్యాశుదేవతాః. 38.

ఓం ఋషి రువాచ. 39.

ఓం ఏవ ముక్త్వా సముత్పత్య, సాఽరూఢాతం మహాసురం
పాదే నాక్రమ్య కంఠేచ, శూలేనై వ మతాడయత్. 40.
ఓం తత స్సోపి పదాక్రాంతః, తయా నిజముఖా త్తతః
అర్ధనిష్క్రాంత ఏవాసీత్, దేవ్యా వీర్యేణ సంవృతః 41.
ఓం అర్ధనిష్క్రాంత ఏవాసౌ, యుధ్యమానో మహాసురః
తయా మహాసినా దేవ్యా, శిరః ఛిత్వా నిపాతితః. 42.
ఓం తతో హాహాకృతం సర్వం, దైత్యసైన్యం ననాశ తత్
ప్రహర్షం చ పరం జగ్ముః, సకలా దేవతాగణాః. 43.
ఓం తుష్టువు స్తాం సురాదేవీం, సహదివ్యైః మహర్షిభిః
జగు ర్గంధర్వపతయో, ననృతు శ్చాప్సరోగణాః. 44.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
మహిషాసుర వధోనామ తృతీయోధ్యాయః

ఉవాచ మంత్రాః 3. ఏవం 44.
శ్లోకమంత్రాః 41, ఏవమాదితః 217.

33. వాడంత మరల మహిషమై ముల్లోకములను క్షోభింపఁజేసెను.

34. అంత జగన్మాత మిక్కిలికోపించి ఉత్తమంపు పానము సేవించి జేగురు కన్నులతో వికటముగా నవ్వెను.

35. మహిషుడును బలవీర్యములతో మదించి వెకిలిగానవ్వి, గిట్టలతో కొండలను చండిపై దొరలించెను.

36. ఆమెయు వాడురువ్విన కొండలను బాణములతో పిండియొనర్చి, పానంపుమదముతో తొడిబడునుడులతో వాని కిట్లనియె.

37. దేవి యిట్లనెను.

38. ఓరీ మూర్ఖా ! వాగువదరు నీ వాగుడింక క్షణము నేనీమధువు నానునంత సేపేలే. ఆపై త్వరలో నేను నిన్నుచంపగా దేవతలుకేరింతలాడుదురులే.

39. ఋషి యిట్లనెను.

40. దేవి ఇట్లుపలికి చెంగున వానిపై కెగిరి, కాలిక్రింద పడవైచి తొక్కి శూలము గొంతులో క్రుచ్చెను.

41. మహిషుడు దేవి కాలిక్రిందబడి, ఆమె వీర్యముతోనణగి, తనముఖము నుండి సగము బయటికి నిక్కెను.

42. ఆ నిక్కిన సగము శరీరముతోనే యుద్ధమునకుబూనగా దేవి కత్తితో వానితల నరికెను.

43. అంత రాక్షససైన్యమంతయు హాహాకారములు చేయుచు అక్కడనే పడిచచ్చెను. దేవతాగణములన్నియు మిక్కిలి సంతోషమునొందెను.

44. దేవతలు మహర్షులతోకూడ ఆ దేవిని స్తుతించిరి. గంధర్వులుపాడిరి. అచ్చర లాడిరి.

ఇది తృతీయాధ్యాయము.

చతుర్థోఽధ్యాయః

ఓం ఋషి రువాచ :— 1.

ఓం శక్రాదయ స్సురగణా నిహతేఽతివీర్యే
తస్మిన్ దురాత్మని సురారిబలేచ దేవ్యా
తాం తుష్టువుః ప్రణతినమ్ర శిరోధరాంసా
వాగ్భిః ప్రహర్ష పులకోద్గమచారుదేహాః. 2.

ఓం దేవ్యా యయా తత మిదంజగ దాత్మశక్త్యా
నిశ్శేషదేవగణశక్తి సమూహమూర్త్యా
తా మంబికా మఖిలదేవ మహర్షిపూజ్యాం
భక్త్యా నతాఃస్మ విదధాతు శుభాని సా నః 3.

ఓం యస్యాః ప్రభావ మతులం భగవా ననంతో
బ్రహ్మా హరశ్చ నహివక్తు మలం బలంచ
సా చండికాఽఖిల జగత్పరిపాలనాయ
నాశాయ చా శుభభయస్య మతిం కరోతు. 4.

ఓం యా శ్రీః స్వయం సుకృతినాం భవనేషు, అలక్ష్మీః
పాపాత్మనాం, కృతధియాం హృదయేషు బుద్ధిః,
శ్రద్ధా సతాం, కులజనప్రభవస్య లజ్జా,
తాం త్వాం నతాఃస్మ, పరిపాలయ దేవి ! విశ్వం. 5.

ఓం కిం వర్ణయామ ? తవరూప మచింత్యమేతత్
కిం చాతివీర్య మసురక్షయకారి భూరి
కిం చాహవేషు చరితాని తవాద్భుతాని
సర్వేషు దే వ్యసురదేవగణాదికేషు. 6.

చతుర్థాధ్యాయము

1. ఋషి యిట్లనెను.

2. మిక్కిలి దుష్టుడు అతివీర్యుడు నగు మహిషాసురుని, వానిసైన్యమును దేవి చంపగా, ఇంద్రుడు మొదలగు దేవతలు వినయముతో తలలు మూపులువంచి సంతసముతో గగుర్పొడిచిన దేహములతో ఆ దేవిని ఇట్లు స్తుతించిరి.

3. సకలదేవతలయొక్క శక్తిసమూహముతో రూపొందిన ఏ దేవి ఆత్మ శక్తితో నీ జగమంతయు నిండియున్నదో, ఏ దేవి సర్వదేవతలకు మహర్షులకు పూజింపఁదగినదో, ఆ అంబికను మేము భక్తితో నమస్కరించెదము. ఆమె శుభముల ననుగ్రహించుగాక.

4. ఏ దేవియొక్క సాటిలేని ప్రభావమును, బలమును చెప్పుటకు విష్ణువు, బ్రహ్మయు. శివుడుకూడ సమర్థులుకారో, ఆ చండిక అఖిలజగమును పాలించుటకును, అశుభములవలని భయమును పోగొట్టుటకును మదిని తలచుగాక.

5. ఏదేవి పుణ్యవంతులయిండ్లలో సాక్షాత్తు లక్ష్మిగను, పాపాత్ములఇండ్ల యందు అలక్ష్మిగను, తెలివిగలవారిహృదయమందు బుద్ధిగను, మంచి వారియెడల శ్రద్ధగను, సత్కులసంభవులయందు లజ్జగను వెలయుచుండునో అట్టిదేవివైననీకు మ్రొక్కెదము. ప్రపంచమునురక్షింపుము.

6. ఓ దేవీ! నీ రూపము సమస్త దేవతలు, రాక్షసులు కూడ ఊహించుటకే వీలుకానిది. నీయొక్క అతివీర్యము రాక్షససంహార మొనరించునది. నీచరిత్ర యుద్ధములందు ఆశ్చర్యము కలిగించునది. ఇక మే మేమని వర్ణింపఁగలము?

ఓం హేతు స్సమస్తజగతాం త్రిగుణాపి దోషైః
న జ్ఞాయసే హరిహరాదిభి ర ప్యపారా
సర్వాశ్రియాఖిల మిదం జగదంశభూతం
అవ్యాకృతాహి పరమా ప్రికృతి స్త్వమాద్యా. 7.

ఓం యస్యాః సమస్త సురతా సముదీరణేన
తృప్తిం ప్రయాంతి సకలేషు మఖేషు దేవి!
స్వాహాసి వై పితృగణస్య చ తృప్తిహేతుః
ఉచ్చార్యసే త్వ మతఏవ జనైః స్వధాచ. 8.


ఓం యా ముక్తిహేతు రవిచింత్యమహావ్రతా త్వం
అభ్యస్యసే సునియతేంద్రియ తత్వసారైః
మోక్షార్థిభి ర్మునిభి రస్తసమస్తదోషైః
విద్యా సి సా భగవతీ పరమా హి దేవీ. 9.

ఓం శబ్దాత్మికా సువిమలర్గ్యజుషాం నిధానం
ఉద్గీథరమ్యపదపారవతాంచ సామ్నాం
దేవి త్రయీ భగవతీ భవభావనాయ
వార్తాసి సర్వజగతాం పరమార్తి హంత్రీ. 10.

ఓం మేధాసి దేవి! విదితాఖిలశాస్త్రసారా
దుర్గాసి దుర్గభవసాగరనౌ రసంగా
శ్రీః కైటభారి హృదయైకకృతాధివాసా
గౌరీ త్వమేవ శశిమౌళి కృతప్రితిష్ఠా. 11.

ఓం ఈషత్సహాస మమలం పరిపూర్ణచంద్రి
బింబానుకారి కనకోత్తమ కాంతికాంతం
అత్యద్భుతం ప్రిహృత మాత్తరుషా తథాపి
వక్త్రిం విలోక్య సహసా మహిషాసురేణ. 12.

శౌర్య యంత్రమ్



రహస్యోక్త యంత్రమ్


గౌర్యైసహ రుద్రాయనమః ౭	స్వరయాసహ విరించయేనమః ౮	లక్ష్మ్యైసహ హృషీకేశాయనమః ౯
ఓం ఐం మహాకాళ్యైనమః ౧	ఓం హ్రీం మహాలక్ష్మ్యైనమః ౨	ఓం క్లీం మహాసరస్వత్యైనమః ౩
ఓం అష్ట భుజాయైనమః ౪	ఓం అష్టాదశ భుజాయైనమః ౫	ఓం దశాననాయైనమః ౬

మహిషాయ నమః ౧౦	సింహాయ నమః ౧౧	కాలాయ నమః ౧౨	మృత్యవే నమః ౧౩

శ్రీ మహాకాళీ స్తోత్రమ్

శ్లో॥ ఖడ్గం చక్ర గదేషు చాప పరిఘాన్ శూలం భుశుండీం శిరః
శఖం సంపధతీం కరైః, త్రిణయనాం సర్వాంగభూషాభృతాం
నీలాశ్మద్యుతి మాస్యపాద దశకాం సేవే మహాకాళికాం
యా మస్తౌత్ స్వపితే హరౌ కమలజో హంతుం మధుం కైటభం.

తాంత్రికం నవార్ణోక్త యంత్రమ్



7. నీవే జగములకెల్ల మూలకారణమవు. (సత్త్వరజస్తమములనెడి) త్రిగుణాత్మికవు. కాని నీయందేదోషము కానరాదు. హరిహరాదులకు నైనను నీవు తెలియరావు. అన్నింటికాధారమైన ఈ ప్రపంచము నీలో ఒక యంశమాత్రమే. వికారములులేని పరమప్రకృతివి నీవె.

8. సమస్త యజ్ఞకర్మములయందు ఏ నామోచ్చారణతో దేవతాగణము తృప్తిచెందునో ఆ స్వాహావు నీవె. పితృతృప్తి కారణమైన స్వధవు కూడ నీవె.

9. దోషములను తొలగించుకొని, ఇంద్రియనిగ్రహము పాటించి మోక్షమునాశించు మునివరులు అభ్యసించునట్టి మహావ్రతరూపము ముక్తికారణము నైన ఆ మహావిద్యవు పరదేవివి నీవె.

10. నీవు శబ్దాత్మికవు. విమలమైన ఋగ్యజుర్వేదములకును, హెచ్చు స్థాయిలో గానము సేయఁబడు రమ్యమైన సామవేదమునకు స్థానమవు. సంసార జ్ఞానమునిచ్చి సమస్త జగములకు బాధనుతీర్చు వార్తవు (వ్యవహారశాస్త్రము) ఇట్లు నీవు త్రయీమూర్తివి.

11. సకలశాస్త్రముల సారము తెలిసిన మేధవు నీవె. దాటరాని సంసార సాగరమునకు నౌకవంటి దుర్గవు నీవె. విష్ణుమూర్తి హృదయవాసి నివి లక్ష్మివి నీవె. చంద్రశేఖరునితో నతుకబడిన గౌరివియు నీవె.

12. చిఱునగవులు చిందుచు నందమై నిండు చందురునిబోలు బంగరు రంగుల తురంగలించు నీ ముఖమును చూచి, చూచి ఆ దున్నపోతు రక్కసు డేతీరునఁ గొట్టగలిగెనో యచ్చెరువగుచున్నది.

ఓం దృష్ట్వాతు దేవి ! కుపితం భ్రుకుటీకరాళం
ఉద్య చ్ఛశాంకసదృశచ్ఛవి య న్నసద్యః
ప్రాణాన్ ము మోచ మహిషః తదతీవచిత్రం
కైర్జీవ్యతేహి కుపితాంతకదర్శనేన ? 13.

ఓం దేవి। ప్రసీద పరమా భవతీ భవాయ
సద్యో వినాశయసి కోపవతీ కులాని
విజ్ఞాత మేత దధునైవ యదస్తమేత
న్నీతం బలం సువిపులం మహిషాసురస్య. 14.

ఓం తే సమ్మతా జనపదేషు, ధనాని తేషాం,
తేషాం యశాంసి, నచ సీదతి ధర్మవర్గః
ధన్యాః తఏవ నిభృతాత్మజ పుత్త్రదారా
యేషాం సదాభ్యుదయదా భవతీ ప్రసన్నా. 15.

ఓం ధర్మ్యాణి దేవి ! సకలాని సదైవ కర్మా
ణ్యత్యాదృతః ప్రతిదినం సుకృతీకరోతి
స్వర్గం ప్రయాతి చ తతో భవతీ ప్రసాదాత్
లోకత్రయేపి ఫలదా నను దేవి తేన. 16.

ఓం ధుర్గే స్మృతా హరసి భీతి మశేషజంతోః
స్వస్థైః స్మృతా మతి మతీవ శుభాం దదాసి
దారిద్ర్యదుఃఖభయహారిణి కా త్వదన్యా ?
సర్వోపకారకరణాయ సదార్ద్ర చిత్తా. 17.

ఓం ఏభి ర్హతైః జగ దుపైతి సుఖం, తథైతే
కుర్వంతు నామ నరకాయ చిరాయ పాపం
సంగ్రామమృత్యు మధిగమ్య దివం ప్రయాంతు
మత్వేతి నూన మహితా న్వినిహంసి దేవి ! 18.

13. దేవి ! కోపముతో కనుబొమలు ముడిపడి, భయంకరమై ఉదయించు చున్న చంద్రునివలె ఎఱ్ఱనైన నీ ముఖము చూచినంతనే ఆ మహిషుడు ప్రాణము విడువవలసినది. అట్లు విడువకుండుటయే చిత్రము. కోపించిన యమునిగాంచి ఎవరు బ్రతుకఁగలరు ?

14. దేవి ! అనుగ్రహింపుము. నీవు తృప్తినొందినచో సంపదలిత్తువు. కోపము బూనినచో సర్వనాశము చేయుదువు. ఈ విషయము నిపుడే మహిషాసురుని సర్వసైన్యమును నాశము చేయుటవలన తెలియ నయ్యెను.

15. ఎల్లప్పుడును శుభములిచ్చు నీవు ఎవరిని కరుణింతువో వారే దేశము నందు గౌరవనీయులు. వారికే ధనము కలుగును, యశమబ్బును. ఆలుబిడ్డలు సేవకులతో సుఖములనందుచు వారే ధన్యులగుదురు.

16. దేవి ! నీవు దయతో నెవరి నాదరింతువో వారు నిత్యము సకలధర్మ కర్మములు చేయఁగలుగుదురు. ఆపై స్వర్గమునకు చేరుదురు. కనుక ముల్లోకములందలి ఫలముల నొసంగుదానవు నీవే సుమా !

17. సంకటములనుండి నిన్నుతలచిన నెల్లవారికిని భీతిని పోగొట్టుదువు. స్వస్థులుగానుండి తలచిన మిక్కిలి మంచిబుద్ధి నిత్తువు. నీవు ఎట్టి వారికైనను ఉపకారముచేయుటకు జాలిమనసు కలిగియుందువు. దారిద్ర్యము, దుఃఖమును, భయమును పోగొట్టుటకు నీకంటెవేరెవరున్నారు?

18. నీవు వీరందరిని చంపుటవలన ప్రపంచమునకు సుఖమే కలిగినది. వీరందరు మొదటినుండి నరకమునకు పోవలసిన పాపములనే చేసినారు. అయినను వారు యుద్ధమరణమువలన స్వర్గ (పుణ్య) లోకములకు పోదురుగాక అనితలచి నీవు వారిని చంపితివి.

ఓం దృష్ట్వైవ కిం న భవతీ ప్రకరోతిభస్మ ?
సర్వాసురాన్ ? అరిషు యత్ప్రహిణోషి శస్త్రం
లోకాన్ ప్రయాంతు రిపవోపిహి శస్త్రపూతా
ఇత్థం మతి ర్భవతి తే ష్వఖిలేషు సాధ్వి ! 19.

ఓం ఖడ్గప్రభానికర విస్ఫురణై ః తథోగ్రైః
శూలాగ్రకాంతినివహేన దృశోసురాణాం
య న్నాగతా విలయ మంశుమదిందుఖండ
యోగ్యాననం తవ విలోకయతాం తదేతత్. 20.

ఓం దుర్వృత్త వృత్తశమనం తవ దేవి ! శీలం
రూపం తథైత దవిచింత్య మతుల్య మన్యైః
వీర్యంచ హంతృ హృతదేవ పరాక్రమాణాం
వైరిష్వపి ప్రకటి తైవ దయా త్వయేత్థం. 21.

ఓం కేనోపమా భవతు తేఽస్య పరాక్రమస్య ?
రూపంచ శత్రుభయకా ర్యతిహారి కుత్ర ?
చిత్తే కృపా పరమనిష్ఠురతాచ దృష్టా
త్వ య్యేవ దేవి ? వరదే ! భువనత్రయేపి. 22.

ఓం త్రైలోక్య మేత దఖిలం రిపునాశనేన
త్రాతం త్వయా సమరమూర్ధని, తేఽపి హత్వా
నీతా దివం రిపుగణా, భయ మప్యపాస్తం
అస్మాక మున్మదసురారిభవం నమస్తే. 23.

ఓం శూలేన పాహినో దేవి ! పాహి ఖడ్గేన చాంబికే !
ఘంటాస్వనేన నః పాహి, చాపజ్యా నిస్వనేన చ. 24.

ఓం ప్రాచ్యాం రక్ష, ప్రతీచ్యాంచ, చండికే రక్ష దక్షిణే
భ్రామణే నాత్మశూలస్య, ఉత్తరస్యాం తథేశ్వరి ! 25.

19. ఈ రక్కసుల నందరిని నీవు చూపులతోనే భస్మము చేయలేవా ఏమి? మరి వారిపై శస్త్రప్రయోగము నేలచేసితి వనగా శస్త్రము లతో వారును పవిత్రులై పుణ్యలోకమ్ములకు పోనిమ్మనియేకదా. ఇట్లు శత్రువులపైగూడ నీమనసు ఉదారమైనది.

20. భయంకరమైన నీ ఖడ్గమునుండి వెలువడు వేడికాంతులకును, శూలపు వాడివెలుగులకును శత్రువుల కన్నులు పాడైపోకుండుటకు వెన్నెలల విరజిమ్ము నీ ముఖచంద్రుని దర్శనమే కారణము.

21. దేవీ! నీ శీలము దుష్టుల దుశ్చేష్టల నణచుటకు మూలము. సాటిలేని నీ రూపము తలంచుటకునైన నోపము. దేవతల పరాక్రమము నణ చినవారి (రాక్షసులను) నణచివేసిన నీ వీర్య మవార్యము. పగవారిపై కూడ ప్రకటించిన నీ యక్కటికము (దయ) మిక్కుటము.

22. నీ పరాక్రమము పోలికలేనిది, శత్రువులకు భయముకలిగించు నీ రూపము మరెక్కడకూడ లేదు. మనసులో కనికరము, కఱకుదనము మూడులోకములలో నీయందుమాత్రమే కనిపించుచున్నది.

23. యుద్ధమునందు శత్రువుల నందరిని చంపి ముల్లోకములను రక్షించి తివి. శత్రువులనుకూడ స్వర్గమునకు పంపితివి. పొగరుబోతులైన రక్కసులవలని భయము మాకు లేకుండఁజేసితివి. నీకు మా నమస్కారము.

24. దేవీ! నీ శూలముతో మమ్ము కాపాడుము. ఖడ్గముతోను, ఘంటా ధ్వనితోను, వింటినారి చప్పుడుతోను రక్షింపుము.

25. చండికా! నీ శూలభ్రమణములతో తూర్పు పడమరలను, ఉత్తర దక్షి ణములందును మమ్మేలుము.

ఓం సౌమ్యాని యాని రూపాణి, త్రైలోక్యే విచరంతితే
యాని చాత్యంత ఘోరాణి, తై రక్షాస్మాన్ తథాభువం. 26.

ఓం ఖడ్గశూలగదాదీని, యానిచాస్త్రాణి తేఽంబికే
కరపల్లవసంగీని, తై రస్మాన్ రక్ష సర్వతః. 27.

ఓం ఋషి రువాచ :— 28.

ఓం ఏవం స్తుతా సురై ః దివ్యైః, కుసుమైః నందనోద్భవై ః
అర్చితా జగతాం ధాత్రీ, తథా గంధానులేపనై ః. 29.

ఓం భక్త్యా సమస్తైః త్రిదశై ః, దివ్యైః ధూపై ః సుధూపితా
ప్రాహ ప్రసాదసుముఖీ, సమస్తాన్ ప్రణతాన్ సురాన్. 30.

ఓం దే వ్యువాచ :— 31.

ఓం వ్రియతాం త్రిదశాస్సర్వే, యదస్మత్తో భివాంఛితం. 32.

ఓం దేవా ఊచుః :— 33.

ఓం భగవత్యా కృతం సర్వం, న కించి దవశిష్యతే
య దయం నిహతః శతుృః, అస్మాకం మహిషాసురః. 34.

ఓం యదిచాపి వరోదేయః, త్వయాఽస్మాకం మహేశ్వరి :
సంస్మృతా సంస్మృతాత్వంనో, హింసేధాః పరమాపదః. 35.

ఓం యశ్చ మర్త్యః స్తవై రేభిః, త్వాం స్తోష్యత్యమలాననే. 36.

ఓం తస్య విత్తర్ధి విభవై ః, ధనదారాదిసంపదాం
వృద్ధయేఽస్మత్ప్రసన్నాత్వం, భవేథాః సర్వదాంబికే. 37.

ఓం ఋషి రువాచ :— 38.

ఓం ఇతి ప్రసాదితా దేవై ః, జగతోఽర్థే తథాఽత్మనః
తథేత్యుక్త్వా భద్రకాళీ, బభూవాంతర్హితా నృప. 39.

26. మూడులోకములందును సంచరించుచున్న నీ సౌమ్యరూపములతోను, మిక్కిలి ఘోరరూపములతోను మమ్మును ప్రపంచమును పాలింపుము.

27. అమ్మా! చిగురాకువంటి నీ హస్తమునంటిన ఖడ్గము, శూలము, గద మొదలగుఅస్త్రములతో మమ్ము అన్నివేళల అన్నింటినుండికాపాడుము.

28. ఋషి యిట్లనెను.

29. దేవత లాదేవినిట్లు స్తుతించి, నందనవనమునందలి దివ్యకుసుమముల తోను, గంధపు పూతలతోను పూజించిరి.

30. ధూపములు సమర్పించి నమస్కరించిరి. ఆ దేవి ప్రసన్నముఖియై దేవతలతో ఇట్లనెను.

31 దేవి యిట్లనెను,

32. దేవతలారా! మీరందరు నావలన నేమికావలయునో కోరుకొనుడు.

33. దేవత లిట్లనిరి.

34. భగవతీ! మాశత్రువగు మహిషాసురుని సంహరించుటచే మాకు కావలసినదంతయు నొనరించితివి. ఏమియు కొరతపెట్టలేదు.

35. తల్లీ! మరేదైనవరము మాకీయఁదలచినచో మేము నిన్ను తలచినపు డెల్ల మా యాపదల బాపుము.

36. ఏమనుష్యుడు నిన్నిస్తోత్రములతో పొగడునో వానికి ధనము, వృద్ధి, భార్య మొదలగు సంపదలును.

37. వృద్ధిచెందునట్లు మాకోరికపై చేయుము.

38. ఋషి యిట్లనెను.

39. తమకొఱకును, జగములకొఱకును దేవతలచే నిట్లు పొగడబడిన దేవి 'అట్లే' అని పలికి అంతర్ధానమొందెను.

ఓం ఇత్యేతత్ కథితం భూప !, సంభూతా సా యథాపురా
దేవీ దేవశరీరేభ్యో, జగత్త్రయ హితైషిణీ. 40.

ఓం పునశ్చ గౌరీ దేహాత్సా, సముద్భూతా యథాఽభవత్
వధాయ దుష్టదైత్యానాం, తథా శుంభనిశుంభయోః. 41.

ఓం రక్షణాయచ లోకానాం, దేవానా ముపకారిణీ
తత్ శృణుష్వ మయాఖ్యాతం, యథావత్ కథయామితే. 42.
హ్రీం ఓం

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
శక్రాదిస్తుతిర్నామ చతుర్థోఽధ్యాయః

ఉవాచ మంత్రాః 5.
అర్ధమంత్రాః 2.
శ్లోకమంత్రాః 35.

ఏవం 42
ఏవమాదితః 259

40. రాజా! దేవతల శరీరమునుండి ముల్లోకములకు హితమునుకోరు ఆ దేవి పుట్టినవిధమును ఇట్లు నీకు తెలిపితిని.

41. మరల నాదేవి దుష్టసంహారము కొఱకును, శుంభనిశుంభుల వధించుటకును.

42. లోకములను రక్షించుటకును గౌరీశరీరమునుండి పుట్టినకధను తెలుపుదును వినుము.

చతుర్ధాధ్యాయము.

ఉత్తమ చరిత్రమ్

పంచమోఽధ్యాయః

అస్యశ్రీ ఉత్తమచరిత్రస్య రుద్రౠుషిః – అనుష్టుప్ఛందః – శ్రీమహాసరస్వతీ దేవతా – భీమా శక్తిః – భ్రామరీ బీజం – సూర్యస్తత్వం – సామవేదః స్వరూపం – మహాసరస్వతీప్రీత్యర్థే, కామార్థే జపే వినియోగః.

రుద్రఋషయేనమః శిరసి – అనుష్టుప్ ఛందసేనమః ముఖే – మహాసరస్వతీ దేవతాయై నమః హృదయే – భీమాశక్త్యయే నమః దక్షిణస్తనే – భ్రామరీబీజాయనమః వామస్తనే – సూర్యతత్వాయనమః నాభౌ – న్యసేత్.

ధ్యానం :—

ఘంటాశూలహలాని శంఖముసలే చక్రం ధనుస్సాయకాన్
హస్తాబ్జైః దధతీం, ఘనాంతవిలసత్ శీతాంశుతుల్యప్రభాం
గౌరీదేహసముద్భవాం త్రిజగతా మాధారభూతాం మహా
పూర్వామత్ర సరస్వతీ మనుభజే శుంభాదిదైత్యార్దినీం.

ఓం నమశ్చండికాయై.

ఓం క్లీం ఋషి రువాచ :— 1.

ఓం పురా శుంభనిశుంభాభ్యాం, అసురాభ్యాం శచీపతేః
త్రైలోక్యం యజ్ఞభాగాశ్చ, హృతా మదబలాశ్రియాత్. 2.

ఓం తా వేవ సూర్యతాం తద్వత్, అధికారం తథైందవం
కౌబేర మథ యామ్యంచ, చక్రాతే వరుణస్య చ. 3.

ఓం తా వేవ పవనర్ధించ, చక్రతుః వహ్నికర్మచ
తతో దేవా వినిర్ధూతాః, భ్రష్టరాజ్యాః పరాజితాః. 4.

పంచమాధ్యాయము.

1. ఋషి యిట్లనెను.

2 పూర్వము శుంభుఁడు, నిశుంభుఁడు అనురాక్షసులు బలముతోడి గర్వముతో ఇంద్రునియొక్క త్రిలోకాధిపత్యమును యజ్ఞభాగములను హరించిరి.

3. సూర్య. చంద్ర, కుబేర, యమ, వరుణులయొక్క అధికారములను గూడ వారే వహించిరి.

4. వాయువు అగ్నులయొక్క వ్యాపారములను లాగికొనిరి. దేవతలు రాజ్యికమును గోల్పోయి ఓటుపడిరి.

ఓం హృతాధికారాః త్రిదశాః, తాభ్యాం సర్వే నిరాకృతాః
మహాసురాభ్యాం తాం దేవీం, సంస్మరం త్యపరాజితాం. 5.

ఓం తయాఽస్మాకం వరోదత్తో, యథాఽపత్సు స్మృతాఽఖిలాః
భవతాం నాశయిష్యామి, తత్క్షణాత్ పరమాపదః. 6.

ఓం ఇతి కృత్వా మతిం దేవా, హిమవంతం నగేశ్వరం
జగ్ముః తత్ర తతో దేవీం, విష్ణుమాయాం ప్రతుష్టువుః. 7.

ఓం దేవా ఊచుః :— 8.

ఓం నమో దేవ్యై మహాదేవ్యై, శివాయై సతతం నమః
నమః ప్రకృత్యై భద్రాయై, నియతాః ప్రణతాఃస్మతాం. 9.

ఓం రౌద్రాయై నమో నిత్యాయై, గౌర్యై ధాత్ర్యై నమోనమః
జ్యోత్స్నాయై చేందురూపిణ్యై, సుఖాయై సతతం నమః. 10.

ఓం కల్యాణ్యై ప్రణతాం వృద్ధ్యై, సిద్ధ్యై కూర్మ్యై నమోనమః
నైరృత్యై భూభృతాం లక్ష్మ్యై, శర్వాణ్యైతే నమోనమః 11.

ఓం దుర్గాయై దుర్గపారాయై, సారాయై సర్వకారిణ్యై
ఖ్యాత్యై తథైవ కృష్ణాయై, ధూమ్రాయై సతతం నమః. 12.

ఓం అతిసౌమ్యాతి రౌద్రాయై, నతాస్తస్యై నమోనమః
నమోజగత్ప్రతిష్ఠాయై, దేవ్యై కృత్యై నమోనమః. 13.

ఓం యా దేవీ సర్వభూతేషు, విష్ణుమాయేతి శబ్దితా
నమస్తస్యై. 14.

ఓం నమస్తస్యై. 15.

ఓం నమస్తస్యై నమోనమః. 16.

5. శుంభ నిశుంభులవలన తరుమబడిన దేవతలు పరాజయమెఱుగని దేవిని తలచుకొనిరి.

6. 'ఆపదవేళల నన్ను తలచినంత మీ బాధలను తీర్చెదను' అని ఆమె మాకు వరమిచ్చెనుగదా.

7. అని మదిదలచి దేవతలు హిమవత్పర్వతమునుజేరి విష్ణుమాయాదేవిని స్తుతు లొనరించిరి.

8. దేవత లిట్లనిరి.

9. దేవి, మహాదేవి, మంగళస్వరూప అగు శక్తికి నమస్కారము. జగత్తునకు మూలకారణమగు భద్రికు నియతితో నమస్కరింతుము.

10. రౌద్ర, నిత్య, గౌరి, ధాత్రి, చంద్రిక, చంద్రరూప, సుఖమయి అగు దేవికి నమస్కారము.

11. కల్యాణికి, సేవించువారిపాలి అభ్యుదయమునకు. సిద్ధికి, కూర్మరూపిణికి, అలక్ష్మికిని, రాజులపాలి లక్ష్మికి శర్వాణికి నతులు.

12. కష్టములతరింపఁజేయు దుర్గకును, సర్వమునకు కారణభూతమైన సారస్వరూపకును, ఖ్యాతి, కృష్ణ, ధూమ్ర అనుపేర్లనొప్పు దేవికినమస్సులు.

13. మిక్కిలి సౌమ్యము, మిక్కిలి కూర్రము నగు దేవికిని, జగత్తు యొక్క స్థితిరూపయగు శక్తికి నతులు.

14.
15. } అన్ని భూతములందు విష్ణుమాయగా చెప్పబడు దేవికి ముమ్మారు నమస్కారము.
16.

ఓం యాదేవీ సర్వభూతేషు, చేతనేత్యభిధీయతే. నమస్తస్యై. 17.
ఓం నమస్తస్యై. 18. ఓం నమస్తస్యై నమోనమః. 19.

ఓం యా దేవీ సర్వభూతేషు, బుద్ధిరూపేణ సంస్థితా. నమస్తస్యై. 20.
ఓం నమస్తస్యై. 21. ఓం నమస్తస్యై నమోనమః. 22.

ఓం యా దేవీ సర్వభూతేషు, నిద్రారూపేణ సంస్థితా. నమస్తస్యై. 23.
ఓం నమస్తస్యై. 24. ఓం నమస్తస్యై నమోనమః. 25.

ఓం యా దేవీ సర్వభూతేషు, క్షుధారూపేణ సంస్థితా. నమస్తస్యై. 26.
ఓం నమస్తస్యై. 27. ఓం నమస్తస్యై నమోనమః. 28.

ఓం యా దేవీ సర్వభూతేషు, ఛాయారూపేణ సంస్థితా. నమస్తస్యై 29.
ఓం నమస్తస్యై. 30. ఓం నమస్తస్యై నమోనమః. 31.

ఓం యా దేవీ సర్వభూతేషు, శక్తిరూపేణ సంస్థితా. నమస్తస్యై. 32.
ఓం నమస్తస్యై. 33. ఓం నమస్తస్యై నమోనమః. 34.

ఓం యా దేవీ సర్వభూతేషు, తృష్ణారూపేణ సంస్థితా. నమస్తస్యై 35.
ఓం నమస్తస్యై 36. ఓం నమస్తస్యై నమోనమః. 37.

ఓం యా దేవీ సర్వభూతేషు, క్షాంతిరూపేణ సంస్థితా. నమస్తస్యై 38.
ఓం నమస్తస్యై 39. ఓం నమస్తస్యై నమోనమః. 40.

ఓం యా దేవీ సర్వభూతేషు, జాతిరూపేణ సంస్థితా. నమస్తస్యై 41.
ఓం నమస్తస్యై 42. ఓం నమస్తస్యై నమోనమః. 43.

ఓం యా దేవీ సర్వభూతేషు, లజ్జారూపేణ సంస్థితా. నమస్తస్యై 44.
ఓం నమస్తస్యై 45. ఓం నమస్తస్యై నమోనమః. 46.

ఓం యా దేవీ సర్వభూతేషు, శాంతిరూపేణ సంస్థితా. నమస్తస్యై 47.
ఓం నమస్తస్యై 48. ఓం నమస్తస్యై నమోనమః. 49.

17, 18, 19. అన్ని భూతములందు చేతన యనబడు దేవికి నమస్కారములు.

20, 21, 22. భూతము లన్నింటియందు బుద్ధిరూపముతో నుండు దేవికి నమస్కారములు.

23, 24, 25. భూతము లన్నిటియందు నిద్రారూపముననుండు దేవికి నమస్కారములు.

26, 27, 28. భూతము లన్నిటియందు క్షుత్తు (ఆకలి) రూపముతోనుండు దేవికి నమస్కారములు.

29, 30, 31. భూతము లన్నిటియందు ఛాయా (ప్రతిబింబ) రూపముతో నుండు దేవికి నమస్కారములు.

32, 33, 34. భూతము లన్నిటియందు శక్తిరూపముతో నుండు దేవికి నమస్కారములు.

35, 36, 37. భూతము లన్నిటియందు తృష్ణా (దప్పి) రూపముతో నుండు దేవికి నమస్కారములు.

38, 39, 40. భూతము లన్నిటియందు క్షాంతి (ఓర్పు) రూపముతో నుండు దేసికి నమస్కారములు.

41, 42, 43. భూతము లన్నిటియందు జాతిరూపముతోనుండు దేవికి నమస్కారములు.

44, 45, 46. భూతములన్నిటియందు లజ్జారూపముతో నుండు ధేవికి నమస్కారములు.

47, 48, 49. భూతము లన్నిటియందు శాంతిరూపముతో నుండు దేవికి నమస్కారములు.

ఓం యా దేవీ సర్వభూతేషు, శ్రద్ధారూపేణ సంస్థితా. నమస్తస్యై. 50.
ఓం నమస్తస్యై 51. ఓం నమస్తస్యై నమోనమః. 52.

ఓం యా దేవీ సర్వభూతేషు, కాంతిరూపేణ సంస్థితా. నమస్తస్యై 53.
ఓం నమస్తస్యై 54. ఓం నమస్తస్యై నమోనమః. 55.

ఓం యా దేవీ సర్వభూతేషు, లక్ష్మీరూపేణ సంస్థితా. నమస్తస్యై. 56.
ఓం నమస్తస్యై 57. ఓం నమస్తస్యై నమోనమః. 58.

ఓం యా దేవీ సర్వభూతేషు, వృత్తిరూపేణ సంస్థితా. నమస్తస్యై 59.
ఓం నమస్తస్యై 60. ఓం నమస్తస్యై నమోనమః. 61.

ఓం యా దేవీ సర్వభూతేషు, స్మృతిరూపేణ సంస్థితా. నమస్తస్యై 62.
ఓం నమస్తస్యై 63. ఓం నమస్తస్యై నమోనమః. 64.

ఓం యా దేవీ సర్వభూతేషు, దయారూపేణ సంస్థితా. నమస్తస్యై. 65.
ఓం నమస్తస్యై 66. ఓం నమస్తస్యై నమోనమః. 67.

ఓం యా దేవీ సర్వభూతేషు, తుష్టిరూపేణ సంస్థితా. నమస్తస్యై. 68.
ఓం నమస్తస్యై 69. ఓం నమస్తస్యై నమోనమః. 70.

ఓం యా దేవీ సర్వభూతేషు, మాతృరూపేణ సంస్థితా. నమస్తస్యై. 71.
ఓం నమస్తస్యై 72. ఓం నమస్తస్యై నమోదమః. 73.

ఓం యా దేవీ సర్వభూతేషు, భ్రాంతిరూపేణ సంస్థితా. నమస్తస్యై. 74.
ఓం నమస్తస్యై 75. ఓం నమస్తస్యై నమోనమః. 76.

ఓం ఇంద్రియాణా మధిష్ఠాత్రీ, భూతానాం చాఖిలేషుయా.
భూతేషు సతతం తస్యై. వ్యాప్యై దేవ్యై నమోనమః. 77.

ఓం చితిరూపేణ యాకృత్స్న్మ. మేత ద్వ్యాప్యస్థితాజగత్. నమస్తస్యై 79.
ఓం నమస్తస్యై 79. ఓం నమస్తస్యై నమోనమః. 80.

50, 51, 52. భూతము లన్నిటియందును శ్రద్ధారూపముతో నుండు దేవికి నమస్కారములు.

53, 54, 55. భూతము లన్నిటియందు కాంతి రూపముతోనుండు దేవికి నమస్కారములు.

56, 57, 58. భూతము లన్నిటియందును లక్ష్మీ రూపముతోనుండు దేవికి నమస్కారములు.

59, 60, 61. అన్నిభూతములందు వృత్తిరూపముతో నుండు దేవికి నమస్కారములు.

62, 63, 64. భూతములన్నిటియందు స్మృతి రూపముతోనుండు దేవికి నమస్కారములు.

65, 66, 67. భూతము లన్నిటియందు దయారూపముతో నున్న దేవికి నమస్కారములు.

68, 69, 70. భూతము లన్నిటియందు తుష్టిరూపముతోనున్న దేవికి నమస్కారములు.

71, 72, 73. భూతము లన్నిటియందు మాతృ రూపముతోనున్న దేవికి నమస్కారములు.

74, 75, 76. భూతము లన్నిటియందును భ్రాంతి రూపముతోనున్న దేవికి నమస్కారములు.

77. పృథివ్యాది సమస్త భూతములందు ఇంద్రియములకు ఆధారశక్తియై, సర్వప్రాణులందు వ్యాపించియుండు దేవికి నమస్కారము.

78, 79, 80. చిత్ (జ్ఞాన) రూపముతో సమస్తజగమును పూర్తిగా వ్యాపించియుండు దేవికి నమస్కారములు.

ఓం స్తుతా సురైః పూర్వ మభీష్ట సంశ్రియాత్
తథాసురేంద్రేణ దినేషు సేవితా
కరోతు సానః శుభహేతు రీశ్వరీ
శుభాని భద్రాణ్యభిహన్తు చాపదః. 81.

ఓం యా సాంప్రతం చోద్ధతదైత్యతాపితైః
అస్మాభి రీశాచ సురైః నమస్యతే
యాచ స్మృతా తత్క్షణ మేవ హంతినః
సర్వాపదో భక్తివినమ్ర మూర్తిభిః. 82.

ఓం ఋషి రువాచ :— 83.

ఓం ఏవం స్తవాది యుక్తానాం, దేవానాం తత్ర పార్వతీ
స్నాతు మభ్యాయయౌ తోయే, జాహ్నవ్యా నృపనందన ! 84.

ఓం సాఽబ్రవీత్ తాన్ సురాన్ సుభ్రూః, భవద్భిః స్తూయతేఽత్రకా ?
శరీర కోశత శ్చాస్యాః సముద్భూతాఽబ్రవీత్ శివా. 85.

ఓం స్తోత్రం మమైతత్ క్రియతే, శుంభదైత్య నిరాకృతైః
దేవైః స్సమేతైః సమరే, నిశుంభేన పరాజితైః. 86.

ఓం శరీరకోశాత్ యత్తస్యాః, పార్వత్యా నిస్సృతాంబికా
కాశికీతి సమస్తేషు, తతో లోకేషు గీయతే. 87.

ఓం తస్యాం వినిర్గతాయాంతు, కృష్ణాఽభూత్ సాపిపార్వతీ
కాళికేతి సమాఖ్యాతా, హిమాచల కృతాశ్రయా. 88.

ఓం తతోఽంబికాం పరంరూపం, బిభ్రాణాం సుమనోహరం
దదర్శ చండో ముండశ్చ, భృత్యౌ శుంభనిశుంభయోః. 89.

ఓం తాభ్యాం శుభాయచాఖ్యాతా, సాతీవసుమనోహరా
కాప్యాస్తే స్త్రీ మహారాజ ! భాసయంతీ హిమాచలం. 90.

81. పూర్వము దేవతలు తమకోరిక తీరిచినందులకు ఏ దేవిని స్తుతిచేసిరో, ఏ దేవి ఇంద్రునిచే నిత్యము సేవింపబడుచుండునో ఆ శుభహేతువైన ఈశ్వరి మాకు శుభములు, భద్రములు నిచ్చుగాక. ఆపదలను బాపుగాక.

82. ప్రికృతము మదించిన శత్రువులతో బాధపడుచున్న మేము వినయముతో నమస్కరించుచున్నాము. తలచినంత మాత్రమున ఆ దేవి మాయొక్క ఆపదల నన్నింటిని పోగొట్టుగాక.

83. ఋషి యిట్లను.

84. దేవత లీతీరున స్తోత్రములు సలుపుచుండగా పార్వతీదేవి గంగాజలములో స్నానమొనరించుటకై పోవుచు నచటికి వచ్చెను.

85. ఆమె దేవతలతో 'మీరు ఇచట ఎవరినిగూర్చి స్తోత్రము చేయుచుంటి' రని యడిగెను. పార్వతి శరీరకోశమునుండి ఉద్భవించిన ఒక శుభమూర్తి పార్వతిప్రిశ్న కిట్లు బదులుపల్కెను.

86. శుంభ నిశుంభులతో ఓడి తరుమబడిన దేవతలు ఇచటికివచ్చి నన్నే యిట్లు స్తోత్రము చేసిరి.

87. పార్వతి శరీరకోశమునుండి బయలువెడలిన ఆ శుభమూర్తిని కౌశికి యని లోకము కీర్తించెను.

88. పార్వతి శరీరకోశమునుండి కౌశికి వెలువడుటవలన ఆ పార్వతి కృష్ణవర్ణయై కాళిక యనుపేరుతో హిమాచలమున నివసించుచుండెను.

89. తరువాత అతిసుందర మనోహర రూపమును ధరించిన ఆ కౌశికిని శుంభ నిశుంభుల భృత్యులు చండముండులనువారు చూచిరి.

90. వారు పోయి తమరాజు శుంభునితో నిట్లుచెప్పిరి. మహారాజా! అతి రూపవతియగు నొకఆడుది హిమాలయమునకు వెలుగుకూర్చుచున్నది.

ఓం నైవ తాదృక్ క్వచి దూప్రిపం, దృష్టం కేనచి దుత్తమం
జ్ఞాయతాం కాప్యసౌదేవీ, గృహ్యాతాం చాఽసురేశ్వర ! 91.

ఓం స్త్రీరత్న మతిచార్వంగీ, ద్యోతయంతీ దిశః త్విషా
సాతు తిష్ఠతి దైత్యేంద్ర ?, తాం భవాన్ ద్రష్టు మర్హతి. 92.

ఓం యాని రత్నాని మణయో, గజాశ్వాదీని వై ప్రభో !
త్రైలోక్యేతు సమస్తాని, సాంప్రతం భాంతి తే గృహే. 93.

ఓం ఐరావత స్సమానీతో, గజరత్నం పురందరాత్
పారిజాత తరుశ్చాయం, తథై వోచ్చై శ్రవాహయః. 94.

ఓం విమానం హంససంయుక్తం, ఏతత్ తిష్ఠతితేఽంగణే
రత్నభూతమిహానీతం, య దాసీత్ వేధసోఽద్భుతం. 95.

ఓం నిధి రేష మహాపద్మః, సమానీతో ధనేశ్వరాత్
కింజల్కినీం దదౌ చాబ్ధిః, మాలా మమ్లానపంకజాం. 96.

ఓం ఛత్రం తే వారుణంగేహే, కాంచనస్రావి తిష్ఠతి
తథాఽయం స్యందనవరో, యఃపురాసీత్ ప్రజాపతేః. 97.

ఓం మృత్యోః ఉత్క్రాంతిదా నామ, శక్తిః ఈశ ! త్వయా హృతా
పాశః సలిలరాజస్య, భ్రాతు స్తవ పరిగ్రహే. 98.

ఓం నిశుంభ స్యాబ్ధిజాతాశ్చ, సమస్తా రత్నజాతయః
వహ్ని శ్చాపి దదౌతుభ్యం. అగ్నిశౌచే చ వాససీ. 99.

ఓం ఏవం దైత్యేంద్ర ! రత్నాని, సమస్తా న్యాహృతాని తే
స్త్రీరత్న మేషా కల్యాణీ, త్వయా కస్మా న్నగృహ్యతే ? 100.

ఓం ఋషి రువాచ :— 101.

ఓం నిశ మ్యేతి వచః శుంభః, స తదా చండముండయోః
ప్రేషయామాస సుగ్రీవం, దూతం దేవ్యామహాసురం. 102.

91. అంతటి యందమగు రూపము నిదివర కెక్కడను చూడలేదు. ఆమె యెవరో తెలిసికొని దెచ్చుకొనుము.

92. ఆమె స్త్రీలలో రత్నము. మిక్కిలి రమణీయమైనది. దిక్కులను వెలిగించుచున్నది. నీవామెను చూడవలెను.

93. మూడు లోకములలోనున్న రత్నములు, మణులు, ఏనుగులు, గుఱ్ఱములు మొదలగునవి అన్నియు నిప్పుడు నీ యింటిలో నున్నవి.

94. ఇంద్రుని ఐరావత గజము, పారిజాతవృక్షము, ఉచ్చైశ్శ్రవము నీవు తెచ్చుకొంటివి.

95. బ్రహ్మకుకూడ ఆశ్చర్యము కలిగించునట్టి హంసలతోడి విమానము నీ యింటిముంగిట నున్న దిదిగో.

96. కుబేరునినుండి మహాపద్మమను నిధిని తెచ్చితివి. సముద్రుడు వాడిపోని తామరల హారమును ఇచ్చెను.

97. బంగారు రంగులు కురియుచున్న వరుణుని ఛత్రము, ప్రజాపతి యొక్క రథమును నీకు చేకూరినవి.

98. మృత్యుదేవతయొక్క ప్రాణ సంహారణశక్తిని నీ వపహరించితివి. వరుణదేవుని పాశము నీ తమ్మునికడ నున్నది.

99. సముద్రమునందు పుట్టిన రత్నజాతులన్నియు నీతమ్మునికి చేపడినవి. అగ్నిదేవుడు నీకు అగ్నిశుద్ధములైన వస్త్రము లర్పించెను.

100. రాక్షసరాజా ! ఈ రీతిగా సమస్తరత్నములు నీచేత తేబడినవి. ఇప్పుడచటనున్న ఆ స్త్రీరత్నమును మాత్రము నీవేల తెచ్చుకొనకూడదు ?

101. ఋషి యిట్లను.

102. చండముండులు చెప్పినదివిని శుంభుడు సుగ్రీవుడను పేరుగల రాక్షసుని దేవికడకు దూతగా పంపెను.

ఓం ఇతి చేతి చ వక్తవ్యా, సా గత్వా వచనా న్మమ
యథాచాభ్యేతి సంప్రీత్యా, తథాకార్యం త్వయాలఘు. 103.

ఓం సతత్రి గత్వా యత్రాస్తే, శైలోద్దేశేఽతి శోభనే
తాంచ దేవీం తతః ప్రాహ, శ్లక్ష్ణం మధురయా గిరా. 104.

ఓం దూత ఉవాచ :— 105.

ఓం దేవి ! దైత్యేశ్వరః శుంభః, త్రైలోక్యే పరమేశ్వరః
దూతోఽహం ప్రేషిత స్తేన, త్వత్ సకాశ మిహాగతః. 106.

ఓం అవ్యాహతాజ్ఞః సర్వాసు, య స్సదా దేవయోనిషు
నిర్జితాఖిలదైత్యారిః, స య దాహ శృణుష్వతత్. 107.

ఓం మమ త్రైలోక్య మఖిలం, మమ దేవా వశానుగాః
యజ్ఞభాగా నహం సర్వాన్, ఉపాశ్నామి పృథక్ పృథక్. 108.

ఓం త్రైలోక్యే వరరత్నాని, మమ వశ్యా న్యశేషతః
తథైవ గజరత్నంచ, హృతం దేవేంద్రవాహనం. 109.

ఓం క్షీరోద మథనోద్భూతం, అశ్వరత్నం మమామరైః
ఉచ్చైశ్శ్రవస సంజ్ఞం తత్, ప్రణిపత్య సమర్పితం. 110.

ఓం యాని చాన్యాని దేవేషు, గంధర్వే షూరగేషు చ
రత్నభూతాని భూతాని, తాని మయ్యేవ శోభనే ! 111.

ఓం స్త్రీరత్నభూతాం త్వాం దేవి ! లోకే మన్యామహేవయం
సా త్వ మస్మా నుపాగచ్ఛ, యతో రత్నభుజో వయం. 112.

ఓం మాం వా మమానుజం వాపి, నిశుంభ మురువిక్రమం
భజత్వం చంచలాఽపాంగి !, రత్నభూతాసి వై యతః. 113.

ఓం పర మైశ్వర్య మతులం, ప్రాప్స్యసే మత్పరిగ్రహాత్
ఏతద్బుద్ధ్యా సమాలోచ్య, మత్పరిగ్రహతాం వ్రజ. 114.

103. ఓరీ! నీ వచటికిపోయి ఆమె వెంటనే తనకుతానే యిష్టపడి నాయొద్దకు వచ్చునట్లు నా మాటగా పలుకుమని వానితో చెప్పెను.

104. ఆ సుగ్రీవుడు హిమాలయమున ఎంతో రమ్యమైన తావుననున్న ఆ దేవియొద్దకు పోయి, మృదుమధురముగా నిట్లు పలికెను.

105. దూత యిట్లను,

106. దేవి! శుంభుడను పేరుగలవాడు ముల్లోకములకు సార్వభౌముడు. నే నాతని దూతను. మా రాజు పంపగా నీ సన్నిధికి వచ్చితిని.

107. దేవతలందఱు ఆతని యాజ్ఞను తలదాలుతురు. శత్రువులనెల్ల జయించిన ఆ మహారాజు తానుగా నీతో చెప్పుమన్నమాటలు వినుము.

108. మూడులోకములు నాయవి. దేవతలు నా చెప్పుచేతలలో నున్నారు. యజ్ఞములందలి భాగములన్నింటిని వేఱువేఱుగా ఆహరించుచున్నారు.

109. మూడులోకములలో నుత్తమ వస్తువులన్నియు నా వశమై యున్నవి. ఇంద్రుని ఐరావతము గజరత్నము నాదగ్గర నున్నది.

110. క్షీరసముద్రము చిలుకునపుడు పుట్టిన ఉచ్చైశ్శ్రవమను అశ్వరత్నమును దేవతలే నాకిచ్చిరి.

111. దేవతలలో, గంధర్వులలో, నాగులలో మరే రత్నమువంటి వున్నను అవన్నియు నా యింటనే ఉన్నవి.

112. నిన్ను లోకములోని స్త్రీరత్నముగా తలచెదము. మేము రాజులము. రత్నభుజులము. కావున నీవు మమ్ము చేరదగుదువు.

113. నీవు నిజముగా రత్నమవే. కాబట్టి నన్నుగాని, నాతమ్ముడు గొప్ప పరాక్రమశాలి యయిన నిశుంభునిగాని సేవింపుము.

114. మేము నిన్ను గ్రహించుటవలన నీవు పరమైశ్వర్యము నందఁగలవు. ఈ విషయము నీ మనసున బాగుగా ఆలోచించి నా భార్యవుకమ్ము.

ఓం.ఋషి రువాచ :— 115.

ఓం ఇత్యుక్తా సా తదాదేవీ, గంభీరాంత స్స్మితా జగౌ
దుర్గా భగవతీ భద్రా, యయేదం ధార్యతే జగత్. 116.

ఓం దేవ్యువాచ :— 117.

ఓం సత్యముక్తం త్వయానాత్ర ! మిథ్యా కించిత్ త్వయోదితం
త్రైలోక్యాధిపతి శ్శుంభః, నిశుంభశ్చాపి తాదృశః. 118.

ఓం కిం త్వత్ర యత్ప్రతిజ్ఞాతం, మిథ్యా తత్క్రియతే కథం ?
శ్రూయతా మల్పబుద్ధిత్వాత్, ప్రతిజ్ఞాయా పురాకృతా. 119.

ఓం యోమాం జయతి సంగ్రామే, యోమేదర్పం వ్యపోహతి
యోమే ప్రతిబలో లోకే, సమే భర్తా భవిష్యతి. 120.

ఓం తత్ ఆగచ్ఛతు శుంభోఽత్ర, నిశుంభోవా మహాసురః
మాం జిత్వా కిం చిరేణాత్ర, పాణిం గృహ్ణాతుమే లఘు. 121.

ఓం దూత ఉవాచ :—

ఓం అవలిప్తాసి మైవం త్వం, దేవి ! బ్రూహి మమాగ్రతః
త్రైలోక్యే కః పుమాన్ తిష్ఠేత్, అగ్రే శుంభ నిశుంభయోః. 123.

ఓం అన్యేషా మపి దైత్యానాం, సర్వే దేవా నవై యుధి
తిష్ఠంతి సంముఖే దేవి ! కిం పునః స్త్రీ త్వమేకికా. 124.

ఓం ఇంద్రాద్యాః సకలా దేవాః, తస్థుర్యేషాం న సంయుగే
శుంభాదీనాం కథం తేషాం, స్త్రీ ప్రయాస్యసి సంముఖం ? 125.

ఓం సాత్వం గచ్ఛ మయైవోక్తా, పార్శ్వం శుంభనిశుంభయోః
కేశాకర్షణ నిర్ధూత, గౌరవా మా గమష్యసి. 126.

115. ఋషి యిట్లను.

116. అంతట నీ ప్రపంచమంతటిని ధరించునట్టి ఆ దుర్గాభగవతి నాని మాటలువిని లోలో నవ్వుకొని ఇట్లు పలికెను.

117. దేవి యిట్లను.

118. శుంభుడు త్రిలోకాధిపతియని, నిశుంభుడు అతనికి సమానుడని నీవు పలికినమాట (నీకుతెలిసినంతవరకు) నిజమె. ఇంచుకయువంచనలేదు.

119. కాని ఈ విషయమున నేనొక బాసచేసితిని. దానినెట్లు బొంకుచేయుదును? తెలివితక్కువగా నా యొనర్చిన ప్రతినను వినుము.

120. 'యుద్ధమున నన్నెవడు గెలుచునో, నాదర్పము నెవ డడచునో, లోకమున బలమున నాకెవడుసాటియగునో అతఁడే నాకు మగడుకాగలడు?

121. అందువలన మహాసురులైన మీ శుంభుడుకాని, నిశుంభుడుగాని ఇచటికివచ్చి నన్నుజయించినచో సులభముగా నా పాణిగ్రహణసౌభాగ్యము నందఁగలుగుదురు. ఆలస్యమేల?

122. దూత యిట్లను.

123. దేవీ! నీవుచాల పొగరుపడితివి. నాయెదుట నిట్లు మాటాడకుము. శుంభనిశుంభులయెదుట నిలబడఁగల మగన్న మూడులోకములలో నెవడున్నాడు?

124. వారియెదుటకాదు. మరే రాక్షసులతోకూడ దేవతలందరైనను యుద్ధమునకు జాలరు. ఇక ఒంటరి ఆడుదానవు నీవెంత?

124. ఇంద్రాదులైన దేవతలందరు శుంభాదులతో సమరమున సరికాకపోయిరి. ఆడుదానివి నీవెట్లు వారియెదుట బడగలవు?

126. నా మాటవిని నీవా శుంభనిశుంభుల ప్రక్కకు చేరుము. నీ తలపట్టియీడిపించుకొను నగౌరవమునకు పాలుగాకుము.

ఓం దేవ్యువాచ :—

ఓం ఏవ మేతత్ బలీశుంభో, నిశుంభ శ్చాతివీర్యవాన్
కిం కరోమి ? ప్రతిజ్ఞా మే, య దనాలోచితా పురా. 128.

ఓం సత్వం గచ్ఛ మయోక్తం తే, య దేతత్ సర్వమాదృతః
తత్ అచక్ష్వ సురేంద్రాయ, సచయుక్తం కరోతు తత్. 129.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
దేవ్యాదూతసంవాదోనామ పంచమోఽధ్యాయః

ఉవాచ మంత్రాః 9. ఏవం 129.
త్రిపాన్మంత్రాః 66. ఏవమాదితః 388.
శ్లోకమంత్రాః 54.

షష్ఠోఽధ్యాయః

ఓం ఋషి రువాచ :— 1.

ఓం ఇత్యాకర్ణ్య వచో దేవ్యాః, సదూతోఽ మర్షపూరితః
సమాచష్ట సమాగమ్య, దైత్యరాజాయ విస్తరాత్. 2.

ఓం తస్య దూతస్య తద్వాక్యం, ఆకర్ణ్యా సురరాట్ తతః
సక్రోధః ప్రాహ దైత్యానా, మధిపం ధూమ్రలోచనం. 3.

ఓం హే ! ధూమ్రలోచ నాశుత్వం, స్వసైన్య పరివారితః
తా మానయ బలాత్ దుష్టాం, కేశాకర్షణ విహ్వలాం. 4.

ఓం తత్ పరిత్రాణదః కశ్చిత్, యది వోత్తిష్ఠతే పరః
సహంతవ్యోఽ మరోవాపి, యక్షో గంధర్వ ఏవవా. 5.

127. దేవి యిట్లను.

128. నీవన్నట్లు శుంభుడు బలవంతుడే. నిశుంభుడతివీర్యుడే అనుకొందము. దాని నాలోచింపకయే నేను ముందుగా ప్రతిజ్ఞచేసితిని. మరిప్పు డేమి చేయనగును ?

129. నీవిపు డచటికేగి, నేనుచెప్పినదంతయు మార్పుచేయక ఆ రక్కసునకు తెలుపుము. ఆతనికి యుక్తమైన ట్లతఁడే చేయఁగలఁడు.

ఇది పంచమాధ్యయము.

షష్ఠాధ్యాయము.

1. ఋషి యిట్లను.

2. సుగ్రీవు డాదేవియొక్క మాటలువిని కోపము నందెను. శుంభుని దగ్గఱకు మరలివచ్చి సవిస్తరముగ వివరించెను.

3. రాక్షసరాజు దూత చెప్పినదంతయు విని మండిపడి దైత్యాధిపతియగు ధూమ్రలోచనునితో ఇట్లు పలికెను.

4. ఓయీ ? ధూమ్రలోచనా ! నీవు వెంటనే నీ సర్వసైన్యములతో పోయి ఆ దుష్టురాలిని తలపట్టి ఈడ్చుకొని ఇచటికి తీసుకొనిరా.

5. దానిని కాపాడుటకై ఎవరు వచ్చినను వాడు దేవ, యక్ష, గంధర్వుల లోనివాడైన సరే చంపివేయుము.

ఓం ఋషి రువాచ :— 6.

ఓం తే నాజ్ఞప్తః తతః శీఘ్రం, స దైత్యో ధూమ్రలోచనః
వృతః షష్ట్యా సహస్రాణా, మసురాణాం ద్రుతం యయౌ. 7.

ఓం స దృష్ట్వా తాం తతోదేవీం, తుహినాచల సంస్థితాం
జగా దోచ్చైః ప్రయాహీతి, మూలం శుంభనిశుంభయోః. 8.

ఓం నచేత్ ప్రీత్యా ద్య భవతీ, మద్భర్తార ముపైష్యతి
తతో బలా న్నయా మ్యద్య, కేశాకర్షణ విహ్వలాం. 5.

ఓం దే వ్యువాచ :— 10.

ఓం దైత్యేశ్వరేణ ప్రహితో, బలవాన్ బలసంవృతః
బలా న్నయసి మా మేవం, తతః కిం తే కరోమ్యహం. 11.

ఓం ఋషి రువాచ :— 12.

ఓం ఇత్యుక్తః సోఽభ్యధావ త్తాం, అసురో ధూమ్రలోచనః.
హుంకారేణైవ తం భస్మ, సా చకారాంబికా తతః. 13.

ఓం అథ క్రుద్ధం మహాసైన్య, మసురాణాం తథాంబికా
వవర్ష సాయకైః తీక్ష్ణైః, తథా శక్తిపరశ్వథైః. 14.

ఓం తతో ధుతసటః కోపాత్, కృత్వా నాదం సుభైరవం
పపా తాసుర సేనాయాం, సింహో దేవ్యాః స్వవాహనః. 15.

ఓం కాంశ్చిత్ కరప్రహారేణ, దైత్యా నాస్యేన చాపరాన్
ఆక్రాంత్యా చాధరే ణాన్యాన్, జఘాన స మహాసురాన్. 16.

ఓం కేషాంచిత్ పాటయామాస, నఖైః కోష్ఠాని కేసరీ
తథా తలప్రహారేణ, శిరాంసి కృతవాన్ పృథక్. 17.

6. ఋషి యిట్లను.

7. శుంభునిచే ఆజ్ఞాపింపఁబడిన ధూమ్రలోచనుఁడు అరువదివేల రాక్షస సైన్యముతో వెంటనే బయలువెడలెను.

8. వాఁడు మంచుమలపై వెలయుచున్న ఆ వెలదినిచూచి 'శుంభనిశుంభుల దగ్గరకు ర' మ్మని గట్టిగా కేకవేసెను.

9. నీ యంతకు నీ విష్టముగా మా రాజుకడకు రానిచో నీ తలవెంట్రుకలు పట్టి నీ శరీరము పరవశమగునట్లు ఈడ్చికొని పోదును.

10. దేవి యిట్లను.

11. రాక్షసరాజుచే పంపబడినావు. బలవంతుఁడవు. సైన్యబలమున్నది. నీవు నన్ను బలముగ తీసికొనిపోగలవేని నేనేమి చేయనగును ?

12. ఋషి యిట్లను.

13. ఆ మాటలువిని ధూమ్రలోచనుఁడు దేవి నెదిరించుటకై ముందు కురికెను. ఆ యంబిక తన హుంకారముతోనే వానిని భస్మము చేసెను.

14. అంత నయ్యంబ తనపై కోపించిన రాక్షససైన్యముపై వాడి బాణములు, శక్తి మొదలగు ఆయుధములు వర్షమువలె కురియించెను.

15. అపుడు దేవియొక్క వాహనమగు సింహము జడలువిదిలించి, భయంకరముగా గర్జించుచు అసురసైన్యముమీద పడెను.

16. కొందరిని కాలిదెబ్బలతోను, కొందరిని నోటితోను, మరికొందరిని వెనుకకాళ్ళతో త్రొక్కియు చంపెను.

17. సింహము కొందరి పొట్టలఁజీల్చెను. కొందరి తలలను చేతులతో త్రుంచివైచెను.

ఓం విచ్ఛిన్నబాహుశిరసః, కృతాః తేన తథాఽపరే
పపౌ చ రుధిరం కోష్ఠాత్, అన్యేషాం ధుతకేసరః. 18.

ఓం క్షణేన తద్బలం సర్వం, క్షయం నీతం మహాత్మనా
తేన కేసరిణా దేవ్యా, వాహనేనాతికోపినా. 19.

ఓం శ్రుత్వా త మసురం దేవ్యా. నిహతం ధూమ్రలోచనం
బలంచ క్షయితం కృత్స్నం, దేవీ కేసరిణా తతః. 20.

ఓం చుకోప దైత్యాధిపతిః, శుంభః ప్రస్ఫురితాధరః
ఆజ్ఞాపయామాస చ తౌ. చండముండౌ మహాసురౌ. 21.

ఓం హే చండ ! హే ముండ ! బలైః, బహుభిః పరివారితౌ
తత్ర గచ్ఛతః గత్వాచ, సా సమానీయతాం లఘు. 22.

ఓం కేశేష్వాకృష్య బధ్వావా, యది వః సంశయో యుధి
త దాశేషాయుధైః సర్వైః. అసురైః వినిహన్యతాం. 23.

ఓం తస్యాం హతాయాం దుష్టాయాం, సింహేచ వినిపాతితే
శీఘ్ర మానీయతాం బధ్వా, గృహీత్వాతా మథాంబికాం. 24.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
ధూమ్రలోచన వధోనామ షష్ఠోఽధ్యాయః

ఉవాచ మంత్రాః 4. ఏవం 24.
శ్లోకమంత్రాః 20, ఏవమాదితః 412.

18. కొందరి చేతులు. తలలు చిందరవందర చేసెను. కొందరి కుత్తుకలు కొఱికి రక్తము గుటగుట త్రావెను.

19. ఒక్కక్షణములో ఆ కోపించిన సింహము రాక్షస సైన్యము నంతటిని నాశముచేసెను.

20. ధూమ్రలోచనుఁడు దేవిచే చనిపోవుటయు, సింహముతో సైన్యమంతయు చంపఁబడుటయు.

21. రాక్షసరాజు విని కోపముతో పెదవులదరునట్లు చండ ముండులను మహాసురుల నిట్లాజ్ఞాపించెను.

22. ఓరీ చండా ! ముండా ! మీరు పెద్ద సైన్యముతోకూడ నటకేగి ఆ ఆడుదానిని త్వరగా తేవలయును.

23. తలపట్టి యీడ్చియో, త్రాళ్ళతో కట్టియో, మీ కనుమానమైన యుద్ధమున ఆయుధములతో చంపుడు.

24. ఆ దుష్టురాలు, సింహము, చచ్చినయెడల కట్టి త్వరగా నా దగ్గరకు తీసికొనిరండు.

షష్ఠాధ్యాయము.

సప్తమోఽధ్యాయః

ఓం ఋషి రువాచ :— 1.

ఓం ఆజ్ఞప్తా స్తే తతో దైత్యాః, చండముండ పురోగమాః
చతురంగ బలోపేతా, యయు రభ్యుద్యతాయుధాః. 2.

ఓం దదృశు స్తే తతో దేవీం, ఈష ద్ధాసాం వ్యవస్థితాం
సింహ స్యోపరి శైలేంద్ర, శృంగే మహతి కాంచనే. 3.

ఓం తే దృష్ట్వా తాం సమాదాతుం, ఉద్యమం చక్రు రుద్యతాః
ఆకృష్టచాపాసిధరాః, తథాన్యే తత్సమీపగాః. 4.

ఓం తతః కోపం చకారోచ్చైః, అంబికా తా నరీన్ప్రతి
కోపేన చాస్యావదనం, మషీవర్ణ మభూత్తదా. 5.

ఓం భ్రుకుటీకుటిలాత్ తస్యాః, లలాట ఫలకాత్ ద్రుతం
కాళీకరాళవదనా, వినిష్క్రాంతాఽసి పాశినీ. 6.

ఓం విచిత్ర ఖట్వాంగధరా, నరమాలా విభూషణా
ద్వీపి చర్మ పరీధానా, శుష్కమాంసాతి భైరవా. 7.

ఓం అతివిస్తారవదనా, జిహ్వాలలనభీషణా
నిమగ్నా రక్తనయనా, నాదాపూరిత దిఙ్ముఖా. 8.

ఓం సా వేగే నాభిపతితా, ఘాతయంతీ మహాసురాన్
సైన్యే తత్ర సురారీణా, మభక్షయత తద్బలం. 9.

ఓం పార్ష్ణిగ్రాహాంకుశగ్రాహి, యోధఘంటా సమన్వితాన్
సమాదా యైకహస్తేన, ముఖే చిక్షేప వారణాన్. 10.

ఓం తథైవ యోధం తురగై, రథం సారథినా సహ
నిక్షిప్య వక్త్రే దశనైః, చర్వయం త్యతిభైరవం. 11.

సప్తమాధ్యాయము

1. ఋషి యిట్లను.
2. శంభునిచే ఆజ్ఞాపింపఁబడిన యసురులు చండముండులను వెంబడించి చతురంగబలముతో ఆయుధముల చేతులతో నెత్తిపట్టుకొని దేవిదగ్గరకు వెడలిరి.
3. హిమవత్పర్వతముమీద కాంచన శిఖరమునందు సింహవాహనముపై చిఱునగవుతో నున్న దేవిని వారు చూచిరి.
4. చూచినతోడనే ధనుస్సుల గుణములను లాగి కత్తులుచేబూని దేవిని పట్టుకొనఁబూని కొందరు సమీపించిరి.
5. ఆ యంబిక వారిపై మిక్కిలి కోపము వహించెను. దానితో ఆమె ముఖము మసిరంగు దాల్చెను.
6. ఆ దేవియొక్క వంకరగా భయంకరమైన బొమముడితోడి నొసటి నుండి కాళియనుశక్తి ఆవిర్భవించెను.
7. కాళి కత్తి, పాశము, వింతయైన మంచపుకోడు ఆయుధములు, మనుష్యుల తలపుఱ్ఱెల ఆభరణములు, పులిచర్మపువస్త్రముధరించి మాంసములేని అస్థిపంజరమువలె మిక్కిలి భయంకరమైనదియు,
8. మిక్కిలి వెడదగా నోరుతెరచి, నాలుక నల్లార్చుచు లోతైన చింత నిప్పులవంటి కనులతో, దిక్కులనింపు పెడబొబ్బలు పెట్టునదియై.
9. మహా వేగముతో రాక్షస సైన్యమును చంపుచు భక్షించుచుండెను.
10. ఏనుగులను, వెంటవచ్చు సైనికులను, మావటీలను, దానిపైనున్న యోధులనుగంటలతోకూడ ఒకచేతనే గ్రహించి అట్లేనోటవేసికొనెను.
11. అట్లే గుఱ్ఱములు సారథులతోకూడ రథములను నోటబెట్టుకొని పండ్లతో గఱక్కున నమలెను.

ఓం ఏకం జగ్రాహ కేశేషు, గ్రీవాయా మథ చాపరం
పాదే నాక్రమ్య చైవాన్యం, ఉరసాన్య మపోథయత్. 12.

ఓం తై ర్ముక్తానిచ శస్త్రాణి, మహాస్త్రాణి, తథా సురైః
ముఖేన జగ్రాహ రుషా, దశనై ర్మథితా న్యపి. 13.

ఓం బలినాం తద్బలం సర్వ, మసురాణాం నిపాతతం
మమ ర్దాభక్షయ చ్చాన్యాన్, అన్యాం శ్చాతాడయత్తదా. 14.

ఓం అసినా నిహతాః కేచిత్ కేచిత్ ఖట్వాంగ తాడితాః
జగ్ము ర్వినాశ మసురా, దంతాగ్రాభిహతా స్తథా. 15.

ఓం క్షణేన తద్బలం సర్వం, అసురాణాం నిపాతితం
దృష్ట్వా చండోఽభిదుద్రావ, తాం కాళీ మతిభీషణాం. 16.

ఓం శరవర్షైః మహాభీమైః, భీమాక్షీం తాం మహాసురః
ఛాదయామాస చక్రైశ్చ, ముండః క్షిప్తైః సహస్రశః. 17.

ఓం తాని చక్రాణ్యనేకాని, విశమానాని తన్ముఖం
బభు ర్యథార్క-బింబాని, సుబహూని ఘనోదరం. 18.

ఓం తతో జహా సాతిరుషా, భీమం భైరవనాదినీ.
కాళీ కరాళవక్త్రాంత, ర్దుర్దర్శ దశనోజ్జ్వలా. 19.

ఓం ఉత్థాయచ మహాసిం-హం, దేవీ చండ మధావత
గృహీత్వా చాస్య కేశేషు, శిర స్తేనాసినా చ్ఛినత్. 20.

ఓం అధ ముండోఽ భ్యధావత్తాం, దృష్ట్వా చండం నిపాతితం
త మ ప్యపాతయ ద్భూమౌ, సా ఖడ్గాభిహతం రుషా. 21.

ఓం హతశేషం తత సైన్యం, దృష్ట్వా చండం నిపాతితం
ముండంచ సుమహావీర్యం, దిశో భేజే భయాతురం. 22.

12. సైనికులలో నొక్కొక్కని జుట్టుపట్టుకొని లాగి, గొంతు పిడిచి నొక్కి, కాళ్ళుపట్టి యీడ్చి, గుండెలపై గ్రుద్ది చంపెను.

13. రాక్షసులచే విడువబడిన శస్త్రాస్త్రములను నోటబట్టి పండ్లతో పిండి చేసెను.

14. ఇట్లు బలవంతమైన వారి బలమునంతటిని పడఁగొట్టి, నమలిమ్రింగి, అణచివేసెను.

15. కొందఱను కత్తితోనఱికి, కొందఱిని మంచపుకోటితో మర్దించి, పంటి క్రింద పడవేసి పాడుచేసెను.

16. క్షణములో తమ సైన్యమంతయు తరిగిపోవుట చూచి చండుడు ఆ భీకర కాళిపై నుఱికెను.

17. చండుడు క్రూర బాణవర్షముతోను, ముండుడు వేనవేలు చక్రముల తోను కాళిని కప్పివైచిరి.

18. ఆ చక్రాయుధములన్నియు కాళినోట ప్రవేశించునపుడు అనేక సూర్య బింబములు మేఘగర్భమునకు పోవుచున్నట్లుండెను.

19. అపుడు ఆ కాళి అతికోపముతో మృత్యుగహ్వరముబోని వెఱ కిరవగు తననోటిలోని కనులు మిఱుమిట్లుకొలుపు కాంతులతో దంతము లగ పడునట్లు వికటముగా నవ్వెను.

20. తన చేతిలోని కత్తిని పైకెత్తి—హుంకరించి, చండునిజుట్టు ఒకచేత పిడికిటబట్టి, మరొకచేతి ఖడ్గముతో వానితల కఱక్కున తరిగెను.

21. చండుడు పడిపోవుటచూచి ముండుడు కాళిపైకి రాగా, ఆమె వానిని కత్తితో నేలగూల్చెను.

22. చండముండులు పడిపోవుటచూచి చావగా మిగిలినసైన్యము బెదరి దిక్కుకొకడుగా పరుగెత్తెను.

ఓం శిర శ్చండస్య కాళీచ, గృహీత్వా ముండ మేవచ
ప్రాహ ప్రచండాట్టహాస, మిశ్ర మభ్యేత్యచండికాం. 23.

ఓం మయా త వాత్రోపహృతౌ, చండముండౌ మహాపశూ
యుద్ధయజ్ఞే స్వయం శుభం, నిశుంభంచ హనిష్యసి. 24.

ఓం ఋషి రువాచ :— 25.

ఓం తావానీతౌ తతో దృష్ట్వా, చండముండౌ మహాసురౌ
ఉవాచ కాళీం కల్యాణీ, లలితం చండికా వచః. 26.

ఓం యస్మా చ్చండంచ ముండంచ, గృహీత్వా త్వ ముపాగతా
చాముండేతి తతో లోకే, ఖ్యాతా దేవీ భవిష్యసి. 27.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
చండముండవధోనామ సప్తమోఽధ్యాయః

ఉవాచమంత్రాః	2.	ఏవం	27.
శ్లోకాః	25.	ఏవమాదితః	439.

అష్టమోఽధ్యాయః

ఓం ఋషి రువాచ :— 1.

ఓం చండేచ నిహతే దైత్యే, ముండేచ వినిపాతితే
బహుళేషుచ సైన్యేషు, క్షయితే ష్వసురేశ్వరః. 2.

ఓం తతః కోపపరాధీన, చేతాః శుభః ప్రతాపవాన్
ఉద్యోగం సర్వసైన్యానాం, దైత్యానా మాదిదేశహ. 3.

23. కాళియు చండముండుల తలలు రెండుచేతుల పట్టుకొని చండికనుచేరి వికటముగా నవ్వుచు నిట్లనెను.

24. చండికా! ఈ యుద్ధమనెడి యజ్ఞమునందు నీకోసమై నేనీచండముండులనెడి పశువులను తెచ్చితిని. ఇఁక నీవు శుంభనిశుంభులను స్వయముగ చంపవలసియున్నది.

25. ఋషి యిట్లను.

26. కాళి తెచ్చిన చండముండులను చూచి చండీదేవి ఆమెతో లలితముగా నిట్లు పలికెను.

27. దేవీ! నీవీ చండుని ముండుని తీసికొని వచ్చితివి కనుక మున్ముందు లోకములో చాముండ అని ఖ్యాతి నందఁగలుగుదువు.

సప్తమాధ్యయము.

అష్టమాధ్యయము

1. ఋషి యిట్లను.

2. చండుడు ముండుడు చచ్చుట, చాలవరకు సైన్యము నశించుటచూచి.

3. ప్రతాపవంతుడైన శుంభుఁడు కోపపరవశుఁడయి, తమ సర్వసైన్యములకును దేవితో యుద్ధముచేయ నాజ్ఞాపించెను.

ఓం అద్య సర్వబలైః దైత్యాః, షడశీతి రుదాయుధాః
కంబూనాం చతురాశీతిః, నిర్యాంతు స్వబలైర్యుతః. 4.

ఓం కోటివీర్యాణి పంచాశత్, అసురాణాం కులాని వై
శతం కులాని ధౌమ్రాణాం, నిర్గచ్ఛంతు మమాజ్ఞయా. 5.

ఓం కాలకా దౌర్హృదా మౌర్యాః, కాలకేయా స్తథాసురాః
యుద్ధాయ సజ్జా నిర్యాంతు, ఆజ్ఞయా త్వరితా మమ. 6.

ఓం ఇత్యాజ్ఞా ప్యాసురపతిః, శుంభో భైరవశాసనః
నిర్జగామ మహాసైన్య, సహస్రైః బహుభిర్వృతః. 7.

ఓం ఆయాంతం చండికా దృష్ట్వా, తత్సైన్య మతిభీషణం
జ్యాస్వనైః పూరయామాస, ధరణీగగనాంతరం. 8.

ఓం తత స్సింహో మహానాద, మతీవ కృతవాన్ నృప!
ఘంటాస్వనేన తన్నాద, మంబికా చోపబృంహయత్. 9.

ఓం ధనుర్జ్యా సింహఘంటానాం, నాదాపూరిత దిఙ్ముఖా
నినాదైః భీషణైః కాళీ, జిగ్యే విస్తారితాననా. 10.

ఓం తం నినాద ముపశ్రుత్య, దైత్యసైన్యైః చతుర్దిశం
దేవీ-సింహ స్తథా కాళీ, సరోషైః పరివారితాః. 11.

ఓం ఏతస్మి న్నంతరే భూప! వినాశాయ సురద్విషాం
భవా యామరసింహానా, మతివీర్య బలాన్వితాః. 12.

ఓం బ్రహ్మేశ గుహ విష్ణూనాం, తథేంద్రస్య చ శక్తయః
శరీరేభ్యో వినిష్క్రమ్య, తద్రూపైః చండికాం యయుః. 13.

ఓం యస్య దేవస్య యద్రూపం, యథాభూషణవాహనం
తద్వ దేవహి తచ్ఛక్తిః, అసురాన్ యోద్ధు మాయయౌ, 14.

4. ఇప్పుడే తమ సమస్త బలముతో దైతేయు లెనుబది ఆఱుగురును, కంబులు ఎనుబదినలుగురును, ఆయుధము లెత్తుకొని యుద్ధమునకు వెడలవలసినది.

5. ఏబదికోట్లు వీర్యులకులములును, నూఱుకులముల ధౌమ్రులును నా ఆజ్ఞతో బయలుదేరవలసినది.

6. కాలకులు, దౌర్హృదులు, మౌర్యులు, కాలకేయులు అనుపేర్ల రాక్షసులును నా ఆజ్ఞతో వెంటనే నడవవలసినది.

7. ఉగ్రశాసనుడగు శుంభు డిట్లాజ్ఞాపించి, తాను స్వయముగ వేలసంఖ్యల మహాసైన్యముతో బయలుదేరెను.

8. అట్లు వచ్చుచున్న మిక్కిలిభయంకరమగు ఆ రాక్షససైన్యమునుచూచి చండిక తనచేతిలోని వింటినారి చప్పుడుఁతో భూమి ఆకాశమధ్యమును నింపెను.

9. రాజా ! (సురథుఁడా !) అపుడు సింహము గొప్పగా గర్జించెను. దేవి ఘంటాధ్వనితో దానిని పెద్దచేసెను.

10. కాళి తననోరు విస్తారముగాతెరచి పై వింటినారియొక్క, సింహము యొక్క, ఘంటయొక్క అన్నిటియొక్క ధ్వనితానేచేయుచు తెలియబడెను.

11. దైత్యసైన్యములు ఆ కాళి కేకలువిని నాలుగు దిక్కులనుండి వచ్చి దేవిని సింహమును కాళిని చుట్టుముట్టెను.

12. రాజా ! ఆ సమయమందె రాక్షసుల వినాశము కొఱకును, దేవత శ్రేష్ఠుల అభివృద్ధికొఱకును.

13. బ్రహ్మ, శివ, స్కంద, విష్ణు, ఇంద్రులయొక్క శక్తులు అతివీర్యబలములతో వారి శరీరములనుండి వెడలివచ్చి చండికను చేరిరి.

14. ఏ దేవున కేరూపము ఏ భూషణము ఏ వాహనము లుండునో అదేరీతి గనే ఆయాశక్తులు అసురులతో యుద్ధము చేయవచ్చెను.

ఓం హంసయుక్త విమానాగ్రే, సాక్షసూత్ర కమండలుః
ఆయాతా బ్రహ్మణః శక్తిః, బ్రహ్మాణీ సాఽభిధీయతే. 15.

ఓం మాహేశ్వరీ వృషారూఢా, త్రిశూల వరధారిణీ.
మహాహివలయా ప్రాప్తా, చంద్రరేఖా విభూషణా. 16.

ఓం కౌమారీ శక్తిహస్తాచ, మయూరవరవాహనా
యోద్ధు మభ్యాయయౌ దైత్యాన్, అంబికా గుహరూపిణీ. 17.

ఓం తథైవ వైష్ణవీశక్తిః, గరుడోపరిసంస్థితా
శంఖ చక్ర గదా శార్ఙ్గ, ఖడ్గహస్తాఽభ్యుపాయయౌ. 18.

ఓం యజ్ఞవారాహ మతులం, రూపం యా బిభ్రతో హరేః
శక్తి స్సా ప్యాయయౌతత్ర, వారాహీం బిభ్రతీ తనుం. 19.

ఓం నారసింహీ నృసింహస్య. బిభ్రతీ సదృశం వపుః
ప్రాప్తా తత్ర సటాక్షేప, క్షిప్త నక్షత్ర సంహతిః. 20.

ఓం వజ్రి హస్తా తథై వేంద్రీ, గజరాజోపరి స్థితా
ప్రాప్తా సహస్రనయనా. యథాశక్రి స్తథైవసా. 21

ఓం తతః పరివృత స్తాభి, రీశానో దేవశక్తిభిః
హన్యంతా మసురాశ్శీఘ్రం, మమప్రీత్యాహ చండికాం. 22.

ఓం తతో దేవీశరీరాత్తు, వినిష్క్రాంతా తిభీషణా
చండికాశక్తి రత్యుగ్రా, శివాశత నినాదినీ. 23.

ఓం సాచాహ ధూమ్రజటిలం, ఈశాన మపరాజితా
దూతత్వం గచ్ఛ భగవన్ !, పార్శ్వం శుంభనిశుంభయోః. 24.

ఓం బ్రూహి శుభం నిశుంభంచ, దానవా వతిగర్వితౌ
యేచాన్యే దానవా స్తత్ర. యుద్ధాయ సముపస్థితాః. 25.

15. బ్రహ్మయొక్క శక్తి హంసలఁబూనిచిన విమానమెక్కి జపమాలయు కమండలువు తాల్చి, బ్రిహ్మాణియను పేరుతో వచ్చెను.

16. మాహేశ్వరి వృషభమునెక్కి త్రిశూలాయుధము ధరించి పాఁప (పాము) కంకణములతో, జాబిలిరేక తొడవుగా వచ్చెను.

17. కౌమారి శక్త్యాయుధము చేతఁబూని, నెమలివాహనముపై కుమార స్వామి ఆకారముతో అరుదెంచెను.

18. వైష్ణవి గరుడవాహనముపై శంఖము, చక్రము, గద, శార్ఙ్గము (వింటిపేరు) చేతులలో ధరించి ఏతెంచెను.

19. హరియొక్క యజ్ఞవరాహరూపము దాల్చినశక్తి వారాహి నామముతో వచ్చెను.

20. నరసింహస్వామితో సమానమైన శరీరము తాలిచి నారసింహి మూపు మీది కేసరముల విదిలించుటతో నక్షత్రములరాల్చుచు నచటికివచ్చెను.

21. ఐంద్రి, వజ్రహస్తయు, గజవాహనయు, సహస్రినయనయు అగుచు నింద్రునివలెనే అరుదెంచెను.

22. ఆ దేవశక్తులతోకూడి ఈశానుడు (శివుడు) అక్కడికివచ్చి చండికతో 'నాకు పీ్రితిగా ఈ రాక్షసులనందరిని త్వరగా చంపు' మని చెప్పెను.

23. అపుడు దేవి శరీరమునుండి మిక్కిలి భీషణమైన ఒకశక్తి ఘోర ముగా నూఱంతల ధ్వనితో నుద్భవించెను.

24. ఆ చండీశక్తి ధూమ్రివర్ణపు జడలుగల శివునితో 'భగవానుడా! నీవు శుంభ నిశుంభులకడకు దూతగా' పొమ్ము.

25. అతి గర్వితులైన శుంభ నిశుంభులతోను, ఇంకను ఆవైపు యుద్ధము నకై చేరియుండిన దనుజులతోను ఇట్లు చెప్పుము.

ఓం త్రైలోక్య మింద్రో లభతాం, దేవాస్సంతు హవిర్భుజః
యూయం ప్రయాత పాతాళం, యది జీవితు మిచ్ఛథ. 26.

ఓం బలావలేపా దథచేత్, భవంతో యుద్ధకాంక్షిణః
త దాగచ్ఛత; తృప్యంతు, మచ్ఛివాః పిశితేన వః. 27.

ఓం యతో నియుక్తో దౌత్యేన, తయాదేవ్యా శివ స్స్వయం
శివదూతీతి లోకేఽస్మిన్, తత స్సాఖ్యాతి మాగతా. 28.

ఓం తేపి శ్రుత్వా వచో దేవ్యాః, శర్వాఖ్యాతం మహాసురాః
అమర్షాపూరితా జగ్ముః, యతః కాత్యాయనీ స్థితా. 29.

ఓం తతః ప్రథమ మేవాగ్రే, శరశక్త్యృష్టి వృష్టిభిః
వవర్షు రుద్ధతా మర్షాః, తాందేవీ మమరారయః. 30.

ఓం సాచ తాన్ ప్రహితాన్ బాణాన్, శూలశక్తి పరశ్వథాన్
చిచ్ఛేద లీలయాధ్మాత, ధనుర్ముక్తైః మహేషుభిః. 31.

ఓం తస్యాగ్రత స్తథా కాళీ, శూలపాత విదారితాన్
ఖట్వాంగపోథితాం శ్చారీన్, కుర్వంతీ వ్యచరన్ తదా. 32.

ఓం కమండలు జలాక్షేప, హతవీర్యాన్ హతౌజసః
బ్రహ్మాణీ చాకరోత్ శత్రూన్, యేన యేనస్మ ధావతి. 33.

ఓం మాహేశ్వరీ త్రిశూలేన, తథా చక్రేణ వైష్ణవీ
దైత్యాన్ జఘాన కౌమారీ, తథా శక్త్యాఽతికోపనా. 34.

ఓం ఐంద్రీ కులిశపాతేన, శతశో దైత్యదానవాః
పేతు ర్విదారితాః పృథ్వ్యాం, రుధిరౌఘ ప్రవర్షిణః. 35.

ఓం తుండప్రహారవిధ్వస్తా, దంష్ట్రాగ్రక్షత వక్షసః
వారాహమూర్త్యా న్యపతన్, చక్రేణ చ విదారితాః. 36.

26. మీరు బ్రతుకదలచితిరేని పాతాళమునకు తరలిపొండు. ఇంద్రుడు ముల్లోకముల నేలనిండు. దేవతలకు యజ్ఞభాగముల లభింపనిండు.

27. బలగర్వముతో మీరు యుద్ధమునే కోరినయెడల వెడలిరండు. నా శివ శక్తులు మీ మాంసములతో తనివి నొందఁగలవు.

28. అట్లు ఆ దేవి శివుని తనదూతగా చేసికొనుటతో అప్పటినుండి ఆదేవికి 'శివదూతి' యని పేరుకల్గెను.

29. శుంభాదులు శివునివలన ఆ దేవి చెప్పిపంపిన పలుకులువిని బలముతోడి రోషమువహించి యుద్ధమునకే కాత్యాయని (దేవి) యున్నవైపుకేగిరి.

30. రాక్షససైన్యములే మొదట దేవిపైని కోపపూర్ణులై బాణ, శక్తి, ఖడ్గాది ఆయుధముల వర్షము కురియించిరి.

31. ఆ దేవి వారు ప్రయోగించిన ఆయుధములను తన ధనుస్సునుండి వెడలించిన బాణములతో విలాసముగా విరిచివైచెను.

32. చండికయొక్క ముందుభాగమున కాళి శూలముతోను ఖట్వాంగముతోను (మంచపుకోడు) కొట్టి రాక్షసులను చంపుచు సంచరించెను.

33. బ్రహ్మాణి తాను పోయినంతదూరము తన కమండలువులోని జలము చల్లుటతో శత్రువుల బలవీర్యములను హరించుచుండెను.

34. మాహేశ్వరి త్రిశూలముతోను, వైష్ణవి చక్రముతోను, కౌమారి శక్తితోను రాక్షసుల చంపిరి.

35. ఐంద్రి, వజ్రాయుధ ప్రయోగముతో నూర్లకొలది దైత్యులను దానవులను నెత్తురులు కక్కించి నేలఁబడఁగొట్టెను.

36. వారాహి తనతొండము (ముట్టె) తో త్రోచి, దంతములతో రొమ్ములు చీల్చి, చక్రముతో విదళించి శత్రువుల సమయించెను.

ఓం నఖైః విదారితాన్ శ్చాన్యాన్, భక్షయంతీ మహాసురాన్
నారసింహీ చచారాజౌ, నాదాపూర్ణ దిగంతరా. 37.

ఓం చండాట్టహాసై రసురాః, శివదూత్యభిదూషితాః
పేతుః పృథివ్యాం పతితాన్, తాం శ్చకారాథ సాతదా. 38.

ఓం ఇతి మాతృగణం క్రుద్ధం, మర్దయంతం మహాసురాన్.
దృష్ట్వాఽ భ్యుపాయై ర్వివిధైః, నేశుః దేవారిసైనికాః. 39.

ఓం పలాయనపరాన్ దృష్ట్వా, దైత్యాన్ మాతృగణార్దితాన్
యోద్ధు మభ్యాయయౌ క్రుద్ధో, రక్తబీజో మహాసురః. 40.

ఓం రక్తబిందు ర్యదాభూమౌ, పతత్యస్య శరీరతః
సముత్పతతి మేదిన్యాం, తత్ప్రమాణో మహాసురః. 41.

ఓం యుయుధే స గదాపాణిః, ఇంద్రశక్త్యా మహాసురః
తతశ్చైంద్రీ స్వవజ్రేణ, రక్తబీజ మతాడయత్. 42.

ఓం కులిశే నాహతస్యాశు, బహుసుస్రావ శోణితం
సముత్తస్థుః తతోయోధాః, తద్రూపాః తత్పరాక్రమాః. 43.

ఓం యావంతః పతితాస్తస్య, శరీరా ద్రక్తబిందవః
తావంతః పురుషాజాతాః; తద్వీర్య బలవిక్రమాః. 44.

ఓం తే చాపి యుయుధు స్తత్ర, పురుషా రక్తసంభవాః
సమం మాతృభి రత్యుగ్ర, శస్త్రపాతాతి భీషణం. 45.

ఓం పునశ్చ వజ్రపాతేన, క్షత మస్య శిరో యదా
వవాహ రక్తం; పురుషాః, తతో జాతా స్సహస్రశః. 46.

ఓం వైష్ణవీ సమరే చైనం; చక్రేణాభి జఘానహ
గదయా తాడమాయాస; ఐంద్రీ త మసురేశ్వరం. 47.

37. నారసింహి గర్జనలతో దిక్కులు పిక్కటిల్లినట్లు రక్కసుల గోళ్ళతో అక్కి మెక్కుచు విహరించెను.

38. శివదూతి వెఱపుగఱపు నట్టహాసములతో శత్రుసైన్యము స్పృహతప్పి నేల కొఱగునట్లు చేసెను.

39. ఇట్లు మాతృగణము కోపించి అనేకోపాయములతో రక్కసుల నుక్కడచుట చూచి, సైనికులు పిక్కబలము చూపిరి.

40. బ్రాహ్మ్యాది మాతృగణముతో పీడింపఁబడి పరుగెత్తుచున్న సైనికుల చూచి రక్తబీజుడను రాక్షసుడు దేవితో పోరుటకై ఎదురయ్యెను.

41. వాని శరీరమునుండి ఒక్క నెత్తురుచుక్క నేలపై పడునప్పటికి వాని యంతటి మహాసురుఁడు పుట్టుకొని వచ్చెను.

42. రక్తబీజుఁడు గద చేతఁబూని ఇంద్రశక్తితో పోరెను. ఐంద్రి తన వజ్రిముతో వానిని కొట్టెను.

43. వాని శరీరమునుండి నెత్తురు దండిగాకారెను. దానినుండి వానిరూపము వానివంటి పరాక్రమము కలిగిన యోధులు జనించిరి.

44. వాని శరీరమునుండి ఎన్ని నెత్తురుచుక్కలు నేలరాలెనో అందఱు వాని వంటి పురుషులు పుట్టిరి.

45. ఆ నెత్తురునుండి క్రొత్తగాపుట్టిన పురుషులు మాతృగణముతో ఘోర శస్త్రములతో భయంకరముగ యుద్ధము సలిపిరి.

46. ఐంద్రి రక్తబీజుని శిరముపై మరల వజ్రముతో ప్రహరించెను. రక్తము వెల్లువగా ప్రవహించెను. అందునుండి వేనకువేలు పురుషులు పుట్టుకొని వచ్చిరి.

47. ఐంద్రితో పోరుచున్న రక్తబీజుని వైష్ణవి తనచక్రిముతోను, గద తోను కొట్టి దట్టించెను.

ఓం వైష్ణవీ చక్రభిన్నస్య, రుధిరస్రావ సంభవైః
సహస్రశో జగద్వ్యాప్తం, తత్ప్రమాణైః మహాసురైః. 48.

ఓం శక్త్యా జఘాన కౌమారీ, వారాహీ చ తథాసినా
మాహేశ్వరీ త్రిశూలేన, రక్తబీజం మహాసురం. 49.

ఓం స చాపి గదయా దైత్యః, సర్వా ఏవాహనత్ పృథక్
మాతౄః కోపసమావిష్టో, రక్తబీజో మహాసురః. 50.

ఓం తస్యాహతస్య బహుధా, శక్తిశూలాదిభి ర్భువి
పపాత యో వై రక్తౌఘః, తేనాసన్ శతశోఽసురాః. 51.

ఓం తైశ్చాసురాసృక్ సంభూతైః, రసురైః సకలం జగత్
వ్యాప్త మాసీత్; తతో దేవా, భయ మాజగ్ము రుత్తమం. 52.

ఓం తాన్ విషణ్ణాన్ సురాన్ దృష్ట్వా, చండికా ప్రాహ సత్వరా
ఉవాచ కాళీం చాముండే! విస్తీర్ణం వదనంకురు. 53.

ఓం మచ్ఛస్త్రపాత సంభూతాన్, రక్తబిందూన్ మహాసురాన్
రక్తబిందోః ప్రతీచ్ఛ త్వం, వక్త్రేణానేన వేగితా, 54.

ఓం భక్షయంతీ చర రణే, తదుత్పన్నాన్ మహాసురాన్
ఏవ మేషః క్షయం దైత్యః, క్షీణరక్తో గమిష్యతి. 55.

ఓం భక్ష్యమాణాః త్వయాచోగ్రా, న చోత్పత్స్యంతిచాపరే
ఇత్యుక్త్వా తాం తతోదేవీ, శూలేనాభిజఘాన తం. 56.

ఓం ముఖేన కాళీ జగృహే, రక్తబీజస్య శోణితం
తతోఽసా వాజఘానాథ, గదయా తత్ర చండికాం. 57.

ఓం నచాస్యా వేదనాం చక్రే, గదాపాతోఽల్పికా మపి
తస్యా హతస్య దేహాత్తు, బహుసుస్రావ శోణితం. 58.

48. వైష్ణవీచక్రముతో చీల్చబడిన రక్తబీజుని రక్తమునుండి పుట్టిన వేలాది పురుషులతో జగము నిండిపోయెను.

49. కౌమారి శక్త్యాయుధముతోను, వారాహి ఖడ్గముతోను, మాహేశ్వరి త్రిశూలముతోను, రక్తబీజుని ప్రహరించిరి.

50. రక్తబీజుడు కోపముతో ఆ మాతల ఒక్కొక్కరిని వేయువేయుగా నందరిని గదతో కొట్టెను.

51. శక్తి శూలము మొదలగు ఆయుధములతో చాలగా కొట్టబడిన రక్తబీజుని యొడలినుండి కారినరక్తముతో నూర్ల కొలదిరాక్షసులు పుట్టిరి.

52. వారందరితో జగమంతయు వ్యాపింపబడెను. అపుడు దేవతలందఱు మిక్కిలి భయమునొందిరి.

53. చండిక (కౌశికి) దుఃఖించుచున్న దేవతలనుచూచి త్వరపడి కాళితో ఇట్లుచెప్పెను. 'చాముండా ! నీ నోరు విస్తీర్ణము చేయుము.

54. నా శస్త్రము దెబ్బలతో జనించిన నెత్తురుచుక్కలను, వానినుండిపుట్టిన మహాసురులను నీ విప్పారిన నోటితో త్వరత్వరగా అందుకొనుము.

55. వానిని నమలి తినుచు యుద్ధమున సంచరింపుము. ఇట్లైన నా రాక్షసుడు నెత్తురుతగ్గి క్షయమునందును.

56. 'నీతో తినబడుచున్నవారు మరల పుట్టజాలరు.' ఇట్లు కాళితో పలికి తాను శూలముతో రక్తబీజుని పొడిచెను.

57. కాళి వాని రక్తమును నోట పీల్చెను. వాడును చండికను గదతో కొట్టెను.

58. వాని గదపెట్టు చండికకు ఇంచుకంతైన బాధ కలిగింపలేదు. వాని శరీరమునుండి నెత్తురు ఎక్కువగా స్రవించెను.

ఓం యత స్తత స్తద్వ క్త్రేణ, చాముండా సంప్రతీచ్ఛతి
ముఖే సముద్గతా యేఽస్యా, రక్తపాతా న్మహాసురాః. 59.

ఓం తాన్ చఖాదాథ చాముండా, పపౌ తస్యచ శోణితం
దేవీ శూలేన వజ్రేణ, బాణై రసిభి ఋష్టిభిః 60.

ఓం జఘాన రక్తబీజంతం, చాముండా పీతశోణితం
స పపాత మహీపృష్ఠే, శస్త్ర సంఘ సమాహతః. 61.

ఓం నీరక్త శ్చ మహీపాల !, రక్తబీజో మహాసురః
తత స్తే హర్ష మతులం, అవాపుః త్రిదశా నృప. 62.

ఓం తేషాం మాతృగణో జాతో, ననర్తాసృ ఙ్మదోద్ధతః. 63.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
రక్తబీజవధోనామ అష్టమోఽధ్యాయః

ఉవాచ మంత్రాః 1. ఏవం 63.
అర్ధమంత్రాః 1. ఏవమాదితః 502.
శ్లోకమంత్రాః 61.

నవమోఽధ్యాయః

ఓం రాజోవాచ :— 1.

ఓం విచిత్ర మిద మాఖ్యాతం, భగవన్ భవతా మమ
దేవ్యా శ్చరితమాహాత్మ్యం, రక్తబీజ వధాశ్రితం. 2.

ఓం భూయ శ్చేచ్ఛామ్యహం శ్రోతుం, రక్తబీజే నిపాతితే
చకార శుంభో యత్కర్మ, నిశుంభ శ్చాతికోపనః. 3.

59. ఎక్కడెక్కడ నెత్తురు స్రవించెనో దానినంతయు చాముండ (కాళి
తన నోటితో పీల్చుకొనుచుండెను.

60. వానిరక్తముతో పుట్టినవారినికూడ భక్షించుచుండెను. చండిక శూల
ద్యాయుధములతో.

61. కాళిచే త్రాగబడిన రక్తముగల రక్తబీజుని ప్రహరించెను. వాఁ
పెక్కు శస్త్రములతో కొట్టఁబడి భూమిపై పడిపోయెను.

62. రాజా ! అంత దేవతలందఱు మిక్కిలి సంతసించిరి.

63. మాతృగణము రక్తపాన మదవివశమై నృత్యము చేసెను.

అష్టమాధ్యాయము.

నవమాధ్యాయము.

1. రాజిట్లను.

2. భవగన్ ! దేవీచరిత్రము, మాహాత్మ్యము, చాలచిత్రమగు రక్తబీజ
వధకు సంబంధించినంతవరకు చెప్పితిరి.

3. రక్తబీజుడు పడిపోయినతరువాత శుంభుడును, అతికోపనుడు నిశుం
భుడును ఏమిచేసిరో ఇంకను వినగోరెదను.

ఓం ఋషి రువాచ :— 4.

ఓం చకార కోప మతులం, రక్తబీజే నిపాతితే
శుంభాసురో నిశుంభశ్చ, హతేష్వన్యేషు చాహవే. 5.

ఓం హన్యమానం మహాసైన్యం, విలోక్యామర్ష ముద్వహన్
అభ్యధావ న్నిశుంభోఽథ, ముఖ్యయాఽసుర సేనయా. 6.

ఓం తస్యాగ్రత స్తథాపృష్ఠే, పార్శ్వయోశ్చ మహాసురాః
సందష్టౌష్ఠపుటాః క్రుద్ధా, హతుం దేవీ ముపాయయుః. 7.

ఓం ఆజగామ మహావీర్యః, శుంభోఽపి స్వబలైః వృతః
నిహతుం చండికాం కోపాత్. కృత్వాయుద్ధంతు మాతృభిః. 8.

ఓం తతో యుద్ధ మతీ వాసీత్, దేవ్యాః శుంభనిశుంభయోః
శరవర్ష మతీ వోగ్రం, మేఘయో రివ వర్షతోః. 9.

ఓం చిచ్ఛే దాస్తాన్ శరాన్ తాభ్యాం, చండికా స్వశరోత్కరైః
తాడయామాస చాంగేషు, శస్త్రౌఘై రసురేశ్వరౌ. 10.

ఓం నిశుంభో నిశితం ఖడ్గం, చర్మ మాదాయ సుప్రభం
అతాడయణ్ మూర్ధ్నిసింహం. దేవ్యా వాహన ముత్తమం. 11.

ఓం తాడితే వాహనే దేవీ, క్షురప్రేణాసి ముత్తమం
నిశుంభస్యాశు చిచ్ఛేద, చర్మచాప్యష్ట చంద్రకం. 12.

ఓం ఛిన్నే చర్మణి ఖడ్గేచ, శక్తిం చిక్షేప సోఽసురః
తామ ప్యస్య ద్విధా చక్రే, చక్రేణాభిముఖాగతాం. 13.

ఓం కోపాధ్మాతో నిశుంభోథ, శూలం జగ్రాహ దానవః
ఆయాంతం ముష్టిపాతేన. దేవీ తచ్చా ప్యచూర్ణయత్. 14.

ఓం ఆవిద్యాథ గదాంసోఽపి, చిక్షేప చండికాం ప్రతి
సాఽపి దేవ్యా త్రిశూలేన, భిన్నా భస్మత్వమాగతా. 15.

4. ఋషి యిట్లను.

5. రక్తబీజుడును, ఇతరవీరులును చచ్చిపోగా శుంభనిశుంభులు దేవిపై అత్యంత ఆగ్రహము పూనిరి.

6. అప్పటికినీ చంపబడుచున్న తమ మహాసైన్యమునుచూచి నిశుంభుడు క్రోధముతో ముఖ్యమైన అసురసేనతోకూడి దేవికెదురుగాపరుగెత్తెను.

7. అతని వెనుకను, ముందును, ప్రక్కలను పేరుమోసిన రాక్షసులు క్రుద్ధులై పెదవులుకొఱకుచు దేవినిచంపఁబూని తోడ నడచిరి.

8. మహావీర్యుడయిన శుంభుడుకూడ తన సొంతసేనలతోకలిసి చండిక తోను, మాతలతోను యుద్ధమొనరించి చంపుటకుగా వెడలివచ్చెను.

9. అంత దేవికిని శుంభనిశుంభులకును పోరు ఘోరముగనయ్యెను. మేఘములు వర్షముకురియించునట్లు బాణములువిరివిగా నామెపైకుప్పించిరి.

10. దేవి వారి శరములను తన శరపరంపరలతో ఖండించి వారి దేహములందు బాణముల గ్రుచ్చెను.

11. నిశుంభుడు వాడియైన ఖడ్గమును, మెఱుగుడాలునుబూని దేవి వాహన సింహము తలపై కొట్టెను.

12. దేవి తనవాహనమును కొట్టినవాని కత్తిని, అష్టచంద్రకమను వాని డాలును తన వాడికత్తితో ముక్కలుముక్కలు చేసెను.

13. నిశుంభుడు డాలు విరిగిపోగా శక్తిని విసరెను. దేవియు తనపైకి వచ్చుదానిని చక్రముతో రెండుతుంటలు చేసెను.

14. నిశుంభుడు మండిపడుచు శూలము నెత్తికొనెను. దేవి దానిని తన పిడికిటితోనె పిండియొనర్చెను.

15. అంత వాడు గదను విసరగా చండిక త్రిశూలముతో దానిని విరుచుటే కాక బూది యొనరించెను.

ఓం తతః పరశుహస్తం తం, ఆయాంతం దైత్యపుంగవం
ఆహత్య దేవీ బాణౌఘైః, అపాతయుత భూతలే. 16.

ఓం తస్మిన్ నిపతితే భూమౌ, నిశుంభే భీమవిక్రమే
భ్రాత ర్యతీవ సంక్రుద్ధః, ప్రయయౌ హంతు మంబికాం. 17.

ఓం స రథస్థః తథాత్యుచ్చైః, గృహీత పరమాయుధైః
భుజై రష్టాభి రతులైః, వ్యాప్యాశేషం బభౌ నభః. 18.

ఓం త మాయాంతం సమాలోక్య, దేవీ శంఖ మవాదయత్
జ్యాశబ్దం చాపి ధనుషః, చకారాతీవ దుస్సహం. 19.

ఓం పూరయామాస కకుభో, నిజఘంటాస్వనేన చ
సమస్త దైత్య సైన్యానాం, తేజోవధ విధాయినా. 20.

ఓం తత స్సింహో మహానాదైః, త్యాజితేభమహామదైః
పూరయామాస గగనం, గాం తథైవ దిశోదశ. 21.

ఓం తతః కాళీ సముత్పత్య, గగనం క్ష్మా మతాడయత్
కరాభ్యాం తన్నినాదేన, ప్రాక్స్వనా స్తే తిరోహితాః. 22.

ఓం అట్టాట్టహాస మశివం, శివదూతీ చకారహ
తైః శ్శబ్దై రసురాః త్రేసుః, శుంభః కోపం పరం యయౌ. 23.

ఓం దురాత్మన్ ! తిష్ఠతిష్ఠేతి, వ్యాజహా రాంబికా యదా
తదా జయే త్యభిహితం, దేవై రాకాశ సంస్థితైః. 24.

ఓం శుంభే నాగత్య యాశక్తిః, ముక్తా జ్వాలాతిభీషణా
ఆయాంతీ వహ్నికూటాభా, సా నిరస్తా మహోల్కయా. 25.

ఓం సింహనాదేన శుంభస్య, వ్యాప్తం లోకత్రయాంతరం
నిర్ఘాతనిస్వనో ఘోరో, జితవా నవనీపతే! 26.

16. ఆమీద అసురుడు గండ్రగొడ్డలి చేతబట్టి వచ్చుచుండగా దేవి బాణ సమూహముతో వానిని భూమిపై మూర్ఛపోవునట్లు పడఁగొట్టెను.

17. నిశుంభుడు క్రిందబడి తెలివి తప్పగా శుంభుఁడు మిక్కిలి కోపించి అంబికపైకి చంపఁబోయెను.

18. శుంభుడు రథముపై నెక్కి పొడగాటి ఎనిమిది భుజములతో ఉత్తమాయుధముల ధరించి. ఆకాశమంతటను వ్యాపించి వెలిగెను.

19. అట్లువచ్చు వానిని చూచి దేవి శంఖమూదెను. వింటినారిని మిక్కిలి దుస్సహముగా మ్రోయించెను.

20. రాక్షససేనల కన్నింటికి తేజముతరిగించునట్లు. దేవి తన ఘంటా ధ్వనిని దిక్కులు పిక్కటిల్ల నింపెను.

21. సింహము కూడ ఏనుగుల మదము దిగజాఱునట్లు భూమి ఆకాశము దిక్కులు నిండునట్లు గర్జించెను.

22. అంతట కాళి రివ్వున ఆకాశమునకెగిరి, తనచేతులతో భూమిపై గట్టిగా తట్టెను. ఆశబ్దముతో అంతకుముందున్న ధ్వనులన్నియుఁ అస్తమించెను.

23. శివదూతి కీడును సూచించు బిట్టగునట్టహాసము చేయగా ఆధ్వనికి అసురులు వెఱచిరి. శుంభునకు పట్టరాని కోపము నెట్టుకొని వచ్చెను.

24. అంబిక 'ఓరీ దురాత్మా ! నిలు నిలు ! మని పలుకునంతలో. ఆకాశమందున్న దేవతలు దేవికి జయము పలికిరి.

25. శుంభుడు ప్రయోగించిన శక్తియను ఆయుధము అగ్గిముద్దవలె మంటలు క్రక్కుచు వచ్చుచుండగా దేవి దానిని ఉల్కావజ్రాయుధముతో ఉపసంహరించెను.

25. ఓ రాజా ! ముల్లోకములు శుంభుని సింహనాదములతో వ్యాపింపబడి యుండగా, దానిని ఆ వజ్రాయుధపు నిష్ఠురధ్వని జయించెను.

ఓం శుంభముక్తాన్ శరాన్ దేవీ, శుంభః తత్ప్రహితాన్ శరాన్
చిచ్ఛేద స్వశరై రుగ్రైః, శతశోఽథ సహస్రశః. 27.

ఓం తత స్సా చండికా క్రుద్ధా, శూలే నాభిజఘాన తం
స తదాభిహతో భూమౌ, మూర్ఛితో నిపపాతహ. 28.

ఓం తతో నిశుంభ స్సంప్రాప్య, చేతనా మాత్తకార్ముకః
అజఘాన శరై ర్దేవీం, కాళీం కేసరిణం తథా. 29.

ఓం పునశ్చ కృత్వా బాహూనా, మయుతం దనుజేశ్వరః
చక్రాయుతేన దితిజః, ఛాదయామాస చండికాం. 30.

ఓం తతో భగవతీ కృద్ధా, దుర్గా దుర్గార్తి నాశినీ
చిచ్ఛేద తాని చక్రాణి, స్వశరై స్సాయకాంశ్చతాన్. 31.

ఓం తతో నిశుంభో వేగేన, గదా మాదాయ చండికాం
అభ్యధావత వై హంతుం, దైత్యసేనాసమావృతః. 32.

ఓం తస్యాపతత ఏవాశు, గదాం చిచ్ఛేద చండికా
ఖడ్గేన శితధారేణ, స చ శూలం సమాదదే. 33.

ఓం శూలహస్తం సమాయాంతం నిశుంభ మరిమర్దనం
హృది వివ్యాధ శూలేన, వేగావిద్ధేన చండికా. 34.

ఓం భిన్నస్య తస్య శూలేన, హృదయా న్నిసృతోఽపరః
మహాబలో మహావీర్యః, తిష్ఠేతి పురుషో వదన్. 35.

ఓం తస్య నిష్క్రామతో దేవీ, ప్రహస్య స్వనవ త్తతః
శిర శ్ఛిచ్ఛేద ఖడ్గేన, తతోఽసా వపత ద్భువి. 3౬.

ఓం తత స్సింహ శ్చఖాదోగ్రి, దంష్ట్రాక్షుణ్ణశిరోధరాన్
అసురాన్ తాన్ తథాకాళీ, శివదూతీ తథా పరాన్. 37.

27. నూర్లకొలదిగా ప్రయోగింపఁబడిన శుంభుని బాణములను దేవియు, దేవిబాణములను శుంభుడును తమతమ బాణములతో త్రుంచివైచిరి.

28. అంత ఆచండిక మండిపడి శుంభుని శూలముతో పొడిచెను. వాడును స్మృతితప్పి నేలపైబడెను.

29. అప్పటికి నిశుంభుడు తెలివి తెచ్చుకొని తేరుకొని ధనుస్సుగైకొని బాణములతో చండికను-కాళిని సింహమును అమ్ములతో ముంచి యెత్తెను.

30. నిశుంభుడు మరల పదివేల చేతులు కల్పించుకొని. పదివేల చక్రములతో దేవిని కప్పివైచెను.

31. అంత భగవతి యగు దుర్గ వానిచక్రములను బాణములను అన్నింటిని తనబాణములతో విరిచివైచెను.

32. నిశుంభు డప్పు డతిశీఘ్రముగా గద నెత్తుకొని రాక్షససేనలతో పరివేష్టింపబడి దేవిని చంపుటకై పరువాఱెను.

33. మీదబడ వచ్చుచున్న వానిగదను వాడియంచు ఖడ్గముతో దేవి విరిచివైచెను. అంతవాడు వేంటనే శూలమును గైకొనెను.

34. శూలముతోవచ్చునిశుంభుని దేవియు తనశూలముతో వడిగా ఱొమ్మున గ్రుచ్చెను.

35. దేవి శూలముతోచీలిన నిశుంభుని హృదయమునుండి మఱొక మహాబలుడు నిలునిలుమని పలుకుచు బయలువెడలెను.

36. దేవి వానినిచూచి గట్టిగా నవ్వుచు ఖడ్గముతో వానితల నఱికెను. వాడును క్రిందఁబడెను.

37. అంత సింహము కొందఱురాక్షసుల తలలను కోఱలతోకొఱికి నమలి మ్రింగెను. కాళియు శివదూతియు నట్లే మరికొందఱ భక్షించిరి.

ఓం కౌమారీ శక్తి నిర్భిన్నాః కేచి న్నేశు ర్మహాసురాః
బ్రహ్మాణీ మంత్రపూతేన, తోయేనాన్యే నిరాకృతాః. 38.

ఓం మాహేశ్వరీ త్రిశూలేన, భిన్నాః పేతు స్తథాపరే
వారాహీ తుండఘాతేన, కేచిత్ చూర్ణీకృతా భువి. 39.

ఓం ఖండం ఖండం చ చక్రేణ, వైష్ణవ్యా దానవాః కృతాః
వజ్రేణ చైంద్రీహస్తాగ్ర, విముక్తేన తథా పరే. 40.

ఓం కేచిత్ వినేశు రసురాః, కేచి న్నష్టా మహాహవాత్
భక్షితాశ్చాపరే కాళీ, శివదూతీ మృగాధిపైః. 44.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
నిశుంభవధోనామ నవమోఽధ్యాయః

ఉవాచమంత్రాః	2.	ఏవం	41.
శ్లోకాః	39.	ఏవమాదితః	543.

దశమోఽధ్యాయః

ఓం ఋషి రువాచ :— 1.

ఓం నిశుంభం నిహతం దృష్ట్వా, భ్రాతరం ప్రాణసమ్మితం
హన్యమానం బలం చైవ, శుంభః క్రుద్ధోఽబ్రవీ ద్వచః 2.

ఓం బలావలేపాత్ దుష్టే ! త్వం, మా దుర్గే ! గర్వ మావహ
అన్యాసాం బల మాశ్రిత్య, యుధ్యసే యాతిమానినీ. 3.

ఓం దేవ్యువాచ :—

ఓం ఏకైవాహం జగత్యత్ర, ద్వితీయా కా మమాపరా
పశ్యైతా దుష్ట ! మయ్యేవ, విశంత్యో మద్విభూతయః. 5.

38. కొందఱు మహాసురులు కౌమారి శక్తితోఁ జంపబడిరి. కొందఱు బ్రహ్మాణి మంత్రపూతమైన జలముతోనే అసువుల గోలుపోయిరి.

39. మాహేశ్వరి త్రిశూలముతోను, వారాహి తుండపుపోట్లతోను మరి కొందఱు మడసిరి.

40. వైష్ణవి చక్రముతోను, ఐంద్రి వజ్రముతోను రక్కసులు పెక్కురు మరణించిరి.

41. కొందఱు పరుగెత్తి పాఱిపోయిరి. కొందఱు చనిపోయిరి. కొందఱు కాళిచేత, శివదూతిచేత, సింహముచేత భక్షింపఁబడిరి.

నవమాధ్యాయము.

దశమాధ్యాయము

1. ఋషి యిట్లను.

2. ప్రాణమువంటి తమ్ముఁడు నిశుంభుడు చనిపోవుటను, చంపఁబడు చున్న సైన్యమునుచూచి శుంభుడు కోపముతో దేవి కిట్లనెను.

3. దుర్గా ! నీవు దుష్టవు. బలము (సేన) కలదనెడి గర్వముతో పొగరుపడకుము. ఇతరులబలమాశ్రయించియుద్ధముచేయునీవు మహామానవతివి!

4. దేవి యిట్లను.

5. ఓరీదుష్టా! ఈ ప్రపంచమునందుండునది నేనొక్కతెనే. నాకంటె వే రెవరున్నారు ? ఇదిగో చూడుము. వీరందఱు నా విభూతులే. నాయందే ప్రవేశించుచున్నారు.

ఓం తత స్సమస్తా స్తా దేవ్యో, బ్రహ్మాణీ ప్రముఖా లయం
తస్యా దేవ్యాః తనౌజగ్ముః, ఏకై వాసీ త్తదాంబికా. 6.

ఓం దే వ్యువాచ :— 7.

ఓం అహం విభూత్యా బహుభి, రిహరూపై ర్యదాస్థితా
త త్సంహృతం మయై కైవ. తిష్ఠా మ్యాజౌ స్థిరో భవ. 8.

ఓం ఋషి రువాచ :— 9.

ఓం తతః ప్రవవృతే యుద్ధం, దేవ్యా శ్శుంభస్య చోభయోః
పశ్యతాం సర్వదేవానాం, అసురాణాం చ దారుణం. 10.

ఓం శరవర్షైః శితైశ్శస్త్రైః, తథాస్త్రైశ్చైవ దారుణైః
తయోర్యుద్ధ మభూ ద్భూయః. సర్వలోక భయంకరం. 11.

ఓం దివ్యా న్యస్త్రాణి శతశో. ముముచే యాన్యథాంబికా
బభంజ తాని దైత్యేంద్రః, తత్ప్రతీఘాత కర్తృభిః. 12.

ఓం ముక్తాని తేన చాస్త్రాణి, దివ్యాని పరమేశ్వరీ
బభంజ లీలయై వోగ్ర, హుంకారో చ్చారణాదిభిః. 13.

ఓం తత శ్శరశతై ర్దేవీం, ఆచ్ఛాదయత సోఽసురః
సాపి తత్కుపితా దేవీ, ధను శ్చిచ్ఛేద చేషుభిః. 14.

ఓం ఛిన్నే ధనుషి దైత్యేంద్రః, తథా శక్తిమథా దదే
చిచ్ఛేద దేవీ చక్రేణ, తా మప్యస్య కరే స్థితాం. 15.

ఓం తతః ఖడ్గ ముపాదాయ, శతచంద్రంచ భానుమత్
అభ్యధావత తాం దేవీం, దైత్యానా మధిపేశ్వరః. 16.

ఓం తస్యాపతత ఏవాశు, ఖడ్గం చిచ్ఛేద చండికా
ధనుర్ముక్తైః శితై ర్బాణైః, చర్మ చార్కకరామలం. 17.

6. అంతలోనే బ్రహ్మాణి మొదలగుదేవతలు ఆ చండికయొక్క శరీరము నందె లీనమయిరి. అంబిక ఒక్కతె మాత్రమే కాననయ్యెను.

7. దేవి యిట్లను.

8. నేనే పెక్కురూపముల గైకొని యింతవరకు యుద్ధము నందుంటిని. వానినన్నిటి నుప సంహరించితిని. ఇపుడొక్కతెనే. యుద్ధమున నిక స్థిరుడవుకమ్ము.

9. ఋషి యిట్లను.

10. అంత దేవీ శుంభుల కిరువురకు ఘోరయుద్ధము జరిగెను. దేవతలు రాక్షసులు కన్నార్పక తిలకించుచుండిరి.

11. బాణవర్షములతోను, వాడిశస్త్రములతోను ఘోరమగు అస్త్రములతోను లోకము లన్నింటికి భయంకరమగు పునర్యుద్ధము వారికిసంభవించెను.

12. అంబిక యేయే దివ్యాస్త్రములు ప్రయోగించునో, శంభుడు తత్ప్రతీ ఘాతములైన యస్త్రములతో వానిని భజించెను.

13. శుంభుడు ప్రయోగించిన దివ్యాయుధములను పరమేశ్వరి హుంకారము తోనే అనాయాసముగా త్రిప్పికొట్టెను.

14. రాక్షసుడు నూర్లకొలది బాణములతో దేవిని కప్పివైవగా, చండిక వానిధనుస్సును విరిచివైచెను.

15. వాడు శక్తిని చేబూనగా దేవి
ముతో ఛేదించెను.

16. రాక్షసేశ్వరుఁడు ఖడ్గమును మెఱయుచున్న శతచంద్రమను పలకను గైకొని దేవిపైకి పోయెను.

17. వాడువచ్చులోపలనే దేవి వాని ఖడ్గమును పలకను శరపరంపరలతో ద్రుంచివైచెను.

ఓం అశ్వాంశ్చ పాతయామాస, రథం సారధినాసహా
హతాశ్వః స తదా దైత్యః, ఛిన్నధన్వా విసారథిః. 18.

ఓం జగ్రాహ ముద్గరం ఘోర, మంబికా నిధనోద్యతః
చిచ్ఛేదాపతత స్తస్య, ముద్గరం నిశితై శ్శరైః. 19.

ఓం తథాపి సోఽభ్యధావత్తాం, ముష్టి ముద్యమ్య వేగవాన్
సముష్టిం పాతయామాస, హృదయే దైత్యపుంగవః. 20.

ఓం దేవ్యాః, తం చాపి సాదేవీ, తలేనో ర స్యతాడయత్
తలప్రహారాభిహతో, నిపపాత మహీతలే. 21.

ఓం స దైత్యరాజ స్సహసా. పునరేవ తథోత్థితః
ఉత్పత్యచ ప్రగృహ్యోచ్చైః, దేవీం గగన మాస్థితః. 22.

ఓం తత్రాపి సా నిరాధారా, యుయుధే తేన చండికా 23.

ఓం నియుద్ధం ఖే తదా దైత్యః, చండికా చ పరస్పరం.
చక్రతుః ప్రథమం సిద్ధ, మునివిస్మయకారకం. 24.

ఓం తతో నియుద్ధం సుచిరం, కృత్వా తేనాంబికా సహ
ఉత్పాట్య భ్రామయామాస, చిక్షేప ధరణీతలే. 25.

ఓం స క్షిప్తో ధరణీం ప్రాప్య. ముష్టి ముద్యమ్య వేగవాన్
అభ్యధావత దుష్టాత్మా, చండికా నిధనేచ్ఛయా. 26.

ఓం త మాయాంతం తతోదేవీ, సర్వదైత్యజనేశ్వరం
జగత్యాం పాతయామాస, భిత్వా శూలేన వక్షసి. 27.

ఓం స గతాసుః పపాతోర్వ్యాం, దేవీ శూలాగ్రవిక్షతః
చాలయన్ సకలాం పృథ్వీం, సాబ్ధిద్వీపాం సపర్వతాం. 28.

ఓం తతః ప్రసన్న మఖిలం, హతే తస్మిన్ దురాత్మని
జగత్ స్వాస్థ్య మతీవాప, నిర్మలంచా భవ న్నభః. 29.

18. శుంభుని గుఱ్ఱములను సారథిని దేవి చంపెను. వాడు ధనువును రథ రథ్యములను బోగొట్టుకొని.

19. ఘోరమైన ముద్గరము (ఇనుపగుదియ) ను తీసికొని దేవినిచంప నుద్యుక్తుడుకాగా దేవి వాని ముద్గరమును ముక్కలు చేసెను.

20. అట్లయ్యు శుంభుడు పిడికిలి పట్టుకొని దేవి కెదురేగి ఆమె హృదయ మున గట్టిపెట్టు పెట్టెను.

21. అంబిక వానినిగూడ తన అఱచేతితో ఱొమ్మున తట్టడచెను. ఆదెబ్బతో వాడు నేలపై బడెను.

22. వెంటనే మరల లేచి శుంభుడు దేవి నొడిసిపట్టుకొని ఆకసమునకు చాల ఎత్తున కెగిరెను.

23. చండిక ఆకసముననే నిరాధారముగనే వానితోయుద్ధముచేయుచుండెను.

24. వారిరువురు నంతరిక్షమున చేయుచున్న బాహుయుద్ధము అపూర్వము మునివిస్మయకారకము నయ్యెను.

25. అట్లు చాలకాలము దేవి వానితో మల్లయుద్ధముచేసి లాఘవముతో వానిని చేతనెత్తి గిరగిర త్రిప్పి భూమిమీదికి విసరికొట్టెను.

26. శుంభుడు నేలమీదపడి దుమ్ముదులుపుకొని లేచి చండికను చంపు కోరికతో ముష్టిని పైకెత్తుకొని పరుగున బోయెను.

27. అట్లు వచ్చుచున్న ఆ అఖిలాసుర నాయకుని ఱొమ్మున అంబిక శూలముతో పొడిచి క్రిందఁబడవైచెను.

28. వాడు శూలపుమొన తాకున ప్రాణములనుగోలుపోయి, పర్వతసముద్ర ద్వీపముతోకూడిన భూమి చలించునట్లు నేలపై విరుచుకొనిపడెను.

29. ఆ దురాత్ముడు చచ్చుటతో ప్రపంచమంతయు ప్రసన్నమయ్యెను. జగత్తునకు స్వస్థతచేకూరెను. ఆకాశము నిర్మలమయ్యెను.

ఓం ఉత్పాతమేఘా సోల్కాఽయే, ప్రాగాసం స్తేశమం యయుః
సరితో మార్గవాహిన్యః, తథాసం స్తత్ర పాతితే. 30.

ఓం తతో దేవగణాస్సర్వే, హర్షనిర్భర మానసాః
బభూవు ర్నిహతే తస్మిన్, గంధర్వా లలితం జగుః. 31.

ఓం అవాదయన్ తథైవాన్యే, ననృతు శ్చాప్సరోగణాః
వవుః పుణ్యా స్తథా వాతాః, సుప్రభోఽభూత్ దివాకరః. 32.

(జజ్వలు శ్చాగ్నయ శ్శాంతాః శాంతాదిగ్గజ నిస్వనాః)

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
శుంభాసుర వధోనామ దశమోఽధ్యాయః

ఉవాచ మంత్రాః 4. ఏవం 32.
అర్ధమంత్రాః 1. ఏవమాదితః 575.
శ్లోకమంత్రాః 27,

ఏకాదశోఽధ్యాయః

ఓం ఋషి రువాచ :— 1.

ఓం దేవ్యా హతే తత్ర మహాసురేంద్రే
సేంద్రాః సురా వహ్నిపురోగమా స్తాం
కాత్యాయనీం తుష్టువు రిష్టలాభాత్
వికాశివ క్త్రాబ్జ వికాసి తాశాః. 2.

ఓం దేవి ! ప్రపన్నార్తిహరే ! ప్రసీద
ప్రసీద మాతః ! జగతోఽఖిలస్య
ప్రసీద విశ్వేశ్వరి ! పాహి విశ్వం
త్వ మీశ్వరీ దేవి ! చరాచరస్య. 3.

30. అంతకుముందేర్పడిన ఉత్పాత సూచకములైన మేఘములు ఉపశమించెను. నదీనదములు చక్కనిమార్గముల ప్రవహించెను.

31. అంత దేవగణములన్నియు పట్టరాని సంతోషముతో నిండిపోయిరి. గంధర్వులు లలితముగా పాడిరి.

32. మఱికొందరు వాద్యములు మ్రోయించిరి. అప్సరసలు నాట్యముచేసిరి. తెమ్మెరలు కమ్మగా మలసెను. సూర్యుడు సుప్రభలతో వెలిగెను. (ఆరిపోయిన యాగాగ్నులు మరల వెలిగెను. దిగ్గజఘోషము లాగిపోయెను.)

దశమాధ్యాయము.

ఏకాదశాధ్యాయము

1. ఋషి యిట్లను.

2. దానవసార్వభౌముడైన ఆ శుంభుని దేవి సంహరించినంతనే ఇంద్రాది దేవతలందఱు అగ్నిదేవుని ముందిడుకొని ఇష్టార్థ సంసిద్ధివలని సంతోషముతో విప్పారిన ముఖములతో దిక్కుల వెలిగించుచు ఆ కాత్యాయనీ దేవిని స్తుతించిరి.

3. ప్రపన్నుల ఆపదలను తొలగించు ఓ దేవీ! ప్రసన్నురాలవగుము. అఖిల ప్రపంచములకు తల్లివి నీవు. చరాచరములకు ఈశ్వరివి. ప్రసన్నవై విశ్వమునంతటిని సంరక్షింపుము.

ఓం ఆధారభూతా జగత స్త్వమేకా
మహీస్వరూపేణ యతః స్థితాసి
అపాం స్వరూపస్థితయా త్వయైతత్
ఆప్యాయతే కృత్స్న మలంఘ్యవీర్యే. 4.

ఓం త్వం వైష్ణవీశక్తి రనంతవీర్యా
విశ్వస్యబీజం పరమాసి మాయా
సంమోహితం దేవి! సమస్త మేతత్
త్వం వై ప్రసన్నా భువి ముక్తిహేతుః. 5.

ఓం విద్యా స్సమస్తాః తవ దేవి! భేదాః
స్త్రియ స్సమస్తా స్సకలా జగత్సు
త్వ యైకయా పూరిత మంబ యైతత్
కాతేస్తుతిః స్తవ్యపరా పరోక్తిః. 6.

ఓం సర్వభూతా యదాదేవీ, భుక్తిముక్తి ప్రదాయిని!
త్వం స్తుతా స్తుతయే కావా, భవంతి పరమోక్తయః. 7.

ఓం సర్వస్య బుద్ధిరూపేణ, జనస్యహృది సంస్థితే
స్వర్గాపవర్గదే దేవి! నారాయణి! నమోస్తుతే. 8.

ఓం కళాకాష్ఠాదిరూపేణ, పరిణామ ప్రదాయిని!
విశ్వస్యోపరతౌ శక్తే, నారాయణి! నమోస్తుతే. 9.

ఓం సర్వమంగళ మాంగల్యే!, శివే! సర్వార్ధసాధకే?
శరణే! త్ర్యంబకే! గౌరి! నారాయణి! నమోస్తుతే. 10.

ఓం సృష్టిస్థితి వినాశానాం, శక్తిభూతే! సనాతని!
గుణాశ్రయే! గుణమయే! నారాయణి! నమోస్తుతే. 11.

4. నీ వీర్యము నెవరు నతిక్రమింపఁజాలరు. నీవే భూమిరూపము వహించి జగత్తున కాధారమ వగుచున్నావు. నీవే జలరూపముతో నుండి సమస్తమునకు తృప్తి చేకూర్చుచున్నావు.

5. నీవే విష్ణుదేవుని శక్తివి. అంతులేని పరాక్రమముకలదానివి. విశ్వమునకు బీజమైన పరమమాయవు నీవె. నీ వలననే అంతయు సమ్మోహితమయినది. ప్రసన్నవగునీవే ముక్తికారణ మగుదువు.

6. లోకములోని విద్యలన్నియు నీ మూర్తి భేదములే. స్త్రీలందఱు నీయాకార విశేషములే. జగమంతయు ఒక్కనీచేతనే నిండియున్నవి. నిన్ను స్తుతింపఁదగిన వేఱుపలు కేమున్నది?

7. దేవి ! నీవు 'సమస్తభూతస్వరూపిణివి. భుక్తిని ముక్తిని ఇచ్చుదానవు' అనిస్తుతింపబడితివి. అట్టినిన్ను పొగడుటకు ఏ మాటలు చాలును?

8. జనులందఱియొక్క హృదయములయందు బుద్ధిరూపముతోనుండి స్వర్గమును మోక్షమును ప్రసాదించు ఓ నారాయణీ ! నీకు నమస్కారము.

9. ప్రపంచమునకు నీవే కల-కాష్ఠ అనెడి కాలప్రమాణ రూపముతో మార్పులుకలిగించి తుదకు అంతముచేయశక్తిగలిగిననీకునమస్కారము.

10. సమస్త మంగళములకు మంగళస్వరూపవు. జనులకు కావలసిన అన్ని యర్థములను సాధింపగల శుభమూర్తివి. శరణము నొందఁదగినదానవు. మూడుకన్నులు కలిగినగౌరివి. నీకు నమస్కారములు.

11. జగముయొక్క సృష్టి స్థితిలయములు సేయు శక్తికలదానవు. మొదటినుండి యుండిన దానివి. గుణములకు ఆధారమవు. గుణరూపవు. నీకు నమస్కారము

ఓం శరణాగత దీనార్త, పరిత్రాణ పరాయణే!
సర్వస్యార్తిహరే! దేవి! నారాయణి! నమోస్తుతే. 12.

ఓం హంసయుక్త విమానస్థే!, బ్రహ్మాణీ రూపధారిణి!
కౌశాంభః క్షరికే! దేవి! నారాయణి! నమోస్తుతే. 13.

ఓం త్రిశూలచంద్రాహిధరే!, మహావృషభవాహిని!
మాహేశ్వరీ స్వరూపేణ, నారాయణి! నమోస్తుతే. 14.

ఓం మయూర కుక్కుటవృతే!, మహాశక్తిధరేఽనఘే!
కౌమారీ రూపసంస్థానే!, నారాయణి! నమోస్తుతే. 15.

ఓం శంఖచక్రగదాశార్ఙ్గ, గృహీత పరమాయుధే!
ప్రసీద వైష్ణవీరూపే! నారాయణి! నమోస్తుతే. 16.

ఓం గృహీతోగ్ర మహాచక్రే! దంష్ట్రోద్ధృత వసుంధరే!
వారాహరూపిణి! శివే! నారాయణి! నమోస్తుతే. 17.

ఓం నృసింహరూపే ణోగ్రేణ. హంతుం దైత్యాన్ కృతోద్యమే.
త్రైలోక్యత్రాణసహితే!, నారాయణి! నమోస్తుతే. 18.

ఓం కిరీటిని! మహావజ్రే! సహస్రనయనోజ్జ్వలే!
వృత్రప్రాణహరే! చైంద్రి! నారాయణి! నమోస్తుతే. 19.

ఓం శివదూతీ స్వరూపేణ, హతదైత్య మహాబలే!
ఘోరరూపే! మహారావే!, నారాయణి! నమోస్తుతే. 20

ఓం దంష్ట్రా కరాళవదనే!, శిరోమాలా విభూషణే!
చాముండే! ముండమథనే!, నారాయణి! నమోస్తుతే. 21.

ఓం లక్ష్మి! లజ్జే! మహావిద్యే! శ్రద్ధే! పుష్టి! స్వధే! ధ్రువే!
మహారాత్రి! మహామాయే! నారాయణి! నమోస్తుతే. 22.

12. నిన్ను శరణుచొచ్చిన దీనులను ఆర్తులను రక్షించుటే నీయాదర్శము. అందరకు కష్టములనుపాపుదానవు. దేవి! అట్టినీకు మానమస్కాము.

13. బ్రహ్మణి రూపముతో హంసవిమానమునందుండి దర్భలతో పవిత్ర మైన జలమునుచల్లి శత్రుల సంహారించిన నీకు మా నమస్కారము.

14. మాహేశ్వరిరూపముతో త్రిశూలము-చంద్రరేఖ-సర్పములును ధరించి మహావృషభవాహనము నెక్కిన నీకు మానమస్కారము.

15. కౌమారీ రూపముతో నెమలిని-కుక్కుటమును చేరదీసి-మహాశక్తి అను ఆయుధమును ధరించిన నీకు మానమస్కారము.

16. వైష్ణవి రూపముతో శంఖము-చక్రము-గద శార్ఙ్గములను ఉత్తమా యుధముల స్వీకరించిన దేవి! ప్రసన్నవగుము. నీకు మానమస్కారము.

17. వారాహిరూపముతో ఘోరచక్రమును ధరించి కోరలతో భూమిని సముద్రమునుండి పైకెత్తిన నీకు మానమస్కారము.

18. ఉగ్రమైన నరసింహరూపముతో రాక్షసుల సంహరించుటకు పూని, త్రిలోకముల సంరక్షణ భారము వహించిన నీకు మానమస్కారము.

19 కిరీటము-మహావజ్రాయుధము-ధరించి వేయికన్నులతో వెలుగుచు. వృత్రునిప్రాణములనుహరించిన ఐంద్రిరూపకు నీకు మానమస్కారము.

20. ఘోరరూపము-మహారావము గలిగి, దైతేయుల బలముల సంహరించిన శివదూతీ రూపముతోనున్న నీకు మా నమస్కాము.

21. కోరలతో భయంకరమయిన నోరు-నరశిరముల ఆభరణము ధరించి ముండుని మధించిన చాముండారూపవగు నీకు మానమస్కారము.

22. లక్ష్మివి-లజ్జవు-మహావిద్యవు-శ్రద్ధవు-పుష్టివి-స్వధవు-ధ్రువవు. మహా రాత్రివి-మహామాయవు అగు నీకు మానమస్కారము.

ఓం మేధే ! సరస్వతి ! వరే ! భూతి ! బాభ్రవి ! తామసి !
నియతేత్వం ప్రసీదేశే ! నారాయణి ! నమోస్తుతే. 23.

ఓం సర్వస్వరూపే ! సర్వేశే ! సర్వశక్తి సమన్వితే !
భయేభ్య స్త్రాహి నో దేవీ దుర్గే ! దేవి ! నమోస్తుతే. 24.

ఓం ఏతత్తే వదనం సౌమ్యం, లోచనత్రయ భూషితం
పాతునః సర్వభూతేభ్యో, కాత్యాయని ! నమోస్తుతే. 25.

ఓం జ్వాలాకరాళ మత్యుగ్ర, మశేషాసుర సూదనం
త్రిశూలం పాతునోభీతేః, భద్రకాళి ! నమోస్తుతే. 26.

ఓం హినస్తి దైత్యతేజాంసి, స్వనే నాపూర్య యా జగత్
సా ఘంటా పాతునో దేవి ! పాపేభ్యోనః సుతానివ. 27.

ఓం అసురాసృ గ్వసాపంక, చర్చిత స్తే కరోజ్జ్వలః
శుభాయ ఖడ్గోభవతు, చండికే త్వాం నతావ యం. 28.

ఓం రోగా నశేషా నపహంసి తుష్టా
రుష్టాతు కామాన్ సకలా నభీష్టాన్
త్వా మాశ్రితానాం నవిప న్నరాణాం
త్వా మాశ్రితా హ్యాశ్రియతాం ప్రయాంతి. 29.

ఓం ఏతత్కృతం య త్కదనం త్వయాద్య
ధర్మద్విషాం దేవి ! మహాసురాణాం
రూపై రనేకై ః బహుధాఽత్మ మూర్తిం
కృత్వాఽంబికే ! తత్ప్రకరోతి కాన్యా. 30.

ఓం విద్యాసు శాస్త్రేషు వివేకదీపే
ష్వాద్యేషు వాక్యేషు చ కా త్వదన్యా ?
మమత్వగర్తేఽ తి మహాంధకారే
విభ్రామయ త్యేత దతీవ విశ్వం. 31.

23. మేధవు. సరస్వతివి. శ్రేష్ఠవు. భూతి (సంపద) వి. రజోగుణవు. తమో గుణవు. నియతవు. అట్టిదేవి ప్రసన్నవగుము. నీకు మానమస్కారము.

24. సర్వస్వరూపవు. సర్వేశ్వరివి. సర్వశక్తులతోకూడినదానవు అగుదేవి! దుర్గా! మమ్ము భయములనుండి కాపాడుము. నీకు మానమస్కారము.

25. ఓ కాత్యాయని ! మూడుకనులతో అలంకరింపబడి సౌమ్యమైన యీనీ ముఖము సర్వభూతములనుండి కాపాడుగాక. నీకు మానమస్కారము.

26. ఓ భద్రకాళి ! అగ్నిజ్వాలలతో భయంకరమై, అశేషదానవుల సంహరించిన నీత్రిశూలము భయములనుండి మమ్ము బ్రోచుగాక ! నీకు మా నమస్కారము.

27. తన ఘననినాదముతో ప్రపంచమునునింపి, దైత్యులతేజమును అపహరించిన నీ చేతియందలిఘంట తనబిడ్డలవలె పాపములనుండి మమ్ము రక్షించుగాక !

28. అసురుల నెత్తురు బురదతో పూయఁబడిన నీచేతిలోనిఖడ్గము మా శుభములకే యగుగాక. చండికా ! నీకు మేము నమస్కరించెదము.

29. దేవీ ! నీవు తృప్తినందినయెడల రోగములనన్నిటిని అపహరింతువు. కోపించినచో కోరికల నన్నటిని కూలుతువు. నిన్నాశ్రయించినవారికి ఆపదలంటవు. అంతేకాదు వారితరుల కాశ్రియము కాఁజాలుదురు.

30. దేవీ ! అనేకరూపములతో నీ మూర్తిని కల్పించుకొని ధర్మవిధ్వంసకులగు రాక్షసులతో ఇప్పుడు నీవొనరించిన ఇట్టియుద్ధము మరెవరు చేయఁగలుగుదురు ?

31. వివేక దీపములైన విద్యలయందును, శాస్త్రములందును, వేదములందలి వాక్యములందును నీకంటె వేరెవరున్నారు ? నీవే యీ విశ్వమును మహాంధకారమైన మమతయను గుంతలో భ్రమించునట్లు చేయుచున్నావు.

ఓం రక్షాంసి యత్రోగ్ర విషాశ్చ నాగా
యత్రారయో దస్యుబలాని యత్ర
దావానలో యత్ర తథాబ్ధి మధ్యే
తత్రి స్థితాత్వం పరిపాసి విశ్వం. 32.

ఓం విశ్వేశ్వరీ త్వం, పరిపాసి విశ్వం
విశ్వాత్మికా ధారయసీహ విశ్వం
విశ్వేశవంద్యా భవతీ భవంతి
విశ్వాశ్రయా యే త్వయి భక్తనమ్రాః. 33.

ఓం దేవి ! ప్రసీద పరిపాలయ నోఽరిభీతేః
నిత్యం యథాసురవధా దధునైవ సద్యః
పాపాని సర్వజగతాం ప్రథమం నయాశు
ఉత్పాత పాకజనితాంశ్చ మహోపసర్గాన్. 34.

ఓం ప్రణతానాం ప్రసీదత్వం, దేవి ! విశ్వార్తిహారిణి !
త్రైలోక్యవాసినా మీద్యే ! లోకానాం వరదా భవ. 35.

ఓం దేవ్యువాచ :— 36.

ఓం వరదాఽహం సురగణా ! వరం యం మనసేచ్ఛథ
తం వృణుధ్వం ప్రయచ్ఛామి, జగతా ముపకారకం. 37.

ఓం దేవా ఊచుః :— 38.

ఓం సర్వబాధా ప్రశమనం, త్రైలోక్య స్యాఖిలేశ్వరి !
ఏవ మేవ త్వయా కార్యం, అస్మద్వైరి వినాశనం. 39.

ఓం దేవ్యువాచ :— 40.

ఓం వైవస్వతేఽంతరే ప్రాప్తేఽ ష్టావింశతి తమే యుగే
శుంభో నిశుంభ శ్చైవాన్యా, వుత్పత్స్యేతే మహాసురా. 41.

32. ఎక్కడెక్కడ రక్కసులు, విషసర్పములు, శత్రువులు, దొంగలు, దావానలము కలుగుదురో అక్కడను సముద్రమధ్యమునందును నీవు నిలిచి విశ్వమును కాపాడుచున్నావు.

33. నీవు విశ్వేశ్వరివి. విశ్వమును పరిపాలింతువు. విశ్వాత్మికవై విశ్వమంతయు ధరియింతువు. నీవు విశ్వేశవంద్యవు. నీయందు భక్తి నమ్రులైనవారు విశ్వమునకే ఆశ్రయమగుదురు.

34. దేవీ ! కరుణింపుము. శత్రుభయమునుండి మమ్ము నిత్యమును ఇప్పటివలెనే రాక్షసులను వధించి రక్షింపుము. సర్వజగముల పాపములను, దుశ్శకునములతో కలిగిన గొప్ప విపత్తులను, త్వరగా శమింపఁజేయుము.

35. విశ్వార్తిహారిణివగు దేవీ ! ప్రణతులమైన మాకు ప్రసన్నవగుము. ముల్లోకముల నున్నవారికి నీవే ప్రార్థింపదగినదానవు, నీవు లోకములకు వరదవుకమ్ము.

36. దేవి యిట్లను.

37. దేవగణములారా ! నేనుమీకు వరములిత్తును. జగములకుపకారకమగు దేనినైనను మీ మనసున కిష్టమైనదానిని కోరుకొనుడు.

38. దేవత లిట్లనిరి.

39. ఓ అఖిలేశ్వరి ! ముల్లోకములకు సర్వబాధాప్రశమనముగ మా శత్రువినాశమును ఇప్పటివలెనే ఎప్పటికిని చేయుచుండవలయును.

40. దేవి యిట్లను.

41. వైవస్వత మన్వంతరమున ఇరువదియెనిమిదవ యుగమున ఇప్పటి శుంభనిశుంభులు మరల వేరొకరూపముతో పుట్టబోవుదురు.

ఓం నంద గోపగృహే జాతా, యశోదాగర్భసంభవా
తత స్తౌ నాశయిష్యామి, వింధ్యాచల నివాసినీ. 42.

ఓం పున రప్యతి రౌద్రేణ, రూపేణ పృథివీతలే
అవతీర్య హనిష్యామి, వైప్రచిత్తాంశ్చ దానవాన్. 43.

ఓం భక్షయం త్యాశ్చ తానుగ్రాన్, వైప్రచిత్తాన్ మహాసురాన్
ర క్తా దంతా భవిష్యంతి, దాడిమీ కుసుమోపమాః. 44.

ఓం తతో మాం దేవతాస్సర్వే, మర్త్యలోకేచ మానవాః
స్తువంత్యో వ్యాహరిష్యంతి, సతతం రక్తదంతికాం. 45.

ఓం భూయశ్చ శతవార్షిక్యాం, అనావృష్ట్యా మనంభసి
మునిభి స్సంస్తుతా భూమౌ, సంభవిష్యా మ్యయోనిజా. 46.

ఓం తత శ్శతేన నేత్రాణాం, నిరీక్షిష్యామి యన్మునీన్
కీర్తయిష్యంతి మనుజాః, శతాక్షీ మితి మాం తతః. 47.

ఓం తతోహ మఖిలం లోక, మాత్మదేహ సముద్భవైః
భరిష్యామి సురాః శ్శాకైః, ఆవృష్టేః ప్రాణధారకైః. 48.

ఓం శాకంభరీతి విఖ్యాతిం, తదాయస్యా మ్యహంభువి. 49.

ఓం తత్రైవచ వధిష్యామి, దుర్గమాఖ్యం మహాసురం
దుర్గా దేవీతి విఖ్యాతం, తన్మేనామ భవిష్యతి. 50.

ఓం పున శ్చాహం యదాభీమం, రూపం కృత్వా హిమాచలే
రక్షాంసి క్షపయిష్యామి, మునీనాం త్రాణకారణాత్. 51.

ఓం తదా మాం మునయ స్సర్వే, స్తోష్యం త్యానమ్రమూర్తయః
భీమాదేవీతి విఖ్యాతం, తన్మేనామ భవిష్యతి. 52.

ఓం యదాఽరుణాఖ్య స్త్రైలోక్యే, మహాబాధాం కరిష్యతి
తదాఽహం భ్రామరం రూపం, కృత్వాఽసంఖ్యేయ షట్పదం. 53.

42. అపుడు నేను నందగోపునింట యశోదాగర్భమునందు పుట్టి వింధ్యాచలమున నివసించుచు వారిని నశింపఁజేయుదును.

43. మరల భూమియందు అతిరౌద్రమైన రూపముతో నేనవతరించి వైప్రచిత్తులను దానవులను సంహరింతును.

44. ఆ వైప్రచిత్తులను భక్షించువేళ నాదంతములు దాడిమపూవులవలె రక్తవర్ణములగును.

45. అపుడు నన్ను దేవతలును, మానవులును పొగడుచు రక్తదంతిక యని వ్యవహరింతురు.

46. మరల నొకప్పుడు నీటిచుక్కలేకుండ నూఱేండ్లు అనావృష్టికలుగును. అపుడు మునుల ప్రార్థనతో అయోనిజగా నవతరింతును.

47. అపుడు మునులను నూఱుకన్నులతో కనిపెట్టి చూచుచుండుటవలన నన్ను శతాక్షి యని కీర్తింతురు.

48. అపుడే నా దేహమున మొలచిన ప్రాణధారకములైన శాకములతో వానలు వచ్చువరకు లోకములను భరింతును.

49. అపుడు నేను శాకంభరియని పేరుపొందుదును.

50. అక్కడనే దుర్గముడను మహాసురుని వధింతును. అందువలన దుర్గాదేవి యని నాకు ప్రసిద్ధ నామమేర్పడును.

51. మరల నొకపరి నేను భీమమైనరూపమును తీసికొని హిమాలయమునందు మునుల సంరక్షణమునకై రాక్షసులను సంహరింతును.

52. ఆపుడు మునులందరు భక్తితో వినమ్రులై నన్ను భీమాదేవియని స్తుతింతురు. అదియు నాకు పేరుగననగును.

53. అరుణుడను రాక్షసుండు ముల్లోకములకు మహాబాధను కలిగించినపుడు నేను లెక్కకుమీరిన తుమ్మెదల రూపమును దాల్తును.

ఓం త్రైలోక్యస్య హితార్థాయ, వధిష్యామి మహాసురం
భ్రామరీతిచ మాం లోకాః, తదాస్తోష్యంతి సర్వతః. 54.

ఓం ఇత్థం యదాయదా బాధా. దానవోత్థా భవిష్యతి
తదా తదాఽ వతీర్యాహం, కరిష్యా మ్యరిసంక్షయం. 55.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
నారాయణీస్తుతిర్నామ ఏకాదశోఽధ్యాయః

ఉవాచ మంత్రాః 4.		ఏవం 55.
అర్ధమంత్రాః 1.		ఏవమాదితః 630.
శ్లోకమంత్రాః 50.		

ద్వాదశోఽధ్యాయః

ఓం దేవ్యువాచ :— 1.

ఓం ఏభిస్తవైశ్చ మాం నిత్యం, స్తోష్యతే య స్సమాహితః
తస్యాహం సకలాం బాధాం, శమయిష్యా మ్యసంశయం 2.

ఓం మధుకైటభ నాశంచ, మహిషాసుర ఘాతనం
కీర్తయిష్యంతి యే తద్వత్, వధం శుంభనిశుంభయోః. 3.

ఓం అష్టమ్యాంచ చతుర్దశ్యాం, నవమ్యాం చైకచేతసః
శ్రోష్యంతి చైవ యే భక్త్యా, మమ మాహాత్మ్య ముత్తమం. 4.

ఓం న తేషాం దుష్కృతం కించిత్, దుష్కృతోత్థా నచాపదః
భవిష్యతి న దారిద్ర్యం, న చైవేష్ట వియోజనం. 5.

ఓం శత్రుతో న భయం తస్య, దస్యుతోవా న రాజతః
న శస్త్రానలతోయౌఘాత్, కదాచిత్ సంభవిష్యతి. 6.

54. మూడులోకముల హితముకొఱకు ఆమహాసురుని వధింతును. అపుడు లోకులు నన్ను భ్రామరియని స్తుతింతురు.

55. ఇట్లు దానవులవలన ఎప్పుడెప్పుడు బాధలు కలుగునో అప్పుడప్పుడెల్ల నే నవతరించి శత్రునాశము చేయుచుందును.

ఏకాదశాధ్యాయము.

ద్వాదశాధ్యాయము.

1. దేవి యిట్లను,

2, 3, 4 ఈ స్తోత్రములతో నన్ను శ్రద్ధాభక్తులు కలిగి నిత్యము స్తుతించినను, అష్టమీ, నవమీ, చతుర్దశీ దినములందు ఏకాగ్రమైన మనస్సుతో మధుకైటభ సంహారము, మహిషాసురవధ, శుంభనిశుంభ హననము, అను చరిత్రత్రయముగల నా (దేవీ) మాహాత్మ్యమును కీర్తించినను, విన్నను, సకలమైన బాధలను శమింపఁ జేయుదును.

5. అట్లు కీర్తించి విన్నవారలకు పాపమును; దానివలని ఆపదలును కలుగవు. దారిద్ర్యము ఇష్టజనవియోగము సంభవింపవు.

6. శత్రువులతోగాని, దొంగలతోగాని, రాజులవలనగాని, శస్త్రము, అగ్ని, వాయువు, నీరు మొదలగువానివలనగాని భయములెప్పటికిసంభవింపవు.

ఓం తస్మా న్మ మైత న్మాహాత్మ్యం, పఠితవ్యం సమాహితైః
శ్రోతవ్యంచ సదాభక్త్యా, పరం స్వస్త్యయనం మహత్. 7.

ఓం ఉపసర్గా నశేషాం స్తు, మహామారీ సముద్భవాన్.
తథా త్రివిధ ముత్పాతం, మాహాత్మ్యం శమయేన్మమ. 8.

ఓం య త్రైతత్ పఠ్యతే సమ్యక్, నిత్యమాయతనే మమ
సదా న త ద్విమోక్ష్యామి, సాన్నిధ్యం తత్రమే స్థితం. 9.

ఓం బలిప్రదానే పూజాయాం, అగ్నికార్యే మహోత్సవే
సర్వం మమైత చ్చరితం, ఉచ్చార్యం శ్రావ్యమేవచ. 10.

ఓం జానతాఽజా నతా వాపి, బలిపూజాం తథాకృతాం
ప్రతీక్షిష్యా మ్యహంప్రీత్యా, వహ్నిహోమం తథాకృతం. 11.

ఓం శరత్కాలే మహాపూజా, క్రియతే యాచ వార్షికీ
తస్యాం మమైత న్మాహాత్మ్యం, శ్రుత్వా భక్తిసమన్వితః. 12.

ఓం సర్వబాధా వినిర్ముక్తో, ధనధాన్య సుతాన్వితః
మనుష్యో మత్ప్రసాదేన, భవిష్యతి నసంశయః. 13.

ఓం శ్రుత్వా మమైత న్మాహాత్మ్యం, తథా చోత్పత్తయ శ్శుభాః
పరాక్రమంచ యుద్ధేషు, జాయతే నిర్భయః పుమాన్. 14.

ఓం రిపవః సంక్షయం యాంతి, కల్యాణం చోపపద్యతే
నందతేచ కులం పుంసాం. మాహాత్మ్యం మమ శృణ్వతాం. 15.

ఓం శాంతికర్మణి సర్వత్ర, తథా దుస్స్వప్నదర్శనే
గ్రహపీడాసు చోగ్రాసు, మాహాత్మ్యం శృణుయాన్మమ. 16.

ఓం ఉపసర్గాః శమం యాంతి, గ్రహపీడాశ్చ దారుణాః
దుస్స్వప్నంచ నృభిర్దృష్టం, సుస్వప్న ముపజాయతే. 17.

7. అందువలన నాయీ మాహాత్మ్యము శ్రద్ధావంతులచేత పఠింపఁదగినది. వినఁదగినది. అది శ్రేష్ఠమైన అభ్యుదయమార్గము.

8. మహామారివలన గలిగిన అశేష ఉపద్రవములను. భౌమ. అంతరిక్ష, దివ్యములనెడి త్రివిధోత్పాతములను నా మాహాత్మ్యము శమింపఁ జేయును.

9. ఎక్కడెక్కడ ఏయింటియందు నా మాహాత్మ్యము నిత్యము పఠింపఁ బడునో నేనాస్థలముననే నిత్యము వసింతును. విడిచివెళ్ళను.

10. బలిసమర్పణ, పూజా, అగ్నికార్య మహోత్సవ సందర్భములందు నా చరిత్రమంతయును పఠింపఁదగినది, వినఁదగినది.

11. సక్రమ సమగ్ర విధానము తెలిసికొని, తెలియకకొని చేసిన బలిపూజ లను, అగ్నిహోమమును నేను ప్రీతితో గ్రహింప ప్రతీక్షించుచుందును.

12. ఏటేటను శరదృతువునందు (ఆశ్వీజమున) నన్నుగుఱించి మహాపూజ జరుగునపుడు భక్తితో నా మహిమము వినినమానవులు,

13. సర్వబాధలనుండి విడివడి, ధనధాన్య సుతాదులతోకూడి, నా ప్రసాదము వలన సుఖవంతులగుదురు. ఇందులకు సంశయములేదు.

14. ఈ నా మాహాత్మ్యమును, శుభప్రదములైన నా అవతారములును, యుద్ధములందు నా పరాక్రమములు విన్నవారలకు నిర్భయత కల్గును.

15. శత్రువులు నాశము నొందుదురు. మంగళము కలుగును. కులములు విలసిల్లును.

16. శాంతి కర్మలయందును, దుస్స్వప్నము లగుపడినపుడును, తీవ్రమైన గ్రహపీడలయందును, నా మాహాత్మ్యము వినదగినది.

17. అట్లు విన్నచో ఉపద్రవములుశమించును. ఘోరమైన గ్రహపీడలును, శాంతించును. దుస్స్వప్నములు సుస్వప్నములుగా పరిణమించును.

ఓం బాలగ్రహాభిభూతానాం, బాలానాం శాంతికారకం
సంఘాత భేదేచ నృణాం, మైత్రీకరణ ముత్తమం. 18.

ఓం దుర్వృత్తానా మశేషాణాం, బలహానికరం పరం
రక్షోభూత పిశాచానాం. పఠనా దేవనాశనం. 19.

ఓం సర్వం మమైతన్మాహాత్మ్యం, మమసన్నిధికారకం
పశుపుష్పార్ఘ్య ధూపైశ్చ, గంధదీపై స్తథోత్తమైః. 20.

ఓం విప్రాణాం భోజనైః హోమైః, ప్రోక్షణీయై రహర్నిశం
అన్యైశ్చ వివిధైర్భోగైః, ప్రదానై ర్వత్సరేణయా. 21.

ఓం ప్రీతి ర్మే క్రియతే సాస్మిన్, సకృ దుచ్చరితే శ్రుతే
శ్రుతం హరతి పాపాని, తథారోగ్యం ప్రయచ్ఛతి. 22.

ఓం రక్షాం కరోతి భూతేభ్యో, జన్మనాం కీర్తనం మమ
యుద్ధేషు చరితం యన్మే, దుష్టదైత్య నిబర్హణం. 23.

ఓం తస్మిన్ శ్రుతే వైరికృతం, భయం పుంసాం నజాయతే. 24.

ఓం యుష్మాభి స్తుతయో యాశ్చ, యాశ్చ బ్రహ్మర్షిభిః కృతాః
బ్రహ్మణాచ కృతాస్తాస్తు, ప్రయచ్ఛంతి శుభాం మతిం. 25.

ఓం అరణ్యేప్రాంతరేవాపి, దావాగ్ని పరివారితః
దస్యుభిర్వా వృతశ్శూన్యే, గృహీతోవాపి శత్రుభిః. 26.

ఓం సింహవ్యాఘ్రానుయాతోవా, వనేవా వనహస్తిభిః
రాజ్ఞాకృద్ధేన చాజ్ఞప్తో, వధ్యోబంధ గతోపివా. 2।.

ఓం ఆఘూర్ణితోవా వాతేన, స్థితః పోతే మహార్ణవే
పతత్సు చాపి శస్త్రేషు, సంగ్రామే భృశదారుణే. 28.

18. నా మాహాత్మ్యము, బాలగ్రహములు సోకినబిడ్డలకు శాంతి కలిగించును. స్నేహభావము చెడిపోయినవారలకు మరల మైత్రినికలిగించును.

19. దుష్టస్వభావులకు బలము తగ్గించును. పఠనమాత్రముననే రాక్షస భూత, పిశాచములు నశించును.

20. ఈ మాహాత్మ్యమంతయును నా సన్నిధిని కల్పించును. ఉత్తమము లైన పశు, పుష్ప, అర్ఘ్య, ధూప, గంధ దీపములతోను,

21. బ్రాహ్మణ భోజనములతోను, హోమములతోను, మంత్రోదక ప్రోక్షణముతోను, ఇంకను వివిధములైన భోగములతోను ఒక సంవత్సరము ఎడతెగకుండ చేయుటవలన కలుగు తృప్తిని,

22. ఒక్కసారి వినుటవలననే నాకు కలిగించును. వినికియే పాపముల పోగొట్టి ఆరోగ్యమును కలిగించును.

23. నా జన్మములనుగూర్చి కీర్తించుటవలన సకల భూతములనుండి రక్షణము కలిగించును. నా యుద్ధములలోని దుష్టరాక్షససంహారమును,

24. వినినమానవులకు శత్రువులవలన భయముకలుగదు.

25. మీరును (దేవతలు) బ్రహ్మర్షులును, బ్రహ్మయు, సలిపినస్తుతులు శుభమయిన మతిని ప్రసాదించును.

26. అడవిలో శూన్యమార్గమందున్నను, దావాగ్ని (కార్చిచ్చు) చుట్టుకొనియున్నను,దొంగలుచుట్టుముట్టియున్నను శత్రువులుపట్టుకొన్నను,

27. అడవిలో సింగము, పులి, ఏనుగు తరుముకొని వచ్చునపుడును, రాజు కోపముతో మరణ, బంధ శిక్షలు విధించినపుడును,

28. మహాసముద్రమున ఓడలో సుడిగాలితో ఉఱ్ఱూత లూచఁబడుచున్నను, ఘోరయుద్ధమున శస్త్రములు పైబడుచున్నను,

ఓం సర్వబాధాసు ఘోరాసు, వేదనాభ్యర్దితోఽపివా
స్మర న్మమైత చ్చరితం, నరో ముచ్యేత సంకటాత్. 29.

ఓం మమ ప్రభావాత్ సింహాద్యా, దస్యవో వైరిణస్తథా
దూరాదేవ పలాయంతే, స్మరత శ్చరితం మమ. 30.

ఓం ఋషి రువాచ :— 31.

ఓం ఇత్యుక్త్వా సా భగవతీ, చండికా చండవిక్రమా
పశ్యతాం సర్వదేవానాం, తత్రై వాంతరధీయత. 32.

ఓం తేఽపి దేవా నిరాతంకాః, స్వాధికారా న్యథాపురా
యజ్ఞభాగ భుజస్సర్వే, చక్రు ర్వినిహతారయః. 33.

ఓం దైత్యాశ్చ దేవ్యా నిహతే, శుంభే దేవరిపౌ యుధి
జగద్విధ్వంసకే తస్మిన్, మహోగ్రేఽ తులవిక్రమే. 34.

ఓం నిశుంభేచ మహావీర్యే, శేషాః పాతాళ మాయయుః 35.

ఓం ఏవం భగవతీ దేవీ, సా నిత్యాపి పునః పునః
సంభూయ కురుతేభూప !, జగతః పరిపాలనం. 36.

ఓం త యైత న్మోహ్యతే విశ్వం, సైవ విశ్వం ప్రసూయతే
సా యాచితాచ విజ్ఞానం, తుష్టా చర్ధిం ప్రయచ్ఛతి. 37.

ఓం వ్యాప్తం తయైతత్ సకలం, బ్రహ్మాండం మనుజేశ్వర !
మహాకాళ్యా మహాకాలే, మహామారీ స్వరూపయా. 38.

ఓం సైవ కాలే మహామారీ, సైవ సృష్టిర్భవ త్యజా
స్థితిం కరోతి భూతానాం, సైవకాలే సనాతనీ. 39.

ఓం భవకాలే నృణాం సైవ, లక్ష్మీః వృద్ధిప్రదాగృహే
సైవాఽభావే తథాఽలక్ష్మీః, వినాశాయోపజాయతే. 40.

29. ఘోరమైన సర్వబాధలయందు వేదనపడుచున్నను, నా చరిత్రమును స్మరించినయెడల నరుడు సంకటములనుండి విముక్తుఁడగును.

30. నా చరిత్రము స్మరించినయెడల నాప్రభావముతో సింహము మొదలగు క్రూరజంతువులు, చోరులు, శత్రువులు దూరమునుండియేపరుగెత్తుదురు.

31. ఋషి యిట్లను.

32. చండవిక్రమముగల ఆ చండికాభగవతి ఇట్లుపలికి దేవతలందఱు చూచుచుండగ నక్కడనే అంతర్ధానము నందెను.

33. ఆ దేవతలందఱు భయములేనివారై ముందువలెనే యజ్ఞభాగముల భుజించుచు, తమతమ యధికారములను నిర్వహించిరి.

34. దైత్యులుకూడ తమ నాయకుడును, దేవతలకుశత్రువు, జగత్తును ధ్వంసముచేయువాడు, మహోగ్రవిక్రముడైన శుంభుడు దేవిచేత చంపబడగా.

35. నిశుంభుడును కూలిపోగా, మిగిలినరాక్షసులు పాతాళమునకు పోయిరి.

36. ఓ సురధమహారాజా ! ఈరీతిగా భగవతి మాయాదేవి నిత్యయయ్యును మరలమరల అవతరించి జగమును పరిపాలించుచున్నది.

37. ఆమెయే ఈ విశ్వమును భ్రమపెట్టును, సృష్టించును, తనను ప్రార్థించినవారియెడ తుష్టయై విజ్ఞానము, అభివృద్ధి ప్రసాదించును.

38. ఈ బ్రహ్మాండమంతయు ఆమెచేతనే వ్యాపింపఁబడినది. మహాకాళియే మహాప్రళయసమయమున మహామారీస్వరూపముతో నుండును.

39. జన్మరహిత, నిత్య అగు ఆ మహామారియే ప్రపంచోత్పత్తి కావలసిన సమయమున సృష్టికారణభూత అగును. రక్షణవేళ ఆమెయే భూతములకు స్థితిని కలిగించును.

40. ఆమెయే నరులకు మంచికాలమునందు యింటిలో లక్ష్మిరూపముతో వృద్ధికలిగించును. కానివేళయందు అలక్ష్మియై వినాశము కలిగించును.

ఓం స్తుతా సంపూజితా పుష్పైః, గంధధూపాదిభి స్తథా
దదాతి విత్తం పుత్రాంశ్చ, మతిం ధర్మే తథా శుభాం. 41.

శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే దేవీమాహాత్మ్యే
భగవతీవాక్యంనామనామ ద్వాదశోఽధ్యాయః

ఉవాచమంత్రాః	2.	ఏవం	41.
అర్ధమంత్రాః	2.	ఏవమాదితః	671.
శ్లోకాః	37.		

త్రయోదశోఽధ్యాయః

ఓం ఋషి రువాచ :— 1.

ఓం ఏత త్తే కథితం భూప !, దేవీమాహాత్మ్య ముత్తమం. 2.

ఓం ఏవం ప్రభావా సాదేవీ, య యేదం ధార్యతే జగత్
విద్యా తథై వ క్రియతే, భగవద్విష్ణుమాయయా. 3.

ఓం త్వ యాత్వ మేష వై శ్యశ్చ. తథై వాన్యే వివేకినః
మోహ్యంతే మోహితాశ్చైవ, మోహ మేష్యంతిచాపరే. 4.

ఓం తా ముపై హి మహారాజ !, శరణం పరమేశ్వరీం
ఆరాధితా సై వనృణాం, భోగస్వర్గాపవర్గదా. 5.

ఓం మార్కండేయ ఉవాచ :— 6.

ఓం ఇతి తస్య వచ శ్రుత్వా, సురథ స్స నరాధిపః
ప్రణిపత్య మహాభాగం, త మృషిం శంసితవ్రతం. 7.

ఓం నిర్విణ్ణోతి మమత్వేన, రాజ్యాపహరణేన చ
జగామ సద్య స్తపసే, సచవై శ్యో మహామునే. 8.

41. ఆమెయే స్తుతింపఁబడినదియు, పుష్పధూప దీపాదులతో పూజింపఁబడినదియునగుచు ధనము-పుత్త్రిలు-ధర్మమునందుశుభబుద్ధినిచ్చును.

ద్వాదశాధ్యాయము.

త్రయోదశాధ్యాయము

1. ఋషి యిట్లను.

2. రాజా! ఇది యుత్తమమైనది దేవీమహాత్మ్యము నీకు తెలిపితిని.

3. ఆ మహా మాయాదేవి యిట్టి ప్రభావము కలది. ఆమెచేతనే యీ జగత్తంతయు ధరింపబడుచున్నది. ఆభగవతియైన విష్ణుమాయచేతనే జ్ఞానము జనించుచున్నది.

4. ఆదేవిచేతనే నీవును ఈవైశ్యుడును. మిగతవివేకవంతులు. మోహితులగుచున్నారు. ఇదివరకు అయియుండిరి. ఇకముందుకూడ కాగలరు.

5. రాజా! నీ వాపరమేశ్వరిని శరణుపొందుము. నరులచే ఆరాధింపబడిన ఆమెయే భోగములను స్వర్గాపవర్గములను ఇచ్చును.

6. మార్కండేయు డిట్లను.

7. సురథుడను ఆరాజు ఈ రీతిగా ఆ మేధసుని వాక్యములువిని ఆసువ్రతునికి నమస్కరించెను.

8. అతి మమకారముతోను రాజ్యము పోవుటతోను దుఃఖితుఁడైన సురథుడును, సమాధియను వైశ్యుడునువెంటనే తపస్సుచేయుటకై వెడలిరి.

ఓం సందర్శనార్థ మంబాయాః, నదీపులిన సంస్థితః
సచ వైశ్య స్తప స్తేపే, దేవీసూక్తం పరంజపన్. 9.

ఓం తౌ తస్మిన్ పులినే దేవ్యాః, కృత్వా మూర్తిం మహీ మయీం
అర్హణాం చక్రితు స్తస్యాః, పుష్పధూపాగ్ని తర్పణైః. 10.

ఓం నిరాహారౌ యతాహారౌ, తన్మనస్కౌ సమాహితౌ
దదతుస్తౌ బలించైవ, నిజగాత్రాసృ గుక్షితం. 11.

ఓం ఏవం సమారాధయతోః, త్రిభిర్వర్షైః యతాత్మనోః
పరితుష్టా జగద్ధాత్రీ, ప్రత్యక్షం ప్రాహ చండికా. 12.

ఓం దేవ్యువాచ :— 13.

ఓం యత్ప్రార్థ్యతే త్వయా భూప !, త్వయాచ కులనందన !
మత్తః తత్ప్రాప్యతాం సర్వం, పరితుష్టా దదామి తత్. 14.

ఓం మార్కండేయ ఉవాచ :— 15.

ఓం తతో వవ్రే నృపో రాజ్యం, అవిభ్రంశ్యన్యజన్మని
అత్రైవచ నిజంరాజ్యం, హతశత్రుబలం బలాత్. 16.

ఓం సోపి వైశ్య స్తతో జ్ఞానం, వవ్రే నిర్విణ్ణమానసః
మమేత్యహ మితి ప్రాజ్ఞః, సంగ విచ్యుతి కారకం. 17.

ఓం దేవ్యువాచ :— 18.

ఓం స్వల్పైరహోభిః నృపతే !, స్వం రాజ్యం ప్రాప్స్యతేభవాన్ 19.

ఓం హత్వా రిపూ నస్ఖలితం, తవ తత్ర భవిష్యతి 20.

ఓం మృతశ్చభూయః సంప్రాప్య, జన్మదేవాత్ వివస్వతః. 21.

ఓం సావర్ణికో మనుర్నామ, భవాన్ భువి భవిష్యతి. 22.

9. వైశ్యుడు దేవీసందర్శనముకోరి ఒక నది యిసుక తిన్నెలమీద దేవీ సూక్తమును జపించుచు తపించెను.

10. వారిరువురును ఆయిసుక తిన్నెలపై మృణ్మయమైన దేవీమూర్తిని చేసి కొని పుష్పములు,ధూపము-హోమము-తర్పణములతో పూజలు సల్పిరి.

11. నియమిత ఆహారము తీసుకొనుచు-క్రమముగ నిరాహారులగుచు-ఏకా గ్రమైనమనసుకల్గి తమశరీరమందలిరక్తమునతడిసినబలిసమర్పించిరి.

12. ఇట్లు ఆరాధన చేయుచు మూడేండ్లు గడచునంత జగన్మాత చండిక పరితుష్టిచెంది ప్రత్యక్షమై ఇట్లుపలికెను.

13. దేవి యిట్లను.

14. ఓరాజా! ఓయీ కులనందన (వైశ్యా!) మీరు దేనిని కోరితిరో దానిని నావలన పొందుఁడు నేను తృప్తిచెందితిని. మీకోరిక తీరుతును.

15. మార్కండేయు డిట్లను.

16. అంత నారాజు తనబలముతో శత్రుసైన్యమును గెలిచి తన రాజ్యము తనకు ప్రాప్తించుటయేకాక తరువాత జన్మమునందు కూడ తరగకుండ వలయునని కోరెను.

17. ప్రాజ్ఞుడైన ఆ వైశ్యుడు సంసారదుఃఖముతో ఉద్విగ్నమనస్కుడై 'నేనని-నాదియని' తగుఁలమును పోగొట్టునట్టి జ్ఞానమును ప్రసాదింపు మని కోరెను.

18. దేవి యిట్లను.

19. రాజా! కొలదిదినములలోనే నీవునీరాజ్యమును పొందగలవు.

20. నీ శత్రువులను గెలుచుటతో నీకదిలభించును. అది స్థిరముగానుండును.

21. ఈశరీరము విడిచి సూర్యుని వలన మరల జన్మము నందుదువు.

22. అపుడు సావర్ణికుడనుపేర భూమియందు మనువువు కాగలవు.

ఓం వైశ్యవర్య ః త్వయా యశ్చ, వరోఽస్మత్తోఽభి వాంఛితః. 23.

ఓం తం ప్రయచ్ఛామి సంసిద్ధ్యై. తవజ్ఞానం భవిష్యతి. 24.

ఓం మార్కండేయ ఉవాచ :— 25.

ఓం ఇతి దత్త్వాతయోర్దేవీ, యథాభిలషితం వరం
బభూవాంతర్హితాసద్యో, భక్త్యా తాభ్యా మభిష్టుతా. 26.

ఓం ఏవం దేవ్యా వరం లబ్ధ్వా, సురథః క్షత్రియర్షభః
సూర్యాజ్జన్మ సమాసాద్య, సావర్ణిః భవితా మనుః. 27.

ఓం ఇతి దత్త్వా తయోర్దేవీ, యథాభిలషితం వరం
బభూవాంతర్హితాసద్యో, భక్త్యాతాభ్యా మభిష్టుతా. 28.

ఓం ఏవం దేవ్యా వరం లబ్ధ్వా. సురథః క్షత్రియర్షభః
సూర్యాజ్జన్మ సమాసాద్య. సావర్ణి ర్భవితా మనుః. 29.

క్లీం—ఓం—శ్రీ మార్కండేయపురాణే సావర్ణికే మన్వంతరే
దేవీమాహాత్మ్యే సురథ వైశ్యయో ర్వరప్రదానంనామ
త్రయోదశోఽధ్యాయః.

ఉవాచమంత్రాః 6.
అర్ధమంత్రాః 7.
శ్లోకమంత్రాః 16.

ఏవం 29.
ఏవమాదితః 700.

23. వైశ్యవర్య! నీవు నా వలన కోరిన వరమును.

24. ఇదే ఇచ్చుచున్నాను. నీకు జ్ఞానము కలుగును.

25. మార్కండేయుడిట్లను.

26. దేవి యీ రీతిగా వారు కోరిన వరములు వారికిచ్చి వారిచే భక్తితో స్తుతింపఁబడి అంతర్హిత అయ్యెను.

27. ఈ రీతిగా క్షత్రియ శ్రేష్ఠుడయిన సురథుఁడు దేవివలన వరముపొంది సూర్యునివలన జన్మమునంది సావర్ణిమనువు కాగలఁడు.

28. 26 శ్లోక తాత్పర్యమే.

29. 27

త్రయోదశాధ్యాయము.

అథోత్తర న్యాసాః

ఓం హ్రీం హృదయాయ నమః
ఓం చం శిరసేస్వాహా
ఓం డిం శిఖాయైవషట్
ఓం కాం కవచాయహుం
ఓం యైం నేత్రత్రియాయవౌషట్
ఓం హ్రీం చండికాయై అస్త్రాయఫట్

ఓం ఖడ్గినీ శూలినీ ఘోరా గదినీ చక్రిణీ తథా
శంఖినీ చాపినీ బాణ భుశుండీ పరిఘాయుధా — హృదయాయ నమః

ఓం శూలేన పాహినోదేవి పాహి ఖడ్గేన చాంబికే
ఘంటాస్వనేన నః పాహి చాపజ్యానిస్వనేనచ — శిరసేస్వాహా

ఓం ప్రాచ్యాం రక్ష ప్రతీచ్యాంచ చండికే రక్షదక్షిణే
భ్రామణేనాత్మశూలస్య ఉత్తరస్యాం తథేశ్వరి — శిఖాయైవషట్

ఓం సౌమ్యాని యాని రూపాణి, త్రైలోక్యే విచరంతితే
యానిచాత్యంత ఘోరాణి, తై రక్షాస్మాన్ తథాభువం — కవచాయహుం

ఓం ఖడ్గశూల గదాదీని, యాని చాస్త్రాణి తేంబికె
కరపల్లవసంగీని తై రస్మాన్ రక్షసర్వతః — నేత్రత్రయాయవౌషట్

ఓం సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే
భయేభ్యః త్రాహినోదేవి దుర్గేదేవి నమోస్తుతే — అస్త్రాయఫట్

ధ్యానం :—

విద్యుద్దామ సమప్రభాం మృగపతిస్కంధస్థితాం భీషణాం
కన్యాభిః కరవాలఖేట విలసద్ధస్తాభి రాసేవితాం
హస్తైః చక్రిదరాలిఖేటవిశిఖాం శ్చాపంగుణం తర్జనీం
బిభ్రాణా మనలాత్మికాం శశిధరాం దుర్గాం త్రిణేత్రాంభజే.

దేవీసూక్తం - వైదికం.

